అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 27-6-2023

సంపుటి : 9 | సంచిక : 177 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

కోర్టులో పోరాటం కొనసాగిస్తాం

- మాకు న్యాయం జరిగేవరకు ఆందోళన ఆగదు : అగ్రశ్రేణి రెజ్లర్లు



న్యూఢిల్లీ : డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల కేసుపై కోర్టులో తమ పోరాటం కొనసాగిస్తామని ఆందోళన చేసిన రెజ్లర్లు ప్రకటించారు. రెజ్లింగ్ చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్‌పై ఛార్జీషీటు దాఖలు హామీని నెరవేర్చిందని రెజ్లర్లు వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్, భజరంగ్ పునియా తెలిపారు. ఈ మేరకు సోమవారం ముగ్గురు రెజ్లర్లు ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. రెజ్లర్లతో ప్రభుత్వం చర్చలు, జూన్ 15న రెజ్లింగ్ చీఫ్ బ్రిజ్ భూషణ్‌పై కోర్టులో ఛార్జీషీటు దాఖలు చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సాక్షి మాలిక్ ...5లో



కాంగ్రెస్ గూటికే...

రాహుల్, ఖర్గేతో పొంగులేటి, జూపల్లి భేటీ

- 'కేసీఆర్‌కో హటావో.. తెలంగాణకో బచావో' నినాదంతో ముందుకు...: కాంగ్రెస్ నేతలకు రాహుల్ సూచన
- జులై 2న ఖమ్మం సభలో పొంగులేటి చేరిక
- 14 లేదా 16న మహబూబ్‌నగర్ సభలో జూపల్లి చేరిక

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు భేటీ అయ్యారు. అరగంటకుపైగా రాహుల్‌తో చర్చించారు. జులై 2న ఖమ్మం రావాలని రాహుల్‌ని పొంగులేటి ఆహ్వానించారు. దీంతో ఆ రోజు ఖమ్మంలో జరిగే సభలో రాహుల్ సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో కూడా వారు భేటీ అయ్యారు. రాహుల్‌తో జరిగిన భేటీలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఇంఛార్జి ఠాక్రే తదితరులు ఉన్నారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు మరో 33 మంది కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, ఆ జాబితాను తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రే విడుదల చేశారు. నేతలు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. కాగా 'కేసీఆర్ హటావో.. తెలంగాణ బచావో' నినాదంతో ముందుకు సాగాలని తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ సూచించారు. తెలంగాణ నేతలతో రాహుల్ భేటీ సందర్భంగా ఫొటో సెషన్ ఏర్పాటు చేశారు. నేతలంతా గ్రూప్ ఫొటో దిగిన అనంతరం రాహుల్‌తో కలిసి పొంగులేటి మరోసారి ఏఐసీసీ కార్యాలయంలోకి వెళ్లారు. ఈ కార్యక్రమానికి పొంగులేటి, జూపల్లి అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకే : పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకే కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పదవులు ఇవ్వలేదని బీఆర్ఎస్ నుంచి బయటకు రాలేదని, బీఆర్ఎస్‌ను గద్దె దించేందుకే బయటకు వచ్చి కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు వెల్లడించారు. అయినా తనకు పదవులు ముఖ్యం కాదనీ, పదవుల కంటే ఆత్మాభిమానమే ముఖ్యమని అన్నారు. ఓ దశలో ప్రాంతీయ పార్టీ పెట్టాలని ఆలోచించానని, పార్టీ పెట్టడంపై అభిప్రాయ సేకరణ కూడా చేసినట్టు వివరించారు. కొత్త పార్టీతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలుతుందని భావించి కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. ఇక రాష్ట్రంలోని పరిస్థితులపై కూడా సర్వే చేయించానన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు అంతా ఒకవైపే కేంద్రీకృతమైందని వెల్లడించారు. కర్నాటక ఫలితాల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగి, బీజేపీ పరిస్థితి దిగజారిందని పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చాయంటే కేసీఆర్ కొత్త స్కీములు పెడతారని, గారడి మాటలు చెప్పడంలో ఆయన సిద్ధహస్తులు అని పేర్కొన్నారు. మూడోసారి ...6లో

మోడీ విదేశాల్లో గాంధీ

స్వదేశంలో గాడ్సే

ఆయన విధానం ప్రజాస్వామ్యానికే ప్రమాదం

- రాజ్యాంగ రక్షణకే ప్రతిపక్షాల ఐక్యత
- రాష్ట్రస్థాయిల్లోనే కూటములు
- సిమ్లా సమావేశానికి మరిన్ని పార్టీలు చేరుతాయి : సీతారాం ఏచూరి



న్యూఢిల్లీ : "ప్రతి రాష్ట్రంలోని పరిస్థితి భిన్నంగా ఉంటుంది. రాష్ట్రాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా చర్చలు రాష్ట్రస్థాయిల్లో జరగాలని నిర్ణయించాం. అందుకనుగుణంగానే ఎన్నికల నిర్వహణ ఉంటుంది. రాష్ట్ర స్థాయిల్లోనే కూటములు ఏర్పాటు చేస్తాం. తమిళనాడు, బీహార్, మహారాష్ట్ర వలే ఇతర రాష్ట్రాల్లో కూడా ఎన్నికల అవగహనలు ఉంటాయి" అని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్పష్టంచేశారు. శని, ఆదివారాల్లో సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పొలిట్ బ్యూరో సమావేశం తీసుకున్న నిర్ణయాలను సీతారాం ఏచూరి వివరించారు. పాట్నాలో జరిగిన సమావేశంలో ప్రతిపక్షాలన్ని కలిసి పని చేయాలని నిర్ణయించామన్నారు.

సిమ్లాలో జరిగే ప్రతిపక్షాల సమావేశానికి మరిన్ని పార్టీలు చేరుతాయన్నారు. రాజ్యాంగ హక్కులపై మోడీ ప్రభుత్వం దాడి చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగాన్ని పరిరక్షణ,విద్వేష, టెర్రర్ రాజకీయాలను వ్యతిరేకించడం, మతోన్మాద విభజన, ప్రజాస్వామ్య హక్కులు, మానవ హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉమ్మడి ప్రచార కార్యక్రమం నిర్వహించాలని ఆ సమావేశంలో నిర్ణయించామన్నారు. దేశంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించామన్నారు. ప్రజా జీవనోపాధి సమస్యలైన నిరుద్యోగం, ధరలు పెరుగుదలలో ప్రజలకు ఉపశమనం కలిగించేలా ఆర్థిక పురోగమనం లేదన్నారు. గత రెండేళ్లలో ఒక శాతం కార్పొరేట్ల వద్ద 40 శాతానికి పైబడి సంపద కేంద్రీకతం అయిందని, అట్టడుగున ఉన్న 50 శాతం మంది ప్రజల వద్ద కేవలం మూడు శాతం సంపద మాత్రమే ఉందని, ఆ రకంగా ఆర్థిక అసమానతలు పెరిగాయని తెలిపారు. ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారని, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని అన్నారు. ఈ సమస్యలపై ప్రతిపక్షాలన్నిటితో కలిసి ఉమ్మడిగా పోరాడుతామని అన్నారు.

మణిపూర్‌లో పరిస్థితి సంక్షోభ స్థాయికి చేరుకుందని, దీనికి కారణం మోడీ ప్రభుత్వమేనని విమర్శించారు. ప్రతి రోజూ హింస కొనసాగుతోందని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోడీ ఒక్క మాట కూడా మాట్లాడలేదని, అఖిలపక్ష ...5లో

ప్రధాని మోడీ విదేశాల్లో ఉంటే గాంధీ, ఇండియాలో ఉంటే గాడ్సే అని ధ్వజమెత్తారు. మోడీ అమెరికా పర్యటనలో దేశ ప్రయోజనాలు లేవని, ఇప్పటికే ఉన్న ఒప్పందాలనే తిరగదోడారని విమర్శించారు. మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు లా కమిషన్ యూనిఫాం సివిల్ కోడ్‌పై మళ్లీ సంప్రదింపులు ప్రారంభించిందని, ఇప్పటికే 2016 నుంచి 2018 వరకు రెండేండ్ల గత లా కమిషన్ సంప్రదింపులు జరిపిందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు లా కమిషన్ సంప్రదింపుల్లో అర్థం లేదని అన్నారు. యూనిఫాం సివిల్ కోడ్‌ను రుద్దొద్దని హితవు పలికారు. మహిళలతో సహా పౌరులందరికీ సమానత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాల్సిందే

పెండింగ్‌లో ఉన్న డబుల్ ఇండ్లు పూర్తి చేయాలి

- లేదంటే గుడిసెలు వేసి ఆక్రమిస్తాం :తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య
- వికారాబాద్, మహబూబ్‌నగర్‌లో సాగిన బస్సు యాత్ర

నవతెలంగాణ-పరిగి/ మహబూబ్‌నగర్

ప్రభుత్వాల విధానాల వల్ల పేదలకు నిల్వ నీడ కరువైందని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సాధన కోసం తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యపోరాట వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్ర సోమవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించింది. సంగారెడ్డి జిల్లా నుంచి వికారాబాద్ మీదుగా పరిగి పట్టణానికి చేరుకుంది. పరిగి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి లేబర్ అడ్డా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యపోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు రోజు రోజుకూ అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. ఎంతోమంది నిరుపేదలు సొంత ఇండ్లు లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి, నేటికీ ఇవ్వలేదన్నారు. ఎర్రజెండా అండగా ఎంతోమంది నిరుపేదలు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్నారని చెప్పారు. గుడిసెలు వేసుకున్న పేదలపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ ...5లో

పాదచారుల కోసమే స్కై వాక్‌లు

ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్...ఉప్పల్‌లో స్కై వే, కన్వెన్షన్ హాల్ ప్రారంభం



నవతెలంగాణ-ఉప్పల్

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హైదరాబాద్ నగరంలో స్కైవాక్‌ల నిర్మాణం చేపడుతున్నట్టు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. సోమవారం ఉప్పల్ చౌరస్తాలో స్కై వాక్, నాగోల్ శిల్పారామంలో కన్వెన్షన్ హాల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ చౌరస్తాలో నాగోల్, వరంగల్, హబ్సిగూడ వైపు నుంచి వచ్చే వాహనాల రద్దీ వల్ల పాదచారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. ఇప్పుడు ఈ చౌరస్తాలో స్కై వాక్ నిర్మాణం వల్ల పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు వీలుగా ఉందని తెలిపారు. ఈ స్కై వాక్‌ను మొత్తం 660 మీటర్ల నిర్మాణంలో రూపొందించామని తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేకంగా లిఫ్ట్ సౌకర్యం, ఎక్సలేటర్‌తో ఆరు ఎంట్రీలు, ఆరు ఎగ్జిట్‌లను హెచ్ఎండీఏ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో రూ.453 కోట్లతో తాగునీటికి ట్యాంకులు, పైప్ లైన్‌లు వేశామని, మిగతా 5 శాతం పనులు త్వరలో పూర్తి చేయనున్నామని చెప్పారు.

70 కిలోమీటర్ల మేర ఉన్న మెట్రో రైలు మార్గాన్ని పెంచుతామనీ, శంషాబాద్ వరకు మరో 31 కిలోమీటర్ల మార్గాన్ని రెండున్నరేండ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. ఉప్పల్ ...5లో



పాఠ్యపుస్తకాలు, టీచర్లు లేకుండా పాఠాలు ఎలా చదవాలి?

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- ప్రయివేట్‌లో అడ్డగోలు ఫీజుల వసూళ్లపై స్పందనేదీ.. : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఎల్. మూర్తి, టి.నాగరాజు
- విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ల ముట్టడి

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో, ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్ మూర్తి, ...5లో

దేశ్‌కీ నేత కేసీఆర్..

మహారాష్ట్రలో సీఎంకు ఘన స్వాగతం

- షోలాపూర్ చేరుకున్న గులాబీ దళపతి
- నేడు పండరీపురానికి ...



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం మహారాష్ట్రకు బయలుదేరి వెళ్లారు. రోడ్డు మార్గంలో ...5లో

ఢిల్లీకి బండి

నష్టనివారణలో భాగమే

- గ్రూపులపై జాతీయ నాయకత్వం ఆగ్రహం
- ఎన్నికల వేళ కలిసిపోవాలని సూచించే అవకాశం!



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ నేతల మధ్య రాజుకున్న అసంతృప్తి జ్వాలను చల్లార్చేందుకు ఆ పార్టీ జాతీయ నాయకత్వం కుస్తీలు పడుతూనే ఉన్నది. తెలంగాణలో ఈటల, బండి గ్రూపుల మధ్య సయోధ్యను కుదుర్చలేక తలలు పట్టుకుంటున్నది. ఈటల, కోమటిరెడ్డితో సమావేశం అనంతరం ...6లో



గో రక్షకుల దారుణం

- గోమాంసం తరలిస్తున్నారన్న అనుమానంతో ముస్లిం వ్యక్తిని కొట్టి చంపిన దుండగులు..మహారాష్ట్రలో ఘటన

నాసిక్ : మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గో సంరక్షకులుగా చెప్పుకుంటున్న కొందరు వ్యక్తులు ఓ యువకుడిని కొట్టి చంపారు. మరో యువకుడిని తీవ్రంగా గాయపరిచారు. యువకులు ఆవు మాంసాన్ని రవాణా చేస్తున్నారన్న అనుమానంతో వారు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. అఫాన్ అబ్దుల్ మజీద్ అన్సారీ, నాసిర్ హుస్సేన్ షేక్ అనే వ్యక్తులు ఓ కారులో 450 కిలోల మాంసాన్ని ముంబయికి రవాణా చేస్తుండగా 10-15 మంది గో సంరక్షకులు అటకాయించి ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో అన్సారీ ప్రాణాలు కోల్పోయారు. దాడికి పాల్పడిన 11 మంది దుండగులపై కేసు నమోదు చేసిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. రవాణా చేస్తున్న మాంసం నిషిద్ధ జాతికి చెందినదా కాదా అని తెలుసుకునేందుకు దానిని ఫోరెన్సిక్ లేబొరేటరీకి పంపారు. కాగా నాసిక్ జిల్లాలోనే ఈ నెల 8న ఇలాంటి సంఘటనే మరొకటి జరిగింది. రాష్ట్రీయ బజరంగ్‌దళ్‌కు చెందిన గో సంరక్షకులు ఒక వ్యక్తిని చంపి, మరో ఇద్దరిని గాయపరిచారు. వీరు పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నారన్న అనుమానంతో ఈ దారుణానికి పాల్పడ్డారు.



పాత్రికేయులతో భేటీలో ప్రధాని మోడీ అబద్ధాలు

దేశంలో వివక్షే లేదు

శ్వేతసౌధం సాక్షిగా మోడీ అసత్యాలు

- పథకాల ఫలాలు అందరివీనట
- ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని స్వోత్కర్ష

'మీ ప్రభుత్వం మైనారిటీల విషయంలో వివక్ష ప్రదర్శిస్తోందని పలు మానవ హక్కుల సంఘాలు చెబుతున్నాయి. విమర్శకుల నోరు మూయిస్తున్నారని అంటున్నాయి. ముస్లింలు, ఇతర మైనారిటీల హక్కుల పరిరక్షణకు మీరు తీసుకుంటున్న చర్యలేమిటి? భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడేందుకు మీరు ఏం చర్యలు తీసుకుంటారు?' అని పాత్రికేయురాలు సబ్రినా సిద్ధికీ ప్రశ్నించారు. దీనికి మోడీ ఇచ్చిన జవాబేమిటో తెలుసా? భారత్‌లో కులం, మతం, జాతి వివక్ష మాటే లేదని చెప్పారు. మోడీ ఇచ్చిన జవాబు పాత్రికేయులనే కాదు, ప్రపంచాన్నే విస్మయానికి గురి చేసింది.

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ గత ఎనిమిది సంవత్సరాల్లో స్వదేశంలో కనీసం ఒక్కసారి కూడా పాత్రికేయులతో ముచ్చటించలేదు. మోడీ ఎప్పుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేస్తారా అని పలువురు పాత్రికేయులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తూనే ఉన్నారు. అయినా ప్రయోజనం శూన్యం.

అలాంటిది అమెరికా పర్యటన సందర్భంగా అనివార్యంగా మోడీ పాత్రికేయుల సమావేశంలో పాల్గొనాల్సి వచ్చింది. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక శ్వేతసౌధం పాత్రికేయురాలు సబ్రినా సిద్ధికీకి ఆయనను ప్రశ్నించే అవకాశం లభించింది. 'మీ ప్రభుత్వం మైనారిటీల విషయంలో వివక్ష ప్రదర్శిస్తోందని పలు మానవ హక్కుల సంఘాలు చెబుతున్నాయి. విమర్శకుల నోరు మూయిస్తున్నారని అంటున్నాయి. ముస్లింలు, ఇతర మైనారిటీల హక్కుల పరిరక్షణకు మీరు తీసుకుంటున్న చర్యలేమిటి? భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడేందుకు మీరు ఏం చర్యలు తీసుకుంటారు?' అని ఆమె ప్రశ్నించారు. దీనికి మోడీ ఇచ్చిన జవాబేమిటో తెలుసా? భారత్‌లో కులం, మతం, జాతి వివక్ష మాటే లేదని చెప్పారు. మానవత్వం, మానవ హక్కులు, ...6లో

నవతెలంగాణ

మత్స్య రంగంలో మహిళలు రాణించాలి

రాష్ట్ర ఫిషరీస్ చైర్మెన్ పిట్టల రవీందర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత్స్య రంగంలో మహిళలు రాణించి, స్వయం అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్ తెలిపారు. సోమవారం యాదాద్రి జిల్లా వలిగొండ మండలం గోకారం గ్రామ మహిళ మత్స్యకారులతో హైదరాబాద్‌లోని మత్స్య భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్ల నుంచి 60 ఏండ్ల వయసు గల వారు సభ్యతం నమోదు చేసుకోవాలని సూచించారు . సొసైటీలో చేరిన వారు మిగతావారు చేరేలా ప్రయత్నాలు చేయాలన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా మహిళా మత్స్యకారులకు కావలసిన సహకారాలు అందజేయడానికి కృషి చేస్తుందన్నారు. ఆరోగ్య పరిరక్షణలో చేపల ఆహారం చాలా కీలకమన్నారు. రాష్ట్రంలో మత్స్య సంపద ఘనంగా పెరిగిందని తెలిపారు. చేపలతో 18 రకాల రోగాలు దరిచేరవని వివరించారు. రాష్ట్రంలోని మహిళా మత్స్య సహకార సంఘాల సభ్యత్వంలో నిరంతర శిక్షణ కొనసాగించడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్టు తెలిపారు. నిరంతరం శిక్షణ కొనసాగించేందుకు సుమారు పది కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న శిక్షణ కేంద్ర వసతి గృహాలను త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు ఉప్పరి నారాయణ, మత్స్య సహకార సంఘం నాయకులు నూతి చలపతి, గోకారం మండల మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రొప్రేటర్ నూకల స్వాతి, ప్రధాన కార్యదర్శి బుంగపట్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 5,6 తేదీల్లో

సింగపూర్‌లో ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలు

- **100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు :**
- **తెలుగు టెక్నోక్రాట్స్‌కు జయేశ్‌రంజన్ బహిరంగ లేఖ**

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగపూర్‌లో ఆగస్టు 5, 6 తేదీల్లో జరగనున్న మొట్టమొదటి ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు టెక్నోక్రాట్స్(ఐటీ ఉద్యోగులు, సిబ్బంది) పెద్ద ఎత్తున్న హాజరు కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ పిలుపునిచ్చారు. దాదాపు వందకుపైగా దేశాల నుంచి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐటీ దిగ్గజ సంస్థల ప్రతినిధులు, నిపుణులు, ఇన్వెస్టర్లు, స్టార్టప్‌లు, టెక్నోక్రాట్స్ హాజరుకానున్న ఈ మహాసభల ద్వారా ఇటు పరిశ్రమ అభివృద్ధితోపాటు అటు స్వరాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించిన విస్తృత అవకాశాలు పొందగలరని వివరించారు. మహాసభల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు టెక్నోక్రాట్స్‌కు ఆయన ఈ మేరకు సోమవారం బహిరంగ లేఖ రాశారు.

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో, స్వదేశంలో ఉన్న తెలుగు రాష్ట్రాలతో సంబం ధం ఉన్న ఐటీ రంగ నిపుణులు, ఇన్వెస్టర్లు, స్టార్టప్‌లను ఒకతాటిపైకి తీసుకువచ్చేందుకు వరల్డ్ తెలంగాణ ఐటీ కౌన్సిల్ (డబ్ల్యూటీఐటీసీ) సందీప్‌కుమార్ మఖ్తల నాయ కత్వంలో ఏర్పడింది. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు bit.ly/wtitc23 లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఏదైనా సందేహాలు ఉంటే నివత్తి కోసం చైర్మెన్ సందీప్ మఖ్తలను 8123457575/ 8123123434 నెంబర్లలో సంప్రదించొచ్చని కోరారు.

ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ ఒక ప్రకటన విడుదల చేశారు. 36,747 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకున్నారని తెలిపారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపునకు వచ్చేనెల ఐదో తేదీ వరకు గడువుందని పేర్కొన్నారు. బుధవారం నుంచి ధ్రువపత్రాల పరిశీలనతోపాటు వెబ్‌ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. వచ్చేనెల ఎనిమిదో తేదీ వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు గడువుందని వివరించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ముద్రగడ సత్యనారాయణ గారు పెనుమత్స అశోక్ బంగార్రాజు గారి మధ్య మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.102 యొక్క కొనుగోలు ఒప్పందం కుదిరింది, ఇండివిడ్యుయల్ మున్సిపల్ నెం.7-1-621/263/1/102 (పిటిఐఎన్: నెం.1100708523), దీని యొక్క విస్తీర్ణం 1527చ.అ.(కారు పార్కింగ్‌తో కలుపుకొని కామన్ ఏరియాస్, బేస్‌మెంట్ యొక్క విస్తీర్ణం 120చ.అ.) దీనితో పాటుగా యు.డి.ఎస్. విస్తీర్ణం 55చ.గ. మొత్తం విస్తీర్ణం 600చ.గ. కమలా నివాస్ అపార్ట్‌మెంట్స్, ఇంటి నెం.7-1-621/263 (52-ఎం2), మెయిన్ రోడ్డు, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్‌లో కేంద్రీకృతమై ఉన్నది. సదరు ఆస్తి యొక్క యజమాని తెలిపిన వివరాల ప్రకారం ఒరిజినల్ డాక్యుమెంట్ అనగా సేల్ డీడ్ యొక్క తేది:09-09-1991, డి.ఆర్.ఓ. హైదరాబాద్ వద్ద రిజిస్టర్ చేయబడింది, దీని యొక్క డాక్యుమెంట్ నెం.2014/1991, జె.దినకర్ రెడ్డి ద్వారా డాక్టర్ రమేష్ నరసింహ రాజు పేరిట ఎగ్జిక్యూట్ చేయబడింది. సదరు డాక్యుమెంట్ అరికె పురం నుంచి వాయుపురికి రోడ్డుమార్గంలో ఆటోలో ప్రయాణిస్తున్న క్రమంలో 10-06-2023 తేదీన పోయింది, మరియు దీని కోసం ఎంతగా వెదికినా లభ్యం కాలేదు.

ఇందుమూలంగా ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులకు పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు ఉన్నట్టయితే దయచేసి దిగువ సంతకందారును ముందస్తు అనుమతిని పొందిన అనంతరం ఉ.గం.10-30 నుంచి సా.గం.5-00 లోపు అన్ని రకాల డాక్యుమెంట్లతో పాటుగా ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుంచి 15రోజుల్లోపు సంప్రదించాల్సిందిగా కోరడమైనది. పైన పేర్కొన్న నిర్దిష్ట గడువు ముగిసిన తర్వాత వచ్చే ఏవైనా ఆక్షేపణలు/హక్కులు పరిగణించబడవని తెలియజేయనైనది. ఎవరైనా వ్యక్తి/వ్యక్తులకు పైన పేర్కొన్న డాక్యుమెంట్ లభించినట్టయితే దిగువ సంతకందారును సంప్రదించి అప్పగించాల్సిందిగా కోరడమైనది.

సం/-
(టి. వెంకటసుబ్బయ్య)
అడ్వకేట్
ఆఫీస్ నెం.221, రెండో అంతస్తు, కుబేరా టవర్స్, నారాయణగూడ, హైదరాబాద్-29.
సెల్: 9866573130

FORM NO.14 [See Regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER - I/II DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001.

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961

RC/243/2018 — STATE BANK OF INDIA Versus ARUVULA LAZARUS — 07-06-2023

To,
(CD 1) Mr. Aruvula Lazarus, S/o A. Adikesavulu, R/o Flat No F-2, Krishna Sai Apartments, Plot No 25 C and 73, MES Colony, Venkatapuram, Secunderabad-500 015.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)** in **OA/1547/2017** an amount of **Rs. 38,48,206.00 (Rupees Thirty Eight Lakhs Forty Eight Thousands Two Hundred Six Only)** along with pendentellite and future interest **@ 10.20 %** w.e.f. **18.02.2018** till realization and costs of **Rs. 0 (Only)** has become due against you (Jointly and severally/ Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **19/07/2023 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **07/06/2023.**

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

నిదో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

Edelweiss — Ideas create, values protect

(ఇంతకుముందు ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం: టవర్-3, వింగ్'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్డు, కుర్లా (వెస్ట్), ముంబయి-400 070.
బ్రాంచ్ కార్యాలయం చిరునామా: మెసర్స్ నిదో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్), నెం.7-1-24/బి/401 (పార్ట్), 403&404, 4వ అంతస్తు, రోక్సానా టవర్స్, గ్రీన్‌ల్యాండ్స్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ- 500 016.

స్వాధీనపు ప్రకటన (SARFAESI ACT, 2002 రూల్ 8(1) ప్రకారం)

[illegible]

రుణం అగ్రిమెంట్ తేది: 14-03-2017 డిమాండ్ నోటీసు తేది: 17-04-2017 రుణం పొందిన మొత్తం: రూ.33,58,... బకాయి ఉన్న మొత్తం: రూ.35,79,415.78/-

సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు : ఆస్తికి సంబంధించి ఇంటి నెం.9-1-333/ఎ/3/12, విస్తీర్ణం 198.0చ.గ. లేదా 165... 167, సర్వే నెం.5, వార్డు నెం.18, బ్లాక్ నెం.జె, లక్ష్మీ నగర్, లంగర్ హౌస్, హైదరాబాద్-500008, హద్దులు: తూర్పు: ... పొరుగువారి నివాసం, ఉత్తరం: పొరుగువారి నివాసం, దక్షిణం: పొరుగువారి నివాసం.

తేదీ:27-06-2023
ప్రదేశం :హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, నిదో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

PUBLIC NOTICE

This Public Notice is bring to the attention of the General Public and all concerned parties that my client Sri V.G.Chandra Sekhar, S/o V.K.Govinda Swamy here in intending to purchase the Agricultural Dry Land, Admeasuring A.C 2.18.5 Gts in Survey No : 146/A/2, 146/A/ అ/1, 146/A/ అ/2/1, 146/A/ ఇ, 146/A/ ఇ/3, and 146/ ఇ/A, Situated at Malkapur Village, Thurkapally Mandal, Yadadri-Bhuvanagiri District, State of Telangana, from the original Owner Sri Shivarathri Swamy, S/o Narayana, Identified with his Aadhar No xxxx xxxx 7251 and paid Advance amount for the above said Agricultural Dry Land.

If any person or persons are having any claim or interest or objections shall be produced documents before the undersigned with Original documents with in 15 days failing which this transaction will be proceeded further and no claims or objections will be entertained in future course.

Date: 26-06-2023
Place: Hyderabad

Sd/-
K. RAVICHANDRA MOHAN (Advocate)
O/o M/s SAIMOHN-LE ASSOCIATES
6-3-248, Flat No 22-D, 3rd Floor, Maheswari Towers, Road No-1 Banjara Hills, Hyderabad -500 034
Cell: 9966006658 / 9966506660

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT HYDERABAD

O.S. NO. 4321 OF 2022

Between :
M/s. ICICI BANK LIMITED ...Plaintiff
AND
ZAKIR HUSSAIN ...Defendant

To,
ZAKIR HUSSAIN
S/o. SHABBIR HUSSAIN
R/o. FOCAS SOFTNET PVT. LTD., 6-3-659, KAPADIA LINE, SOMAJIGUDA, HYDERABAD.

Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on **07-07-2023** for your appearance. You are hereby informed to appear in the Court at **10:30 AM** on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

(By order of the Court)

C. V. Srinath
Advocate
Office No. 403 & 404, LEGEND COMMERCIAL COMPLEX, BARKATPURA, HYDE-27.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.

లాంఛనప్రాయంగా స్వాధీనత ప్రకటన

[illegible]

తేది:21-06-2023, ప్రదేశం: మెదిపల్లి — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.

లాంఛనప్రాయంగా స్వాధీనత ప్రకటన

[illegible]

... లిమిట్స్,వార్డు నెం.5,బ్లాక్ నెం.4,ఎల్‌బి నగర్ సర్కిల్-3, రంగారెడ్డి, మరియు **హద్దులు: ఉత్తరం:** 30అడుగుల వెడల్పు రోడ్డు& ఫ్లాట్ నెంబర్లు7&8, **దక్షిణం:** కమలానగర్ కాలనీ, **తూర్పు:**ఓపెన్ స్పేస్, పడమర: ఫ్లాట్ నెం. 6(పడమటి భాగం) **ఫ్లాట్ నెం.101 యొక్క హద్దులు:ఉత్తరం:** మెట్లు& కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** లిఫ్ట్& డక్ట్ ఏరియా, **పడమర:**ఓపెన్ టు స్కై

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, **ఎస్ఎఫ్ఎల్** యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధంగా **లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు** మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత **ఎస్ఎఫ్ఎల్** యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

తేది:23-06-2023, ప్రదేశం: హయాత్‌నగర్ — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ORIX — ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

(గతంలో OAIS ఆటో ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సక్సెసర్)
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఇ), ముంబయి-400059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో విఫలం చెందినందువల్ల వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఎగా వర్గీకరించబడినవి. ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదీల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) ప్రకారం బకాయి మొత్తం	నోటీసు తేదీ	సెక్యూర్డ్ ఆస్తి వివరాలు
1	LN0000000009164 LN0000000009441	[illegible]	1.అరిఫ్ మొహియుద్దీన్ 2.రుబ్బానా బేగం 3. అబ్బారి మొహియుద్దీన్ 4. మెసర్స్ అర్బర్ టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండీక్రాఫ్ట్స్	INR 75,65,633.73/-	22.06.2023	[illegible]

[illegible]

తేది:22-06-2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి, ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

లాంఛనప్రాయంగా స్వాధీనత ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, వైట్ టవర్, కోమ్మనహళ్లి హెబ్బర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

[illegible]

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరాలు/ లాంఛనప్రాయంగా స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	[illegible] 631251000575/ 603090007111/ 631255002003/ 603090000102.	[illegible]	31-01-2023 Rs. 55,74,320.69/-	[illegible]

తేది: 27, జూన్, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

తెలంగాణ ప్రభుత్వం — పశువైద్య సంవర్ధక శాఖ

[illegible]

DIPR RO No. 828-DP/CL/ADVT/1/2023-24, Dt.26.06.2023

తెలంగాణ ప్రభుత్వం — దేవాదాయ ధర్మాదాయ శాఖ

[illegible]

DIPR. R.O.No. 3627-PP/CL/ADVT/1/2023-24, Dt.26-06-2023

Union Bank — అసెట్ రికవరీ బ్రాంచ్

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

[illegible]

... పుల్లయ్య యొక్క చట్టబద్ధమైన వారసులకు
తెలియజేయునది ఏమనగా మీరు మా యొక్క చర్లపల్లి బ్రాంచ్ (దీని తదనంతరం అస్సెట్ రికవరీ బ్రాంచ్,ఎస్ఆర్ నగర్‌కు నుంచి రుణ సదుపాయం పొందారు మరియు బకాయిలను/నెలసరి వాయిదాలను/వడ్డీలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు ఖాతాను అసంతృప్తికరంగా నిర్వర్తించారు కాబట్టి, రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి యొక్క షరతుల ప్రకారం ఇన్‌కం రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నార్మ్స్ ప్రకారం, తమరి యొక్క ఖాతా/లను తేది:14-10-2021 తేదీన నాన్ పెర్ఫామింగ్ అస్సెట్‌గా వర్గీకరించడం జరిగింది. తేది:31-03-2023 నాటికి తమరి యొక్క ఖాతాల్లో బకాయి ఉన్న మొత్తం రూ. **79,26,430.47 (రూపాయలు డెబ్బై తొమ్మిది లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల ముప్పై మరియు నలభై ఏడు పైసలు మాత్రమే)** బ్యాంక్ వారికి బకాయి ఉన్న మొత్తాన్ని నెం.4 నుంచి 5 వరకు అనగా పైన పేర్కొన్న తమరు బకాయిని దిగువ చూపబడింది.

సౌకర్యం రకం	బకాయి ఉన్న మొత్తం ఎన్‌పిఎ తేదీ 14-10-2021 నాటికి	అప్లయివేయబడనటువంటి వడ్డీ 01-10-2021 నుంచి 31-03-2023 వరకు (రూ.ల్లో)	పీనల్ వడ్డీ (సాధారణ మైనది) (రూ.ల్లో)	బ్యాంక్ ద్వారా అయిన కాస్ట్/ చార్జీలు (రూ.ల్లో)	పూర్తి బకాయిలు (రూ.ల్లో)
టర్మ్ లోన్	52,82,002.73	11,67,197.76	--	2,85,823.00	67,35,023.49
యుజిఇసిఎల్	10,29,541.80	1,61,865.18			11,91,406.98
మొత్తం బకాయిలు					79,26,430.47

చెల్లింపు యొక్క బకాయిలను మరియు బ్యాంక్ వారికి బకాయి ఉన్న మొత్తాన్ని, స్వర్గీయ శ్రీ సూరపనేని పుల్లయ్య వారు 16-03-2018 తేదీన డాక్యుమెంట్ ఎగ్జిక్యూట్ చేశారు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూపంలో సృష్టించి ఉన్నారు.

తనఖాపెట్టిన స్థిరాస్తి యొక్క వివరాలు దిగువ చూపబడినవి:

ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం. 125/2, ఫేజ్-2, ఐడిఎ చర్లపల్లి, కాప్రా మండలం, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఎస్ఆర్ఓ. ఉప్పల్, విస్తీర్ణం 1585చ.గ. సదరు ఆస్తి మెసర్స్ దాస్ కన్‌స్ట్రక్షన్స్ పేరిట దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని శ్రీ సూరపనేని పుల్లయ్య పేరిట ఉన్నది, దీని యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.126, దక్షిణం: ప్లాట్ నెం.125/1, తూర్పు: గ్రీన్ బెల్ట్, పడమర: 60' వెడల్పు రోడ్డు. ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా మృతి చెందినటువంటి శ్రీ సూరపనేని పుల్లయ్య యొక్క చట్టబద్ధమైన వారసులు ...

[illegible]

... ప్రకారం, బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

తేది:17-06-2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, యూనియన్ ఆఫ్ ఇండియా

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

హెడ్ ఆఫీస్: ఎం.కె.సి. బిల్డింగ్, మార్కెట్ జంక్షన్, ఎం.ఎల్.రోడ్డు, కొట్టాయం - 686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారు మీద ఋణం వడ్డీ కట్టని గడువు సమయం మించిపోయిన బంగారంను క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టర్ లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచ్‌లో జి.యల్. నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది. బంగారు వేలం వేయు స్థలము. కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ అల్వాల్ బ్రాంచ్, హైదరాబాద్, తేది. 12-07-2023 సమయం: 10.30గంటలకు.

వేలము వేయు బంగారు వివరములు:

అల్వాల్: 26747, 26812, 26818, 27439, 27443, 27451, 27580, 27587, 27731, 27732, 27736, 27748, 27804, 27818, 27823, 27855, 27856, 27857, 27858, 27879, 27927, 27958, 28001, 28030, 28083, 28148, 28170, 28198, 28209, 28219, 28225, 28269, 28290, 28304, 28369, 28377, 28519, 28525, 28534, 28557, 28558, 28611, 28663, 28711, 28716, 28765, 28810, 28840, 28845, 28851, 28859, 28861, 28873, 28877, 28901, 28919, 28927, 28933, 28954, 28980, 28991, 28996, 29030, 29066, 29073, 29104, 29162, 29191, 29192, 29193, 29201, 29215, 29224, 29247, 29248, 29259, 29260, 29265, 29266, 29273, 29281, 29325, 29356, 29359, **బాలానగర్:** 2875, 2878, 2884, 2958, 2967, 3008, 3071, 3093, 3094, 3100, 3103, 3122, 3127, 3152, 3204, 3212, 3217, 3228, 3232, 3260, 3261, 3311, 3313, 3323, 3339, 3343, 3366, 3426, 3430, 3443, 3849, **దమ్మాయిగూడ :** 7291, 7310, 7331, 7357, 7364, 7389, 7407, 7427, 7450, 7548, 7565,7599, 7624, 7628, 7651, 7683, 7695, 7755, 7818, 7830, 7873, **డైమండ్ పాయింట్ :** 8816, 8833, 8868, 8898, 9015, 9067, 9161, 9163, 9173, 9176, 9180, 9181, 9226, 9252, 9275, 9327, 9347, 9391, 9425, 9480, 9494, 9513, 9518, 9545, 9590, 9638, 9649, 9670, 9715, 9726, **డా॥ ఎ.ఎస్.రావు నగర్ :** 5811, 5848, 5907, 6097, 6104, 6109, 6125, 6170, 6183, **జగద్గిరిగుట్ట :** 601, 640, 642, 643, 670, 704, **కె.పి.హెచ్.బి (కూకట్‌పల్లి) :** 598, 599, 635, 641, 662, 671, 681, 692, 695, 696, 717, 726, 734, 790, 791, 803, 807, 808, 811, 846, 847, 864, 866, **మల్కాజిగిరి :** 909, 914, 927, **మల్లాపూర్ :** 8194, 9645, 10330, 10375, 10422, 10467, 10558, 10567, 10568, 10574, 10628, 10636, 10662, 10664, 10730, 10756, 10777, 10784, 11069, 11081, 11105, 11118, 11119, 11138, 11140, 11141, 11145, 11151, 11164, 11165, 11166, 11167, **నాగారం:** 890, 896, 947, 952, 1074, 1077, 1080, 1201, 1211, **ఓల్డ్ అల్వాల్ :** 1072, 1096, 1144, 1152, 1208, 1214, 1255, 1339, 1399, 1401, 1419, **పైప్‌లైన్ రోడ్ :** 143, **రామ్‌నగర్ క్రాస్‌రోడ్ :** 4869, 4874, 4876, 4907, 4909, 4910, 4932, 4946, 4954, 4959, 4963, 4966, 4987, 4998, 5017, 5032, 5059, 5064, 5088, 5092, 5272, 5294, 5304, 5323, 5336, **షాపూర్‌నగర్ :** 7827, 7871, 7981, 8009, 8558, 8586, 8660, 8706, **వనస్థలిపురం:** 5215, 5494, 5505, 5533, 5684, 5734, 5735, 5767, 5864

నోట్: (1) వేలంలో పాల్గొనదలచిని వారు రూ॥ 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరపైన ఆర్‌టీజీఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ॥ 11.00 గం॥లలోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరూ డిపాజిట్ చేసారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు లేదా రెసిడెన్స్ ప్రూఫ్ ఖచ్చితంగా తీసుకొని రావాలి. లిస్టులో వున్న మొత్తం బంగారం చెప్పిన రోజు వేలం వేయకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయువేళల్లో బంగారం వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తిగా అధికారం వుంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజుల్లో మిగతా నగదు కట్టి బంగారం తీసుకొని వెళ్లాలి. పూర్తి వివరాల కోసం తేది. 11-07-2023 లోపల సంప్రదించగలరు. ఫోన్: 040 - 27967008

ఆథరైజ్డ్ ఆఫీసర్
కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్

ఊరిస్తూ ఉసూరుమనిపిస్తూ..

కురుస్తున్న వాన

- వారం రోజులుగా చల్లబడ్డ వాతావరణం
- చాలా మండలాల్లో పడని చుక్క వర్షం
- రేపటి వరకు విస్తారంగా కురుస్తాయన్న వాతావరణ శాఖ



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

నిప్పులు కక్కిన ఎండ నుంచి వాతావరణం పూర్తిగా చల్లబడింది. ఊరిస్తూ.. ఉసూరుమనిస్తూ వాన కురుస్తున్నా.. ఇంకా వర్షం చుక్క జాడేలేని ప్రాంతాలు చాలా ఉన్నాయి. చిరుజల్లులు, మోస్తారు వర్షం తప్ప ఎక్కడా సాధారణ వర్షపాతంలో కనీసం 10శాతం పడటం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సగం మండలాల్లో చుక్క వాన పడలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకటి రెండు జిల్లాల్లో తప్ప మిగతా చోట్ల వానలు పడుతున్నాయి. అయితే, ఏమంత పెద్ద వర్షాలు కావు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోనూ ఆశించిన వర్షాల్లేవని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే దుక్కులు దున్ని సాగుకు సన్నద్ధమైన పత్తి, మొక్కజొన్న రైతులు ఇంకా అదును దాటితే కష్టనష్టాలే ఎదురవుతాయని ఆందోళన చెందుతున్నారు. అయితే రేపటిలోగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ సూచించడం కొనమెరుపు.

సాధారణంలో 10శాతమూ కురవని వానలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఏ మండలంలోనూ సాధారణ వర్షపాతంలో కనీసం 10శాతం కూడా వర్షాలు పడలేదు. సగం మండలాల్లో చుక్క కూడా కురవలేదు. జిల్లాల వారీగా పరిశీలిస్తే.. రాజన్నసిరిసిల్ల జిల్లాలో గతేడాది ఇదే సమయానికి 108.9మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికిగాను 134.2మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఈ ఏడాది 27.3మిల్లీమీటర్ల వర్షపాతమూ నమోదు కాలేదు. ఈ జిల్లాలోని 13 మండలాల్లో 10 మండలాల్లోనూ సాధారణ వర్షపాతంలో కనీసం 3శాతం కూడా వర్షాలు పడలేదు. ముస్తాబాద్, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో మాత్రమే కొంతమేర వర్షం కురిసింది. కరీంనగర్ జిల్లాలో గంగాధర, రామడుగు, చొప్పదండి, మానకొండూర్, ఇల్లందకుంట మండలాల్లో ఇప్పటికీ చుక్కవాన పడలేదు. గన్నేరువారం, కరీంనగర్, తిమ్మాపూర్, జమ్మికుంట మండలాల్లో కేవలం ఆదివారం మాత్రమే 2మిల్లీమీటర్లలోపు వర్షం పడింది. శంకరపట్నం, హుజూరాబాద్‌లో సాధారణ వర్షపాతంలో సగం మేర వర్షం కురిసింది. ఇదే పరిస్థితి అటు పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లోనూ నెలకొంది. ఈ రెండు జిల్లాల్లో కూడా ఎక్కడా సాధారణ వర్షపాతంలో కనీసం 20శాతం మించి వర్షాలు పడలేదు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా కరీంనగర్ జిల్లాలో 73,803 మంది రైతుల ఖాతాల్లో రూ.19.63కోట్లు రైతుబంధు నిధులు జమ చేసింది.

వరి నార్లు పోయని రైతులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13లక్షల ఎకరాల్లో అన్ని పంటలూ సాగవుతాయని వ్యవసాయాధికారులు వేసిన అంచనాలో 9,46,500 ఎకరాల్లో వరి సాగవ్వనుంది. పత్తి 2,07,745 ఎకరాల్లో సాగవ్వనుంది. లక్షా 51వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగుకానున్నాయి. ఈ తొమ్మిదేండ్ల కాలంలో జూన్ మొదటి వారంలోనే వర్షాలు పడ్డాయి. ఈ ఏడాది జూన్ 26 దాటినా మబ్బులచాటున దాగుడుమూతలు ఆడుతున్నాయి. ప్రతిరోజూ వర్షం పడుతుందని ఎదురుచూస్తున్న రైతాంగానికి నిరాశే మిగులుతోంది. జూన్ మొదటివారంలోనే పత్తి విత్తనాలు వేసిన భూముల్లో వర్షాభావం కారణంగా మొలకలే రాలేదు. మొక్కజొన్న పరిస్థితి కూడా ఇలాగే ఉండటంతో చాలా మంది రైతులు దుక్కులు దున్ని వదిలేశారు.

ఇదే సమయంలో ఉద్యానవన పంటలకూ ప్రభుత్వ ప్రోత్సాహం కరువైంది. ఇదివరకు ఉమ్మడి జిల్లాలో మామిడి, పసుపు, కూరగాయలు, మిరప, సీతాఫల్, అరటి, బొప్పాయి, పూలు, అల్లం, కర్బూజా వంటి పంటలు అధికంగా సాగు చేసే వారు. క్రమంగా వాటి విస్తీర్ణం కూడా పెద్దఎత్తునే తగ్గిపోయింది. ఇప్పటివరకు కేవలం ఉమ్మడి జిల్లాలో 76వేల ఎకరాల్లో మామిడి, 30వేల ఎకరాల్లో పసుపు, 20వేల ఎకరాల్లో మిరప, సుమారు 18వేల ఎకరాల్లో కూరగాయల సాగు పరిమితమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడున్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా ఉద్యానవన పంటలు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులు కోరుతున్నారు.

వర్షాల్లేక వరి మళ్లుదున్నలే..

రైతు జారతి సత్యం, గంగాధర



నాకున్న 4.30ఎకరాల పొలంలో ఇంతవరకూ వరి మళ్లు దున్నలే. ఇప్పటికీ వాన జాడలేదు. బాయిల నీళ్లు లేవు. మొన్నటి యాసంగిలో రాళ్ల వానకు ఉన్న పంటంత పోయింది. ఇప్పుడు కాలం ఇంకా అయితలేదు.

నీళ్లు లేక బీళ్లుగా..

రైతు దాది జలపతి, గర్శకుర్తి



మా ఊళ్ల వరద కాల్వల నీళ్లలేవు. వర్షాల్లేక బాయిల్ల సరిపడా నీరందుతలేదు. దీంతో భూములన్నీ ఇప్పుడు బీళ్ల గానే ఉన్నయ్. నాకున్న పది ఎకరాలూ నీటిపారకం లేక వర్షం మీదనే ఆధారపడి పంటలేసుకుంట. ఇప్పుడు దుక్కులు దున్ని ఎదురుచూస్తున్న. వర్షాలు వస్తేతప్ప విత్తనాల వేసుకునే పరిస్థితి లేదు.

ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

- ప్రభుత్వ భూములు పంచాలి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసంఘాల ధర్నా
- తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక యాత్రకు సంఘీభావం







నవతెలంగాణ- విలేకరులు

పేదలు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం), ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్రకు సంఘీభావంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలు రావెళ్ల సత్యనారాయణ భవన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి తొమిదేండ్లు గడుస్తున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని, లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు పాతి పేదలకు ఇండ్ల స్థలాలు పంచుతామని చెప్పారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. మోడీ ఇతర దేశాలకు వెళ్లి భారతదేశంలో పేదలు ఎవరూ లేరని, అందరికీ ఇండ్లు నిర్మించామని మోసపూరితమైన మాటలు, అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఇండ్లు, స్థలాల కోసం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న బస్సు యాత్ర సంఘీభావంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ధర్నా చేశారు. తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. బాలానగర్ మండల కేంద్రంలో పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆసరా పెన్షన్స్, ఖాళీ జాగా ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేశారు. హన్వాడ మండల కేంద్రంలో సీఐటీయూ, కేవీపీఎస్ ఏఐఏడబ్ల్యూ ఏఐకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

రెండు కుటుంబాల మధ్య భూ వివాదం

- కత్తులు, కర్రలతో పరస్పరం దాడులు
- ఇద్దరు మృతి..మరో ఇద్దరి పరిస్థితి విషమం

నవతెలంగాణ - రెబ్బెన

కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం జక్కులపల్లి గ్రామంలో భూ తగాదాల విషయంలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఇద్దరు చనిపోగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఏండ్ల నుంచి రైతు మండల బక్కయ్య 9 ఎకరాల భూమిలో కాస్తులో ఉన్నాడు. తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చాక ఆ భూమికి రైతు మండల మల్లయ్య పేరు మీద పట్టాపాస్ పుస్తకం వచ్చింది. దాంతో ఏడాది నుంచి ఇద్దరి మధ్య గోడవలు జరుగుతున్నాయి. మండల మల్లయ్య ఆదివారం పొలంలో పత్తి విత్తనాలు వేశాడు. విషయం తెలియడంతో మండల బక్కయ్య కూడా కుటుంబసభ్యులతో కలిసి సోమవారం ఉదయం అదే పొలంలో పత్తి విత్తనాలు వేసేందుకు వెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న మండల మల్లయ్య కుటుంబ సభ్యులు చేను వద్దకు వెళ్లి కర్రలు, కత్తులతో పరస్పరం దాడులు చేసుకున్నారు. అందులో బక్కయ్య కుమారుడు నర్సయ్య(30), బక్కయ్య చెల్లి గిరిగుల బక్కక్క(45) అక్కడికక్కడే మృతిచెందారు. మండల బక్కయ్య, మండల దుర్గయ్య, మండల సంతోష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

ఫ్రూట్ గోడౌన్‌లో పేలిన ఏసీ కంప్రెషర్

- నల్లగొండ జిల్లాలో ప్రమాదం :ఇద్దరు మృతి

నవతెలంగాణ-నల్లగొండ

న్యూ స్టార్ ఫ్రూట్ గోడౌన్‌లో ఏసీ కంప్రెషర్ పేలి ఇద్దరు ప్రాణం కోల్పోయారు. ఈ ఘటన సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డు బర్కత్‌పుర కాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెటర్నరీ ఆస్పత్రి సమీపంలో న్యూస్టార్ ఫ్రూట్ గోడౌన్‌లో బనాన ఏసీ కంప్రెషర్ పేలింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులు కోల్డ్ స్టోరేజీ ఓనర్ షేక్ కలీమ్, అందులో పనిచేసే వ్యక్తి సాజిద్‌గా గుర్తించారు. పేలుడు జరిగిన సమయంలో అక్కడ ఉన్న నలుగురు బయటపడినట్టు స్థానికులు తెలిపారు. పేలుడు ధాటికి మృతుల శరీర అవయవాలు తెగిపడ్డాయి. భారీగా ఆస్తి నష్టం కూడా వాటిల్లింది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ అపూర్వ రావు, నల్లగొండ ఏఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతరావు, డీఎస్పీ నరసింహా రెడ్డి, వన్‌టౌన్ సీఐ రౌతు గోపి సందర్శించారు. కేసు దర్యాప్తులో ఉంది.

గురునానక్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్
- కళాశాల ఎదుట ధర్నా

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న గురునానక్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురునానక్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. యూనివర్సిటీ పేరుతో గురునానక్ కళాశాల యాజమాన్యం విద్యార్థులను మోసం చేసిందన్నారు. మొత్తం నాలుగు వేల మంది విద్యార్థుల నుంచి రూ.మూడు లక్షల చొప్పున డొనేషన్లు తీసుకొని సుమారు రూ.100 కోట్లు వసూలు చేశారన్నారు. ఇప్పటి వరకు ఒక్క పరీక్ష కూడా నిర్వహించలేదన్నారు. గురునానక్ యాజమాన్యంపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్, ఉపాధ్యక్షులు మస్కు చరణ్, సహాయ కార్యదర్శి సిద్ధు, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష, కార్యదర్శులు తరంగ్, మద్దెల శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు విప్లవ కుమార్, సుమంత్, కురుమిద్ద శివ, నాయకులు వంశీ, వినోద్, వినయ్, వర్షిత్, సంపత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



కేంద్రం హామీల అమలుకు దశలవారీ ఆందోళనలు

- సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీల అమలు కోసం దశలవారీ ఆందోళనలు చేపట్టనున్నట్టు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) పిలుపునిచ్చింది. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్కేఎం రాష్ట్ర నాయకులు టి సాగర్, మురళిరెడ్డి, వేములపల్లి వెంకట్రామయ్య, రాయల చంద్రశేఖర్, మామిడాల భిక్షపతి, జక్కుల వెంకటయ్య, పల్స యాదగిరి మాట్లాడుతూ కనీస మద్దతు ధరల చట్టం, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ, రైతులపై అక్రమంగా నమోదు చేసిన కేసులను ఎత్తేయడంతో పాటు పంటల బీమా పథకాన్ని సవరిస్తామంటూ కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా హామీలిచ్చిందని గుర్తు చేశారు. కానీ వాటిని పక్కన పెట్టి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకుంటున్నదని విమర్శించారు. పంటల కొనుగోలు బాధ్యతల నుంచి పూర్తిగా తప్పుకుంటున్నదని అన్నారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలిస్తున్న కేంద్రం రైతుల రుణాలను మాఫీ చేసేందుకు సిద్ధంగా లేదన్నారు. మరోవైపు ప్రజా పోరాటాలపై తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని చెప్పారు. మోడీ సర్కార్ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై దేశభక్తియుత పౌరులంతా రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కేఎం నాయకులు గుమ్మడి నర్సయ్య, వి ప్రభాకర్, కె గోవర్ధన్,వి కోటేశ్వరరావు, మండల వెంకన్న, బాబన్న పాల్గొన్నారు.

ఆర్టీసీలో ముందస్తు రిజర్వేషన్ చార్జీలు తగ్గింపు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దూర ప్రాంత ప్రయాణీకులపై కొంతైనా ఆర్థికభారం తగ్గించేందుకు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం ఉన్న బస్సుల్లో రిజర్వేషన్ చార్జీలను తగ్గించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని టీఎస్ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. 350 కిలోమీటర్ల లోపు ప్రయాణించే ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ చార్జీని రూ.30 నుంచి రూ.20కి తగ్గించారు. 350 కి.మీ., కంటే ఎక్కువ ప్రయాణిస్తే ముందస్తు రిజర్వేషన్ చార్జీని రూ.30గా నిర్ణయించారు. అలాగే సూపర్‌లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో ప్రస్తుతం ఉన్న ముందస్తు రిజర్వేషన్ చార్జీని రూ.50 నుంచి రూ.30కు తగ్గించారు. "టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌కు మంచి స్పందన ఉంది. ప్రతి రోజు సగటున 15 వేల టికెట్లను ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకుంటున్నారు. వారికి ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు. ప్రయాణీకులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నేడు టీఎస్ఆర్టీసీ మెగా రక్తదాన శిబిరాలు

101 ప్రాంతాల్లో ఏర్పాటు

ప్రతి ఇంట్లోనూ ఓ రక్తదాత ఉండాలనీ, దీనివల్ల ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ఇచ్చినట్టు అవుతుందని టీఎస్ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 101 ప్రాంతాల్లో మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు, ప్రయాణీకులు, ఆర్టీసీ ఉద్యోగులు ఈ శిబిరాల్లో పాల్గొని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని కోరారు. టీఎస్ఆర్టీసీ సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుం దన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. హైదరాబాద్‌లోని ఎమ్‌జీబీఎస్‌లో జరిగే రక్తదాన శిబిరాన్ని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు కృషి

- హోం మంత్రి మహమ్మద్ అలీ
- అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మాదకద్రవ్యాలు నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని హోంమంత్రి మహమ్మద్ అలీ, డీజీపీ అంజనీకుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మాదకద్రవ్య నిరోధక విభాగం, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత విభాగం అధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ యూసఫ్‌గూడాలోని మొదటి పోలీస్ బెటాలియన్ శౌర్య కన్వెన్షన్ సెంటర్‌లో మిషన్ పరివర్తన పేరుతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని, మాదక ద్రవ్యాలు సేవించే వారిని గుర్తించి పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా డ్రగ్స్ సేవించే వారితో విద్యార్థులు స్నేహం చేయొద్దని చెప్పారు. రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం తక్కువగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని, మాదకద్రవ్యాలు పూర్తిగా నిషేధిస్తే రాష్ట్రానికి ఇంకా మంచి పేరు వస్తుందని తెలిపారు.

డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ.. ప్రతి రంగంలోనూ ఎంతో మంది అద్భుతాలు సృష్టిస్తునారని.. కొంత మంది మాత్రమే చెడు మార్గంలో వెళ్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు 11 కోట్ల మంది మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్టు నివేదికలు చెబుతున్నాయన్నారు. చెడు స్నేహం వల్ల యువత ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ వేడుకల్లో వైష్ణవి డాన్స్ సెంటర్ అధ్వర్యంలో శాస్త్రీయ నృత్యం, "అభినవ కవి" ప్రణవ్ చాగంటి ఆధ్వర్యంలో రాప్ ప్రదర్శన, ద మహా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బ్యాండ్, ప్రముఖ ఫ్లో ఆర్టిస్ట్ కావ్య ఆక్రోబాట్, ప్రముఖ సాండ్ ఆర్టిస్ట్ కంత్రిస ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే ఎన్‌డీపీఎస్ పుస్తకావిష్కరణతోపాటు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మిషన్ పరివర్తన లఘుచిత్రం, టీఎస్ఎన్ఏబీ ఆడియో, వీడియో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీపీ, రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, హెచ్ఎఫ్ఏసీ డైరెక్టర్ సి.వి. ఆనంద్, సీనియర్ సిటిజన్ల విభాగం ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భారతి హోలీకేరి, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, లింగ మార్పిడి వ్యక్తుల సాధికారత విభాగం డైరెక్టర్, వికలాంగుల శాఖ రాష్ట్ర కమిషనర్ బి.శైలజ, ప్రముఖ సినీ నటి కృతిశెట్టి, టాలీవుడ్ ప్లేబ్యాక్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్, పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దోపిడీ..పీడనపై జమిలి పోరాటాలకు సిద్ధం కావాలి

- బీజేపీ ఉన్మాద చర్యలపై ఉద్యమిద్దాం : డీవీ కృష్ణ వర్ధంతి స్మారక ఉపన్యాసాల సభలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్థిక దోపిడీ, సామాజిక పీడన పెరుగుతున్న నేపథ్యంలో వీటిపై జమిలి పోరాటాలు నిర్వహించాల్సిన అవశ్యకత పెరిగిందనీ, దేశంలో మతోన్మాదం పెచ్చరిల్లుతున్నదనీ, మరో పక్క ధనికుల చేతుల్లో దేశ సంపదంతా పోగు పడుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ప్రథమ కార్యదర్శి డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి సభను సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 'కార్మికోద్యమం- కుల నిర్మూలనాపోరాటం- డీవీ కృష్ణ కృషి' అనే అంశంపై ప్రముఖ సంపాదకులు సతీష్ చంద్ర స్మారకోపాన్యాసం చేశారు. కార్మికుల కష్ట, సుఖాలతోపాటు వారి సామాజిక జీవన విధానంతో మమేకమైతేనే కార్మికోద్యమాలను నిర్మించగలమని డీవీ కృష్ణ భావించారని వివరించారు. కార్మికులను ఐక్యం చేసే క్రమంలో కులం అడ్డుగా నిలబడిన విషయాన్ని ఆయన అనుభవపూర్వకంగా తెలుసుకున్నాడని తెలిపారు. ఆ అడ్డుగోడల్ని అధిగమించేందుకు కార్మిక వర్గ చైతన్యాన్ని ప్రదర్శించారనీ, ఆ రకంగా స్ఫూర్తిదాయకమైన కార్మికోద్యమాలను నిర్మించారని గుర్తుచేశారు. మినీ సిగిరెట్లకు వ్యతిరేకంగా పోరాడటమేగాకుండా..ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు పోరాటాన్ని సాగించారని చెప్పారు. 1990 తర్వాత కనపడని శత్రువు(ప్రపంచీకరణ)పై కూడా పోరాటం చేయటం సులువైన పని కానప్పటికీ.. ఆ ఉద్యమాల్లోనూ సృజనాత్మకతను ప్రదర్శించారని చెప్పారు. 'మంచి అన్నది మాల అయితే మాల నేనగుదున్'అన్న గురజాడ వ్యాఖ్యల్ని డీవీకే నిజం చేశారన్నారు.

ఆయన దళిత వర్గాలతో కలిసి జీవించారనీ, కులం ఎలా పోతుందనే విషయాన్ని కార్మిక వర్గంలో ఆచరణాత్మక ప్రయోగం చేసిన మహనీయుడు డి.వి. కృష్ణ అని చెప్పారు. ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మతోన్మాదం దేశంలో పెచ్చరిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పాలకులే దాన్ని పెంచి పోషిస్తుందన్నారని చెప్పారు. దేశంలో అసమానతలు, నిరుద్యోగం విశృంఖలంగా పెరుగుతోందని చెప్పారు. సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ దశాబ్దాలుగా కమ్యూనిస్టు ఉద్యమం అతి, మితవాదాలతో కొట్టుమిట్టాడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సరైన ప్రజాపంథా నిర్మాణం కోసం డీవీకే నిరంతరం కృషి చేశారని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక వర్గ ఉద్యమాన్ని నిర్మించటమొక్కటే ఏకైక మార్గమని చెప్పారు. సభలో రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి, రాయల చంద్రశేఖర్, కె. రమ, వి. కృష్ణ, చంద్ర అరుణ, వి. ప్రభాకర్, ఎం. హన్మేశ్, ఎస్ఎఎల్ పద్మ, ఎం. కృష్ణ, కె. సూర్యం, జి. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. సభలో డి.వి. కృష్ణ రాసిన వ్యాసాల సంకలనాన్ని, పాటల సీడీని ఆవిష్కరించారు.

ఉన్నత విద్యామండలి చైర్మెన్‌గా ఆర్ లింబాద్రి

వైస్ చైర్మెన్‌గా ఎస్‌కె మహమూద్ నియామకం

- మూడేండ్లపాటు పదవిలో కొనసాగనున్న వైనం
- ఉత్తర్వులు విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీఎస్‌సీహెచ్ఈ) చైర్మెన్‌గా ప్రొఫెసర్ ఆర్ లింబాద్రిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ జీవోనెంబర్ 42ను సోమవారం విడుదల చేశారు. లింబాద్రి ప్రస్తుతం ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జీ చైర్మెన్‌గా, వైస్ చైర్మెన్-1గా, డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) కన్వీనర్‌గా కొనసాగుతున్న విషయం తెలిసిందే. తుమ్మల పాపిరెడ్డికి 65 ఏండ్లు దాటినా ఉన్నత విద్యామండలి చైర్మెన్‌గా కొనసాగించడంతో హైకోర్టులో ఓయూ జేఏసీ నేత కురువ విజయ్‌కుమార్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో పాపిరెడ్డిని ప్రభుత్వం తొలగించింది. ఆ క్రమంలో 2021, ఆగస్టు 24న లింబాద్రిని ఇన్‌చార్జీ చైర్మెన్‌గా నియమించింది. తాజాగా ఆయన్ను పూర్తిస్థాయి చైర్మెన్‌గా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఆయన ఈ పదవిలో మూడేండ్లపాటు కొనసాగుతారని స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఏర్పడిన తర్వాత 2014, ఆగస్టు 5న తొలిచైర్మెన్‌గా తుమ్మల పాపిరెడ్డిని ప్రభుత్వం నియమించింది. 2021, ఆగస్టు 24 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు. అయితే 2017, ఆగస్టు 3న ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లుగా ఆర్ లింబాద్రి, వి వెంకటరమణను ప్రభుత్వం నియమించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు వైస్‌చైర్మెన్‌గా, దోస్త్ కన్వీనర్‌గా లింబాద్రి కొనసాగారు. ఈనెలలోనే ఆయన ప్రొఫెసర్‌గా ఉద్యోగ విరమణ పొందనున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్‌గా కొనసాగుతారా? లేక కొత్త వారిని నియమిస్తారా? అనే చర్చ విస్తృతంగా కొనసాగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం లింబాద్రినే చైర్మెన్‌గా మళ్లీ నియమించి ఊహాగానాలకు చెక్‌పెట్టింది. ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) బాటనీ ప్రొఫెసర్‌గా ఉద్యోగ విరమణ పొందిన ఎస్‌కె మహమూద్‌ను నియమించింది. ఆయన ఈ పదవిలో మూడేండ్లపాటు కొనసాగుతారు.

ఉన్నత విద్యారంగం బలోపేతానికి కృషి చేస్తా : లింబాద్రి

ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి నూతన చైర్మెన్ లింబాద్రి నవతెలంగాణతో మాట్లాడుతూ చైర్మెన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కె తారక రామారావు, పి సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం దార్శనికత, లక్ష్యానికి అనుగుణంగా విద్యారంగంలో మార్పుల కోసం పనిచేస్తామని అన్నారు.

ఆరేండ్లపాటు ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్‌గా, సుమారు రెండేండ్లపాటు చైర్మెన్‌గా బాధ్యతలను నిర్వహించానని చెప్పారు. తెలంగాణలో ఉన్నత విద్యారంగం బలోపేతానికి మరింత కృషి చేస్తామన్నారు. దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. విశ్వవిద్యాలయాలను, ఉన్నత విద్యాశాఖను సమన్వయం చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంజినీరింగ్, డిగ్రీలో మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామని గుర్తు చేశారు. విద్యార్థుల ఆకాంక్షలు నెరవేరేలా వారికి ఉపాధి అవకాశాలు లభించేలా పలు నిర్ణయాలను తీసుకుంటున్నామని వివరించారు.

సంపాదకీయం

ప్రశ్నించే గొంతుకు... బెదిరింపులు

'ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం. నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం' అని శ్రీశ్రీ చెప్పినట్టు... ఈ ఆధునిక సమాజంలో కూడా బలహీనులపై, ప్రశ్నించే వారిపై ఎటుచూసినా పీడనలు, బంధనాలు, నిర్బంధాలు, చెరసాలలే... వారిపై దేశద్రోహులుగా,

> మహిళా జర్నలిస్టు అయిన తులసి చందుకు వచ్చిన బెదిరింపులను చూడాలి. తప్పుడు వార్తల యుగంలో వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన గౌరీ లంకేష్‌ను మనం కాపాడుకోలేకపోయాం. 'వీ స్టాండ్ విత్ తులసిచంద్' అని సోషల్ మీడియా వేదికగా ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయశక్తులు అండగా నిలుస్తున్నాయి. అయితే ఈ సోషల్ మీడియా స్టేటస్‌ల వరకే కాకుండా... ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు జరిపే పోరాటంలో పౌరసమాజమంతా భాగం కావాలి. ఆమెపై భౌతికదాడులు జరగకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులదైతే... ఆమెకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది.

ఉగ్రవాదులుగా ముద్రలు వేసి, బెయిల్ కూడా రాని 'ఊపా', 'దేశ ద్రోహం' లాంటి కఠిన చట్టాల ద్వారా నిర్బంధించటం చూస్తున్నాం. ఈ నిర్బంధాలను అమలు తీరును చూస్తే ప్రశ్నించే వారికి ఈ ప్రభుత్వాలు ఎంత భయపడుతాయో అర్థం అవుతున్నది. కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను తనదైన విశ్లేషణలతో ఎండగడుతున్న స్వతంత్ర జర్నలిస్టు తులసి చందును కూడా ఈ పాలకులు సహించలేకున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని తన గొంతు విప్పుతున్న ఆమెను చంపేస్తామంటూ హిందూత్వశక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నాయి. పత్రికల్లో రాయలేని భాషతో ఆమెను ట్రోల్ చేయటం అత్యంత దారుణమైన విషయం.

పాలకుల విధానాలపై ప్రశ్నలు లేవనెత్తడం, తప్పిదాలను ఎండగట్టడం, భిన్నాభిప్రాయాలకు చోటివ్వడం మీడియా కీలకమైన బాధ్యత. కానీ, పత్రికా స్వేచ్ఛ, స్వతంత్ర మీడియా పనితీరు రెండూ నేడు తీవ్రమైన దాడులకు గురవుతున్నాయి. అధికారంలో ఉన్నవారికి నచ్చని వార్తా కథనాలు రాసే జర్నలిస్టులు, సంపాదకులపై దేశద్రోహం కేసులు కూడా మోపుతున్నారు. అంతకంటే దారుణమైన అంశం ఏమిటంటే, జర్నలిస్టులపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా) వంటి నిరంకుశ చట్టాన్ని ఉపయోగిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సిద్దిఖి కప్పన్, శ్రీనగర్‌లో ఫహద్ షాలు ఇందుకు ఉదాహరణలు. విదేశాల్లో మన మహిళా ఫొటో జర్నలిస్టుకు అవార్డు వస్తే ఆమె ముస్లిం అనే కారణంలో అక్రమకేసులు పెట్టి ఆమె వెళ్లకుండా నిర్బంధించిన ఘటనలు కూడా ఈ దేశానికి తప్పడం లేదు.



మతోన్మాద మూకలు మీడియా సిబ్బందిపై భౌతిక దాడులకు తెగబడుతుంటే, ప్రభుత్వం ఐటీ, ఈడీలను ఉసికొల్పుతూ వేధిస్తోంది. ఇవన్నీ కూడా మీడియా గొంతు నులిమివేసే దారుణమైన చర్యలే. నేడు మీడియాలో మెజారిటీ భాగం బడా కార్పొరేట్ సంస్థలు లేదా వ్యాపార సంస్థల అధీనంలోనే ఉంది. వీటిలో కొన్ని చాలా దూకుడుగా హిందూత్వకు వంతపాడుతున్నాయి. ప్రధాన స్రవంతిలోని మీడియాలో ఈ ప్రధానమైన మార్పు కార్పొరేట్-హిందూత్వ సంబంధాలను ప్రతిఫలిస్తోంది. ప్రజాస్వామ్య దేశంలో మీడియా పోషించాల్సిన పాత్రను ఇది అపహాస్యం చేయడమే. సక్రమంగా, నిష్పక్షపాతంగా రిపోర్టింగ్ జరపాలనుకునే జర్నలిస్టులు, సంపాదక స్వేచ్ఛను పాటించే మీడియా ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ కథనాలు ప్రసారం చేసినా, ప్రచురించినా ఈ ప్రమాదకర మతోన్మాద పర్యవేక్షకులు బుల్డోజర్లతో ఇండ్ల కూల్చివేత వ్యవహారాన్ని ప్రేరేపించడం ఇందుకు ఒక ఉదాహరణ మాత్రమే. ఒకవైపు ప్రభుత్వ దాడులను చట్టప్రకారం ఎదుర్కోవడం ఒక ఎత్తయితే... పాలకుల భజనపరులు చేసే దాడులు మరో ఎత్తు. దేశద్రోహం ఆరోపణలపై అరెస్టులను లేదా చట్టపరమైన చర్యలను ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు కొన్ని కేసుల్లో కోర్టులు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి. అయితే, ఉపాను ఉపయోగించడం వంటి చర్యల ద్వారా జర్నలిస్టులను వేధించడానికి చట్టాలను దారుణంగా దుర్వినియోగం చేయడాన్ని నిలువరించేందుకు అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రజాస్వామ్యంపై, ప్రజాస్వామ్య హక్కులపై నిరంకుశత్వం జరిపే విస్తృత దాడిలో భాగంగానే తెలంగాణలో మహిళా జర్నలిస్టు అయిన తులసి చందుకు వచ్చిన బెదిరింపులను చూడాలి. తప్పుడు వార్తల యుగంలో వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన గౌరీ లంకేష్‌ను మనం కాపాడుకోలేకపోయాం. 'వీ స్టాండ్ విత్ తులసిచంద్' అని సోషల్ మీడియా వేదికగా ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయశక్తులు అండగా నిలుస్తున్నాయి. అయితే ఈ సోషల్ మీడియా స్టేటస్‌ల వరకే కాకుండా... ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు జరిపే పోరాటంలో పౌరసమాజమంతా భాగం కావాలి. ఆమెపై భౌతికదాడులు జరగకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులదైతే... ఆమెకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది.

డాలర్ పెత్తనం - పర్యవసానాలు

అంతర్జాతీయంగా రిజర్వు కరెన్సీగా డాలర్‌కి ఉన్న హోదాకి, సామ్రాజ్యవాదానికి ఉన్న సంబంధం ఏమిటి? ఈ ప్రశ్నలో రెండు భాగాలు ఉన్నాయి. అమెరికన్ సామ్రాజ్యవాదానికి డాలర్‌కి ఉన్న హోదాకి సంబంధం ఏమిటన్నది మొదటి భాగం అయితే, డాలర్ హోదాకి, మొత్తం సామ్రాజ్యవాద ఆధిపత్య వ్యవస్థకి ఉన్న సంబంధం ఏమిటన్నది రెండో భాగం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సంపదను దాచుకోడానికి డాలర్ ఒక మాధ్యమంగా ఉపయోగపడుతోంది. దానికి కారణం అంతర్జాతీయంగా ఏ దేశంలోనైనా డాలర్‌ను రిజర్వు కరెన్సీగా గుర్తిస్తారు. చరిత్రలో గతంలో ఇటువంటి హోదా బంగారానికి, కొంతవరకు వెండికి చాలా కాలం పాటు ఉండేది. బంగారంతో పోల్చితే స్థిరంగా తమ విలువను నిలబెట్టుకోగలిగిన కొన్ని కరెన్సీలు (అంటే ఆ కరెన్సీలో బంగారం ధర పెరగకుండా స్థిరంగా ఉంటుందన్నమాట) రిజర్వు కరెన్సీ పాత్ర కొంతకాలం పోషించగలిగాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత కూడా బ్రెట్టన్‌వుడ్ వ్యవస్థలో (ఐఎంఎఫ్-ప్రపంచబ్యాంక్ ఆధిపత్యం ఉన్న వ్యవస్థ) ఇదే పరిస్థితి కొంతకాలం కొనసాగింది. అయితే అధికారికంగా ప్రస్తుతం డాలర్ విలువ బంగారంతో పోల్చితే అంత స్థిరంగా లేదు. కాని ప్రపంచంలోని సంపన్నులంతా ఇప్పుడు కూడా బంగారం మీద ఎంత నమ్మకాన్ని ఉంచుతారో, డాలర్ మీద కూడా అదే నమ్మకంతో ఉంటారు.



ప్రభాత్ పట్నాయక్

డాలర్‌తో పోల్చితే తక్కిన దేశాల కరెన్సీల విలువలు (మన రూపాయి ఒక ఉదాహరణ) పడిపోతూవుంటాయి. కాని డాలర్ విలువ ఆ మాదిరిగా పడిపోదు. ఎందువల్ల? డాలర్ విలువ కొద్దిపాటి ఎగుడు దిగుడులకు లోనవుతుంది. కాని మొత్తంగా చూసినప్పుడు పడిపోదు. దానికి కారణం అమెరికాలో వేతనాల స్థాయి పెరగకుండా ఎప్పటికప్పుడు కిందకి తొక్కిపట్టి ఉంచుతారు. ఆ విధంగా ఉంచడానికి కావలసినమేరకు అక్కడ నిరుద్యోగ సైన్యం తగు మోతాదులో ఉండేలా చూస్తారు. అదే విధంగా మన దేశమూ చేస్తుంది కదా? మరి మన రూపాయి విలువ మాత్రం డాలర్‌తో పోల్చితే ఎందుకు పడిపోతోంది? అమెరికా మూడో ప్రపంచదేశాల మీద ఐఎంఎఫ్ షరతుల పేరుతోనో, రాజకీయంగా ఒత్తిడులు తీసుకువచ్చో ఆ దేశాలలో పండించే పంటల ధరలను, ఇతర సహజ వనరుల ధరలను తగ్గించేలా చేస్తుంది. దాని ఫలితంగా డాలర్ విలువ పడిపోకుండా నిలబడుతుంది. కాని ఆ మూడో ప్రపంచదేశాల కరెన్సీల విలువలు డాలర్‌తో పోల్చితే పడిపోతూవుంటాయి.

ఈ విధంగా డాలర్‌ను దాదాపు బంగారంతో సమానంగా ప్రపంచంలోని కుబేరులందరూ పరిగణిస్తున్నప్పుడు అమెరికా ఎప్పటికీ తరగని ఒక బంగారపు గనిమీద ఉన్నట్టేలెక్క. తన కరెన్సీ విలువను తగ్గించకుండానే అమెరికా తన బడ్జెట్ లోటును (డాలర్లను అదనంగా ముద్రించడం ద్వారా) భర్తీ చేసుకోవచ్చు. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. ప్రపంచ సంపదను కేవలం డాలర్లలోనే దాచుకోరు. యూరో, పౌండ్-స్టెర్లింగ్, యెన్ వంటి కరెన్సీలలోనూ దాచుకుంటారు. దానికి కారణం ఆ కరెన్సీల దేశాలు తమ కరెన్సీ విలువ డాలర్‌తో పోల్చితే పడిపోకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటాయి. (అవి కూడా సామ్రాజ్యవాద దేశాలే) మొత్తంగా డాలర్‌ను ఒక ప్రమాణంగా ఆ దేశాలు కూడా పరిగణించడంతో అమెరికా తన లోటు బడ్జెట్‌ను ఏ ఇబ్బందీ లేకుండానే భర్తీ చేసుకునే సదుపాయాన్ని పొందింది.

అయితే, ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది. అసలు అమెరికాలో బడ్జెట్‌లో, అంతర్జాతీయ వాణిజ్యంలో లోటు ఎందుకు ఏర్పడుతుంది? మొత్తం పెట్టుబడిదారీ వ్యవస్థ చరిత్రను పరిశీలిస్తే, ఏ దేశం అయితే పెట్టుబడిదారీ వ్యవస్థకు నాయకత్వ పాత్ర పోషిస్తుందో, ఆ దేశం తక్కిన పెట్టుబడిదారీ దేశాలకు తన దేశ మార్కెట్‌లో ప్రవేశించడానికి అవకాశం కల్పిస్తుంది. ఆ విధంగా వారి లాభాపేక్షకు వీలు కల్పిస్తుంది. అలా వీలు కల్పించడం ద్వారా తన నాయకత్వ పాత్రను నిలుపుకోగలుగుతుంది. అప్పుడు ఆయా దేశాలనుండి పెద్ద ఎత్తున వచ్చిపడే సరుకుల కారణంగా నాయకత్వ స్థానంలో ఉండే దేశానికి వాణిజ్యలోటు ఏర్పడుతుంది. బ్రిటన్ పెట్టుబడిదారీ ప్రపంచానికి నాయకుడుగా ఉన్న కాలంలో యూరప్ ఖండంలోని తక్కిన పెట్టుబడిదారీ దేశాలతోను, అమెరికాతోను నడిపే వాణిజ్యంలో ఎప్పుడూ లోటు ఏర్పడుతూనేవుండేది. ఆ లోటును పూడ్చుకోడానికి బ్రిటన్ తన వలసలలో ఉన్న బంగారం నిల్వలను, విదేశీ మారకపు నిల్వలను కొల్లగొట్టింది. పాలనా వ్యయం పేరుతో రకరకాల రూపాలలో ఆ సంపదను కాజేసింది. దానికి తోడు, వలసదేశాలలో ఉన్న స్థానిక పరిశ్రమలను దెబ్బతీసే విధంగా తన దేశంలోని ఉత్పత్తులను వలసదేశాలలో కుమ్మరించింది. ఇదెంతదాకా పోయిందంటే బ్రిటన్‌కు వాణిజ్యలోటు అంతా భర్తీ అయిపోవడమేగాక, మిగులు కూడా పోగైంది. ఆ మిగులును పెట్టుబడిగా యూరప్‌దేశాలకు, తెల్లవారు ఎక్కడెక్కడ ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటూవచ్చారో, ఆ ప్రాంతాలకు ఎగుమతి చేసింది.


ఇప్పుడు అమెరికా అదే మోతాదులో మూడో ప్రపంచ దేశాలనుండి కొల్లగొట్టడం సాధ్యం కాదు. ఆయా దేశాలలోని స్థానిక పరిశ్రమలను దెబ్బ తీయడమూ అదే మోతాదులో సాధ్యపడదు. అందుచేత పెద్ద స్థాయిలో వాణిజ్యలోటును కొనసాగించి ఆ లోటును భర్తీ చేయడానికి డాలర్లను అదనంగా ముద్రించడం తన వ్యూహంగా అమలు చేస్తోంది. ఈ వ్యూహం విజయవంతంగా అమలు కావాలంటే పెట్టుబడిదారీ ప్రపంచంలో డాలర్ ఆధిపత్యం కొనసాగడం చాలా కీలకం అవుతుంది. అలా అమెరికా ఆధిపత్యం కొనసాగడం మీద అమెరికా లోపల సాగే ఆర్థిక కార్యకలాపాలు

> ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ విధించే షరతుల వలన తన బడ్జెట్ లోటును పెంచడం గాని, కార్పొరేట్లమీద అదనపు పన్నులు విధించడం గాని ఒక పరిమితిని దాటి సాధ్యపడదు. కాని అటువంటి పరిమితులు ఏవీ అమెరికా విషయంలో వర్తించవు. డాలర్ ఆధిపత్యమే దీనికి కారణం. డాలర్ దాదాపు బంగారంతో సమానం అని పరిగణించే పరిస్థితి ఉన్నందున అమెరికా నుండి పెట్టుబడులు ఇతర దేశాలకు పెద్ద ఎత్తున తరలిపోయే ప్రమాదం ఉండదు.

కూడా ఆధారపడివుంటాయి. మామూలుగా ఏ దేశం అయినా తన దేశీయ డిమాండ్‌ను పెంచడానికి ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ఇప్పటి పరిస్థితులలో సాధ్యం కాదు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ విధించే షరతుల వలన తన బడ్జెట్ లోటును పెంచడం గాని, కార్పొరేట్లమీద అదనపు పన్నులు విధించడం

> ఇప్పుడు డాలర్ ఆధిపత్యం సవాలును ఎదుర్కుంటోంది. ఆయా దేశాలు తమ తమ స్వంత కరెన్సీలలోనే ఉభయత్రా అంగీకారంతో వ్యాపారం చేసుకోడానికి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. బ్రిక్స్ దేశాల నడుమ సాగుతున్న వాణిజ్య ఒప్పందాలు అటువంటివే. సంపన్న పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలను ఎదుర్కొంటున్న దేశాలన్నీ ఈ పద్ధతికే మొగ్గు చూపుతున్నాయి. దీని వలన వెంటనే డాలర్ ఆధిపత్యం దెబ్బ తినిపోయే పరిస్థితి లేదు కాని, దాని ఆధిపత్యం బలహీనపడే క్రమం మొదలైందని చెప్పవచ్చు.

గాని ఒక పరిమితిని దాటి సాధ్యపడదు. కాని అటువంటి పరిమితులు ఏవీ అమెరికా విషయంలో వర్తించవు. డాలర్ ఆధిపత్యమే దీనికి కారణం. డాలర్ దాదాపు బంగారంతో సమానం అని పరిగణించే పరిస్థితి ఉన్నందున అమెరికా నుండి పెట్టుబడులు ఇతర దేశాలకు పెద్ద ఎత్తున తరలిపోయే ప్రమాదం ఉండదు. అందుచేత అమెరికా ఎంత వ్యయం చేస్తుందో దానిని బట్టే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచపు ఆర్థిక



కార్యకలాపాలన్నీ సాగుతాయి. దానిని బట్టే ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉపాధి కల్పన ఉంటుంది.

ఒకవేళ డాలర్ అంతర్జాతీయ రిజర్వు కరెన్సీగా లేదు అనుకోండి. అప్పుడు పరిస్థితి ఏవిధంగా ఉంటుంది? తన విదేశీ వాణిజ్య లోటును భర్తీ చేసుకోడానికి అమెరికా డాలర్ విలువను తగ్గించుకోవలసివస్తుంది. అలా తగ్గించుకోవడం వలన ఫలితం రావాలంటే, దేశంలోని కార్మికుల నిజవేతనాలు పెరగకుండా నియంత్రించాలి. అలా నియంత్రించినప్పుడు కార్మికవర్గం ప్రతిఘటించకుండా ఉండాలంటే, వారికి పోటీగా రిజర్వు సైన్యం (అంటే నిరుద్యోగం) బాగా పెరగాలి. ఇంత చేసినా, తక్కిన పెట్టుబడిదారీ దేశాలనుండి వాణిజ్యపోటీని ఎదుర్కొవడం తప్పదు. అంటే, డాలర్ గనుక అంతర్జాతీయ రిజర్వు కరెన్సీగా లేకపోతే అమెరికా పెట్టుబడిదారీ ప్రపంచానికి నాయకత్వ స్థానంలో ఉండటం సాధ్యం కాదు. పైగా తక్కిన సంపన్న పెట్టుబడిదారీ దేశాలతో పీకలు తెగ్గోసుకునే వాణిజ్యపోటీలో దిగబడవలసివచ్చేది. పైగా అమెరికాలో నిరుద్యోగం పెరుగుతున్నకొద్దీ పెట్టుబడిదారీ ప్రపంచంలో కొనుగోలుశక్తి పరిమితం అయిపోయి, ఆర్థిక కార్యకాలపాల స్థాయి అంతకంతకూ తగ్గిపోతూ ఉంటుంది. ప్రభుత్వాలు అటువంటి స్థితిలో జోక్యం చేసుకోడానికి వీలులేకుండా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి విధించిన షరతులు ఎటుదిరిగీ ఉండనేవున్నాయి.

దీనిని బట్టి డాలర్ ఆధిపత్యం కొనసాగడం అనేది కేవలం అమెరికాకే గాక, యావత్తు పెట్టుబడిదారీ ప్రపంచానికీ ప్రయోజనకరంగా ఉంటుంది అనేది స్పష్టం అవుతుంది. అదే సమయంలో ఈ ఆధిపత్యం సామ్రాజ్యవాద పెత్తనాన్ని నిలుపుకోడానికి కూడా తోడ్పడుతుంది.

అమెరికన్ డాలర్ అంతర్జాతీయ రిజర్వు కరెన్సీ మాత్రమే కాదు. అంతర్జాతీయంగా చెలామణీలో ఉన్న కరెన్సీ కూడా. వాస్తవానికి ఆ విధంగా అంతర్జాతీయంగా చెలామణీలో లేకపోతే అది అంతర్జాతీయ రిజర్వు కరెన్సీ స్థానాన్ని పొందగలిగేది కాదు. ఇప్పుడు ఒక దేశం మరొక దేశంతో వ్యాపారం చేయాలంటే డాలర్లు కావాలి.

మూడవ ప్రపంచపు ఉష్ణ మండల ప్రాంతాల్లో లభించే ముడిసరుకుగాని, ఆ దేశాల్లో ఉత్పత్తి అయే సరుకుగాని ప్రపంచ మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు సరిపడా లేకపోతే, అంటే, దానికి కొరత ఏర్పడితే, అప్పుడు దాని ధర పెరుగుతుంది. ఒకానొక దేశంలో ఆ సరుకు మాత్రమే ప్రధాన ఉత్పత్తిగా ఉంటే అటువంటి దేశంలో ఈ ధర పెరిగినందువలన ఏర్పడే ద్రవ్యోల్బణం ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అదే అనేక సరుకులను ఉత్పత్తి చేసే దేశంలో ఈ సరుకు కూడా ఒకటిగా ఉంటే అప్పుడు ఆ దేశంలో ద్రవ్యోల్బణం ప్రభావం సాపేక్షంగా తక్కువగా ఉంటుంది. ముడిసరుకు ఎక్కువగా మూడో ప్రపంచ దేశాలలో ఉత్పత్తి అవుతుంది. సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో దానిని ఉపయోగించి తయారు చేసే సరుకుల విలువ ఎక్కువగా ఉంటుంది. అందుచేత మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అటువంటి ద్రవ్యోల్బణం ఏర్పడే అవకాశం ఉందని భావిస్తే అప్పుడు ద్రవ్య పెట్టుబడి ఆ దేశాలనుండి ముందే బయటకు జారుకుంటుంది. దానివలన నిజంగానే ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. అప్పుడు ఆ దేశపు కరెన్సీ విలువ డాలర్‌తో పోల్చితే తగ్గుతుంది. ఆ తగ్గుదలను అరికట్టడానికి ఆ దేశం మీద పొదుపు చర్యలను షరతుగా విధిస్తారు. ఆ చర్యల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతుంది. నిజవేతనాలు కూడా తగ్గుతాయి.

అప్పుడు ఆ మూడో ప్రపంచ దేశాలలో డిమాండ్ తగ్గుతుంది. తాము ఉత్పత్తి చేసే ముడిసరుకును ఆ దేశాలు అనివార్యంగా సామ్రాజ్యవాద దేశాలకు ఎగుమతి చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ద్రవ్యోల్బణం ఏర్పడింది గనుక ఆ ముడిసరుకు ధర డాలర్‌లలో లెక్కించినప్పుడు అంతకు ముందు ఉన్న రేటుకే సామ్రాజ్యవాద దేశాలకు లభిస్తుంది. డాలర్ గనుక అంతర్జాతీయ కరెన్సీగా లేకపోతే మూడో ప్రపంచదేశాలకు వాణిజ్యంలో డాలర్ల అవసరం ఉండదు. అప్పుడు జరిగే అంతర్జాతీయ వ్యాపారంలో ఆ దేశాలు నష్టపోవు. ఆ విధంగా డాలర్ ఆధిపత్యం సామ్రాజ్యవాద దోపిడీకి పునాదిగా వర్తమాన ప్రపంచంలో ఉపయోగపడుతోంది.

అయితే, ఇప్పుడు డాలర్ ఆధిపత్యం సవాలును ఎదుర్కుంటోంది. ఆయా దేశాలు తమ తమ స్వంత కరెన్సీలలోనే ఉభయత్రా అంగీకారంతో వ్యాపారం చేసుకోడానికి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. బ్రిక్స్ దేశాల నడుమ సాగుతున్న వాణిజ్య ఒప్పందాలు అటువంటివే. సంపన్న పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలను ఎదుర్కొంటున్న దేశాలన్నీ ఈ పద్ధతికే మొగ్గు చూపుతున్నాయి. దీని వలన వెంటనే డాలర్ ఆధిపత్యం దెబ్బ తినిపోయే పరిస్థితి లేదు కాని, దాని ఆధిపత్యం బలహీనపడే క్రమం మొదలైందని చెప్పవచ్చు.

(స్వేచ్ఛానుసరణ)



స్కైవాక్ సరే... సమస్యల పరిష్కారమెప్పుడు?

హైదరాబాద్‌లోని ఉప్పల్ చౌరస్తాలో అత్యద్భుతంగా, ఎంతో విశాలంగా రూ.36.50కోట్ల వ్యయంతో, వెయ్యి టన్నుల స్టీల్‌తో హెచ్ఎండీఏ స్కైవాక్‌ను నిర్మించింది. దేశంలో అతిపొడవైన స్కైవాక్‌లలో ఒకటైన దీనిని మంత్రి కేటీఆర్ నిన్న ప్రారంభించారు. హైదరాబాద్‌లో అత్యంత రద్దీ కూడళ్లలో ఒకటైన ఉప్పల్ చౌరస్తాలో పాద చారులు రోడ్డు దాటడం అంత సులువు కాదు. నలువైపులా నుంచి వచ్చే వాహనాలతో రద్దీ విపరీతంగా ఉంటుంది. ఇక సెలవు రోజులు, పండుగ సీజన్‌లోనైతే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దీంతో చాలామంది నానా అవస్థలు పడతారు. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎక్కడా రోడ్డు దాటే అవసరం లేకుండా 665 మీటర్ల పొడవు, 4 మీటర్ల వర్టికల్ వెడల్పు, ఆరు మీటర్ల ఎత్తులో బస్టాపులు, మెట్రోస్టేషన్‌ను కలుపుతూ ఈ కాలినడక వంతెనను నిర్మించారు. 8చోట్ల లిఫ్ట్‌లు, 4ఎస్కలేటర్స్, 6చోట్ల మెట్ల సౌకర్యాన్ని కల్పించారు. నాగోల్ రోడ్డు, రామంతాపూర్ రోడ్డు, జీహెచ్ఎంసీ థీమ్ పార్క్, జీహెచ్ఎంసీ ఆఫీసు సమీపంలోని వరంగల్ బస్టాప్, ఉప్పల్ పోలీస్‌స్టేషన్, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను ఏర్పాటు చేశారు. ఇది చాలా మంచి విషయం. ప్రభుత్వాన్ని ఈ మేరకు అభినందించాలి.

అయితే ఇక్కడ ప్రధాన సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విశ్లేషకుల అభిప్రాయం. నీళ్ళు, నిధులు, నియామకాలు అందించడమే కర్తవ్యంగా హామీనిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ దాన్ని ఎందుకు అమలు చేయడం లేదు? సచివాలయం నిర్మాణం, బతుకమ్మ చీరల పంపిణీ, యాదాద్రి అభివృద్ధికి నిధులు వెచ్చించడం పట్ల దృష్టి కేంద్రీకరించిన ఆయన రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తున్నది. ఉపాధి లేక యువత తీవ్ర నైరాశ్యంలో ఉంది. ప్రభుత్వ బడుల్లో 16వేల టీచర్ పోస్టులు, విశ్వవిద్యాలయాలలో 10వేలకు పైగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీనిపై సర్కారు స్పందన అంతంత మాత్రంగానే ఉందని చెప్పకతప్పదు. సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ సవాళ్లు పరిమితులున్నాయని గుర్తించడం చాలా అవసరం. వృద్ధిలో చేరికను సాధించడంలో రాష్ట్రం ఇబ్బందులు ఎదుర్కొంటోందనేది వాస్తవం. సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ, తెలంగాణలో ప్రాంతీయ అసమానతలు కొనసాగుతున్నాయి. అభివృద్ధి, ఆర్థికావకాశాలు హైదరాబాద్ పట్టణ ప్రాంతాల్లోనే కేంద్రీకరించబడతాయి. అయితే గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, విద్య ఆరోగ్య సంరక్షణ ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వం సరైన దృష్టి సారించడం లేదు.

దేశంలోని అనేక ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ కూడా కులం, లింగం సామాజిక-ఆర్థిక నేపథ్యాల ఆధారంగా సామాజిక అసమానతలతో పోరాడుతోంది. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు సహా అట్టడుగు వర్గాలు ఇప్పటికీ నాణ్యమైన విద్యా, వైద్యం ఉపాధి అవకాశాలను పొందడంలో అడ్డంకులను ఎదుర్కొంటోంది. సామాజిక అసమానతలను పరిష్కరించడానికి వెనుకబడిన సమూహాలను ఉద్ధరించడంపై దృష్టి సారించే లక్ష్య విధానాలు కార్యక్రమాలు రాష్ట్రంలో అవసరం. తెలంగాణలో వ్యవసాయం ఒక ముఖ్యమైన రంగం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. తక్కువ ఉత్పాదకత, నీటిపారుదల సౌకర్యాల కొరత, మార్కెట్ అస్థిరత వంటివి సమ్మిళిత వృద్ధికి ఆటంకం కలిగిస్తాయి. వ్యవసాయ కష్టాలను పరిష్కరించడానికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఈ వృద్ధిని ప్రోత్సహించడానికి రైతుల సంక్షేమాన్ని నిర్ధారించడం, రుణ ప్రాప్తిని అందించడం, వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం సమర్థవంతమైన మార్కెట్ సంస్కరణలను అమలు చేయడం కీలకం.

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయబడినప్పటికీ, అందించబడిన నైపుణ్యాలు, పరిశ్రమ అవసరాల మధ్య అమరికను నిర్ధారించడం చాలా అవసరం. నైపుణ్యం అసమతుల్యతను పరిష్కరించడం, ఉద్యోగ-ఆధారిత శిక్షణా కార్యక్రమాలను ప్రోత్సహించడం ఉపాధిని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా యువతకు సమ్మిళిత వృద్ధికి అవకాశాలను అందిస్తుంది. విధానాలు, కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వృద్ధిలో సమగ్రతను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బ్యూరోక్రాటిక్ అసమర్థతలకు సంబంధించిన సవాళ్లు, అవినీతి, కొరవడిన పర్యవేక్షణ ఆశించిన ఫలితాలకు ఆటంకం కలిగిస్తాయి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి పాలనా యంత్రాంగాలను బలోపేతం చేయడం, పారదర్శకతను నిర్ధారించడం, జవాబుదారీతనాన్ని పెంపొందించడం ముఖ్యం. ఈ సమస్యలను పరిష్కరించడానికి వివిధ రంగాల్లో నిరంతర ప్రయత్నాలు, విధానపరమైన జోక్యాలు, సమన్వయ చర్యలు అవసరం. ప్రాంతీయ, సామాజిక అసమానతలు, వ్యవసాయ సవాళ్లు, నైపుణ్యాభివృద్ధి, అనధికారికరంగాల్లో సమస్యలు పరిష్కరించడానికి తెలంగాణ ప్రభుత్వం లక్ష్య చర్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- డాక్టర్ ఎం.సురేష్‌బాబు

బధిరుల జీవితాల్లో వెలుగురేఖ 'హెలెన్ కెల్లర్'

నిత్య జీవితం... ఆమెకు సమస్యలతో స్వాగతం పలికినా ఏమాత్రం కుంగిపో కుండా, అధైర్య పడకుండా, అవరోధాలను అధిగమించింది. చీకట్లోనూ వెలుగులు చూడగలిగే ధైర్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. ఆమె చనిపోయేవరకు కూడా వికలాంగులకు చైతన్యపు దారులను వేసింది. ఆమె ఎవరో కాదు అమెరికన్ పౌరురాలు, అమెరికన్ సోషలిస్టు పార్టీ సభ్యురాలు హెలెన్ కెల్లర్. నేడు ఆమె142వ జయంతి. ఈ సందర్భంగా ఆమె చేసిన కృషి నేటితరం వికలాంగులకు పరిచయం చేయాల్సిన అవసరం ఉంది. 1880 జూన్ 27న అమెరికాలోని తుస్కంభియ అనే చిన్న గ్రామంలో హెన్రీ కెల్లర్, కెట్ అడమ్స్ కెల్లర్ దంపతులకు జన్మించింది హెలెన్ కెల్లర్. 19నెలల వయస్సులోనే తీవ్రమైన అనారోగ్యం కారణంగా దృష్టిని, వినికిడి శక్తిని కోల్పోయింది. అలెగ్జాండర్ గ్రహంబెల్ సూచన మేరకు బ్లైండ్ స్కూల్‌లో విద్యార్థిగా చేరి చదవడం నేర్చుకుంది. సలివన్ ఉపాధ్యాయిని కృషి ద్వారా అనేక పదాలను తాకడం, వాసన ద్వారా నేర్చుకోవడం చదవడంతో పాటు రాయడం నేర్చుకుని 1904లో బ్యాచిలర్ డిగ్రీ పట్టాను పొందింది. హెలెన్ కెల్లర్. 1902లోనే "స్టోరీ ఆఫ్ మై లైఫ్" అనే పుస్తకాన్ని ప్రచురించి చరిత్ర సృష్టిం చింది. ఈ పుస్తకం 50భాషల్లో ముద్రించబడింది. ఆమె రాసిన పుస్తకాన్ని లేడీస్‌హోమ్ జర్నల్ అనే పత్రిక సీరియల్‌గా ప్రచురించింది. ఇంపార్టెన్స్ ఆఫ్ మోడరన్ పీపుల్ అనే వ్యాసానికి హార్వర్డ్, స్కాట్లాండ్, బెర్లిన్, జర్మనీ, ఢిల్లీ విశ్వ విద్యాలయాల నుండి గౌరవ డాక్టరేట్లను పొందింది. సలివన్ వివాహం చేసుకున్నప్పటికీ తన భర్త అంగీకారంతో కెల్లర్‌ను వాళ్ళతో పాటు ఉంచుకుని వికలాంగుల సంక్షేమం కోసం ఆమె చేస్తున్న కృషిలో సహాయకారిగా వ్యవహరించింది. చూపు లేకపోయినా, వినికిడి లోపం ఉన్నప్పటికీ ఏమాత్రం భయపడకుండా వికలాంగులను వారికున్నటువంటి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడం కోసం, చైతన్యం చేసేందుకు 39దేశాలు పర్యటించింది.



ఎం. అడివయ్య
9490098713

అమెరికన్ సోషలిస్ట్ పార్టీలో చేరి వికలాంగులు, మహిళలు, బాలలు, కార్మికవర్గ హక్కులు సంక్షేమంపై అనేక పుస్తకాలు, వ్యాసాలు రాసి చైతన్యపరిచేందుకు జీవితాంతం కృషి చేసింది. ఆమె చేసిన ఉపన్యాసాల ద్వారా అనేక మంది స్ఫూర్తిపొందారు. ఆమె రాసిన 12పుస్తకాలు ప్రపంచలో అనేక భాషల్లో ముద్రించబడినవి. వికలాంగులకు సేవ చేయడం కోసం తన వైవాహిక జీవితాన్ని సైతం తిరస్కరించిన గొప్ప యోధురాలు హెలెన్ కెల్లర్. 1924లో అమెరికన్ ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్ సంస్థను స్థాపించి ప్రపంచ దేశాలు పర్యటించి అంధుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను సేకరించింది. మిరాకిల్ కంటిన్యుస్ అనే హాలీవుడ్ సినిమాలో నటించి హెలికాప్టర్ నడపడం, గుర్రంపై స్వారీ చేయడం తనకు రాకపోయినా పట్టుదలతో షూటింగ్ సమయంలో హెలికాప్టర్, గుర్రం నడిపితే వచ్చిన నిధులను ఫౌండేషన్‌లో జమ చేసింది. 1933లో నేషనల్ లైబ్రరీ ఆఫ్ బ్లైండ్ సంస్థకు అధ్యక్షురాలిగా ఎంపికై అనేక పుస్తకాలను బ్రెయిలీ లిపిలో ముద్రించింది. ఆమె రాసిన అనేక పుస్తకాలు అంధులకు, బధిరులకు ఎంతో ఉపయోగపడినవి. సలివాన్‌తో పాటు థామ్సన్, వినయ్ కర్బల్లి అనే నర్సు హెలెన్ కెల్లర్‌కు ఉపాధ్యాయులుగా కొనసాగి, వికలాంగుల



హక్కుల కోసం, మహిళలు, బాలలు, సోషలిజం, కమ్యూనిజం కోసం వ్యాసాలు రాయడానికి సహాయం చేశారు. 1903-1965 వరకు ఆమెరికా అధ్యక్షులుగా ఉన్నవారందరికీ వికలాంగులు, మహిళలు ఎదురొంటున్న సమస్యలపై లేఖలు రాసింది. ఆమె రాసిన ప్రతి లేఖకు అమెరికా అధ్యక్షులు అందరు తిరిగి సమాధానం పంపించారంటే ఆమె చేస్తున్న కృషి పట్ల వారికున్న చిత్తశుద్ధికి నిదర్శనం. చార్లీ చాప్లిన్, గ్రహం బెల్, నెహ్రూ, డేవిడ్సన్, విలియం జేమ్స్ వంటి ప్రభుత్వపు నేతలతో స్నేహం చేసి వికలాంగుల హక్కులు, సంక్షేమం, సోషలిజంపై నిరంతరం వార్తా చర్చలు జరిపేవారు. హెలెన్ కెల్లర్ ఇన్ ఆఫ్ మై స్టోరీ అనే డాక్యుమెంటరీకి 1955లో ఆస్కార్ అవార్డు పొందింది. 1964 సంవత్సరంలో అమెరికా అధ్యక్షుడు జాన్సన్ హెలెన్ కెల్లర్‌ను తమ దేశ ముద్దుబిడ్డగా ప్రకటించి ప్రెసిడెన్షియల్ మోడల్ ఆఫ్ ఫ్రీడమ్ అనే అత్యున్నత పురస్కారాన్ని అందజేశారు. 1961లో వాషింగ్టన్ జరిగిన బహిరంగ సభలో లయన్స్ హ్యూమనేటర్ అనే అవార్డును పొందింది. జీవితాంతం చేసిన కృషికి గుర్తింపుగా అనేక దేశాలు ఆమె పేరుతో విద్యాసంస్థలు ఏర్పాటు చేశాయి. 1988జూన్ 1న ఆమె మరణించారు. అమె చనిపోయేవరకు కూడా నిరంతరం వికలాంగుల సంక్షేమం, హక్కుల కోసం పరితపించారు. 80సంవత్సరాల వయసులోనూ ప్రతిరోజూ సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. తనకు చూపులేకపోయినప్పటికీ మహిళల్లో వికలాంగులు, బాలలు, మానవ హక్కులపై నిరంతరం ఉపన్యాసాలిస్తూ పుస్తకాలు రాశారు

2050 నాటికి ప్రపంచ జనాభాలో ప్రతి నలుగురిలో ఒకరు వినికిడి సమస్యతో బాధపడతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ప్రస్తుతం ప్రతి 18మందిలో ఒకరు వినికిడి సమస్య ఎదుర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా 2050 నాటికి తీవ్రమైన వినికిడి సమస్యలున్న వారి సంఖ్య 2005 కోట్లకు చేరుతుందని ప్రకటించింది. ఇందులో 70కోట్ల మంది తప్పనిసరిగా వినికిడి పరికరాలు వాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రుబెల్లా మెదడువాపుకు వ్యాక్సిన్ వేయడం ద్వారా చిన్న పిల్లల్లో వచ్చే వినికిడి సమస్యను 60శాతం వరకు నివారించవచ్చని అనేక సర్వేలు వెల్లడిస్తున్నవి. కొన్ని రకాల యాంటీ బయాటిక్ మందులు వాడటం ద్వారా కొందరిలో వినికిడి సమస్యకు దారితీస్తుంది. ప్రస్తుతమున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వినికిడి సమస్యను ముందే గుర్తించవచ్చు. వినికిడి లోపం వలన మానసిక సమస్యలు కూడా వస్తున్నవి, వ్యక్తిగత సంబంధాలు దెబ్బతింటున్నవి. చెవుడు వలన వృత్తి పరంగా వ్యక్తిగతంగా పనిచేసే సామర్థ్యం కూడా తగ్గిపోతుంది. వినికిడి లోపం కలిగిన వారు సమాజంలో తీవ్రమైన వివక్షతకు గురవుతున్నారు. 78శాతం పేద దేశాల్లో 10లక్షల మందికి ఒక ఈఎన్‌టీ డాక్టర్ కూడా లేరు. మనదేశంలో 15 నుండి 20శాతం మంది వినికిడి, మాట సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. 50ఏళ్లలోపు వయస్సున్న వారిలో 60శాతం 70ఏళ్లలో పైసున్న వారిలో 75శాతం మంది వినికిడి లోపానికి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేవలం ఐదు వేలమంది మాత్రమే ఆడియాలజిస్టులు మాత్రమే ఉన్నారంటే బధిరులపై కేంద్రం శ్రద్ధను అర్థం చేసుకోవచ్చు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏండ్లు గడుస్తున్నా ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌ని అభివృద్ధి చేయకుండా అమెరికన్ సైన్స్ లాంగ్వేజ్ వినియోగించడం బాధాకరం. దీనికోసం ఉన్న అవకాశాలను వినియోగించుకునేలా కేంద్రం ఆలోచించడం లేదు. ఇది ఎంతమాత్రం సరికాదు. హెల్లెన్ కెల్లర్ చూపిన మార్గంలో బధిరుల హక్కుల సాధనకు వికలాంగులు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అమ్మగా.. వ్యాపారవేత్తగా...



ఎంత పని చేస్తున్నా తరగదు. పిల్లలతో ఎంత గడిపినా తనివి తీరదు. అమ్మగా ఇంత బిజీగా ఉంటూనే అనేక రకాల ఉద్యోగాలు చేస్తూ విజయవంతమవుతున్నారు నేటి మహిళలు. అలాగే మరికొంతమంది వ్యాపారవేత్తలుగానూ రాణిస్తున్నారు. తాము పాటిస్తున్న కొన్ని సింపుల్ చిట్కాలే తమ విజయానికి కారణమంటున్నారు వీరు. అవే ఇంటినీ, వృత్తిని బ్యాలన్స్ చేసుకోవడానికి, తమకంటూ కాస్త సమయం కేటాయించుకోవడానికి దోహద పడుతున్నాయంటున్నారు. ఇంతకీ ఆ చిట్కాలేంటో మనమూ తెలుసుకుందాం...

సాధారణంగా మహిళలు ఇంటి పనులు, పిల్లల బాధ్యతల్లో పడిపోయి తమను తాము నిర్లక్ష్యం చేస్తుంటారు. నిజానికి ఈ అశ్రద్ధే మానసిక ఒత్తిడికి కారణం. ఫలితంగా కెరీర్‌పై పూర్తి దృష్టి పెట్టలేక పోతున్నారని అంటున్నారు నిపుణులు. అందుకే రోజును ప్రారంభించే ముందే తమకు తాము కొంత సమయం కేటాయించుకోవాలంటున్నారు. అంటే తమ అభిరుచులపై దృష్టి పెట్టడం, మనసుకు నచ్చిన పనిచేయడంతో ప్రశాంతతను సొంతం చేసుకోవచ్చు. దాంతో శరీరంలోనూ ఉత్సాహం ఉరకలెత్తుతుంది. ఇదే రోజంతా యాక్టివ్‌గా పనిచేసే శక్తినిస్తుంది. ఇలా సానుకూల దృక్పథంతో రోజు ప్రారంభిస్తే వ్యాపారంలో మనం తీసుకునే నిర్ణయాలూ పాజిటివ్‌గా ఉంటాయని, ఇవే మన ఉత్పాదకతను మెరుగుపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు.

ప్రాధాన్యతలను బట్టి...

వ్యక్తిగతంగానైనా, కెరీర్ పరంగానైనా.. చేసే ప్రతి పని పర్‌ఫెక్ట్‌గా ఉండాలనుకుంటారు చాలామంది. ఉన్న సమయంలోనే అన్ని పనులు పూర్తి చేయాలనుకుంటారు. అయితే ఈ పర్‌ఫెక్షనిజం అన్ని సందర్భాల్లోనూ మేలు చేయకపోవచ్చు. ఎందుకంటే ఇంటి పనులు, పిల్లలు, వ్యాపార బాధ్యతలు పోను.. మనకు మిగిలేది అతి కొద్ది సమయం. ఆ సమయంలోనే మిగతా పనులు పెట్టుకొని ఒత్తిడికి గురయ్యే బదులు.. ప్రాధాన్యతల్ని బట్టి పనుల్ని విభజించుకుంటే మంచిది. అవసరమైన పనుల్నే ముందుగా పూర్తి చేసేయచ్చు.. మిగతావి తర్వాత వీలు చూసుకొని పూర్తిచేసుకోవచ్చు. ఇంటి పనులు, పిల్లల విషయాల్లోనే కాదు.. వ్యాపార నిర్వహణకూ ఇది వర్తిస్తుంది. అలాగే ఇంటి పనుల్లో కుటుంబ సభ్యులు, పిల్లల సహాయం తీసుకోవడం చాలా మంచిది. దీనివల్ల ఒత్తిడీ ఉండదు, పనులూ త్వరగా పూర్తవుతాయి.


పని వేళలు నిర్దేశించుకోవాలి

వ్యాపార నిర్వహణలో ఓ నిర్ణీత పని వేళలంటూ ఉండవు. చాలాసార్లు పని రాక్షసుల్లా ఆఫీసుకే పరిమితవ్వాల్సి రావచ్చు. ఇలా అపరిమిత పనుల వల్ల మానసిక ఒత్తిడికి గురవడమే కాదు.. పనిలో నాణ్యత కూడా కొరవడుతుంది. అందుకే ఉద్యోగంలాగే వ్యాపారానికీ కచ్చితమైన పనివేళల్ని నిర్దేశించుకోవాలంటున్నారు నిపుణులు. అలాగే పనుల ప్రాధాన్యతల్ని బట్టి ఆ రోజు పూర్తి చేయాల్సిన పనులు, మీటింగ్స్, ఇతర పనుల కోసం ఓ ప్రణాళిక వేసుకుంటే.. మధ్యమధ్యలో తడబడాల్సిన అవసరం ఉండదు. అలాగే ఈ సమయంలోనే మనం అనుకున్న లక్ష్యాల్ని పూర్తి చేయగలిగితే సమయం ఆదా అవుతుంది. తద్వారా మనసుకు ప్రశాంతత, శరీరానికి ఉత్సాహం.



ఏకకాలంలో వివిధ పనులా...

కొంతమంది ఇంటి నుంచే వ్యాపారాన్ని నిర్వహిస్తుం టారు. ఇటు ఇంటి పనులు, అటు పిల్లల బాధ్యతను చూసుకుంటూనే మరోవైపు బిజినెస్‌పై దృష్టి పెడుతుంటారు. ఈ మల్టీ టాస్కింగే వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే దీనివల్ల పనిలో ఉత్పాదకత 40 శాతానికి పైగా తగ్గచ్చని ఓ అధ్యయనం రుజువు చేసింది. ఏకకాలంలో వివిధ రకాల పనులు చేయడం వల్ల ఏ పని పైనా పూర్తి దృష్టి పెట్టలేకపోవడమే ఇందుకు కారణం అంటోంది. కాబట్టి వ్యాపారం, ఇంటి పనులు, పిల్లల బాధ్యతలు.. ఇలా దేనికోసం నిర్దేశించుకున్న సమయంలో ఆ పని పైనే దృష్టి పెట్టాలి. అప్పుడే ఆ పనిలో సక్సెస్ కాగలుగుతాం.



కుటుంబంతో సరదాగా...

ఇంటి బాధ్యతలు, వ్యాపార నిర్వహణ.. ఈ రెండింటినీ బ్యాలన్స్ చేసుకోవాలంటే ముందు మనకు మనం సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఇందుకోసం రోజూ కాసేపు పనులన్నీ పక్కన పెట్టి కుటుంబంతో తగిన సమయం గడపాలంటున్నారు నిపుణులు. మీ కెరీర్ పనులు, పిల్లల స్కూల్ దృష్ట్యా.. మూడు పూటలా అందరూ కలిసి తినే అవకాశం ఉండకపోవచ్చు.. కానీ ఏదో ఒక పూట.. మీ పిల్లలతో పాటు తినే వెసులుబాటు చేసుకోవడం ముఖ్యం. అలాగే అప్పుడప్పుడూ వెకేషన్లకూ ప్లాన్ చేసుకోవాలి. ఇలా కుటుంబంతో సమయం గడుపు తున్నప్పుడు సోషల్ మీడియా, మొబైల్ వంటి వాటిని పూర్తిగా పక్కన పెట్టేయాలి. అప్పుడే మీరు మీ పిల్లల్ని, మీ పిల్లలు మిమ్మల్ని మిస్సవకుండా జాగ్రత్తపడచ్చు. తద్వారా మీ అనుబంధమూ పెరుగుతుంది. ఇలా కుటుంబం నుంచి దక్కిన ప్రేమ.. వ్యాపారాభివృద్ధి లోనూ కీలకపాత్ర పోషిస్తుంది. పనిలో ఉత్పాదకతను సైతం పెంచుతుంది.

❄❄

కలుపు మొక్కల నివారణకు...

గార్డెనింగ్ అంటే చాలా మందికి ఇష్టం. ఈ పెంపకంలో ఇబ్బంది పెట్టేవి కలుపు మొక్కలు.. మొక్కలు బాగా పెరగాలంటే వీటిని తీసేయాలి. వీటిని ఎప్పటికప్పుడు తీసెయ్యకపోతే అసలు మొక్కలు త్వరగా పెరగవు. ఆకుకూరల మడి, పూలమొక్కల పక్కన, కుండీల్లో, లాన్‌లో... కలుపు మొక్క కనపడని, పెరగని ప్రదేశం లేదు. మనం ఇష్టపడి పెంచుకుంటున్న మొక్కల కంటే ఇవి చాలా త్వరగా పెరుగుతాయి. దాంతో.. మట్టిలోని న్యూట్రియెంట్స్, నీరూ, సూర్యరశ్మి... అన్నీ ఇవే లాగేసుకుంటాయి. వాటిని గుర్తించి తొలగించడం తప్పనిసరి.. అందుకు చేయాల్సిందేంటంటే...

మామూలు మొక్కలు, కలుపు మొక్కలకీ తేడా చెప్పడం చాలా కష్టం. ఇవి రెండూ చూడడానికి ఒకేలా ఉంటాయి. ఇవి ఎలాంటి పరిస్థితుల్లో అయినా బతకగలవు. మామూలు మొక్కల కంటే త్వరగా పెరుగుతాయి. విత్తనాలు ఎక్కువగా ఉంటాయి. కొన్ని కలుపు మొక్కలకి ముళ్ళూ, చిన్న రెక్కలూ వంటివి ఉంటాయి.

నష్టాలు..

నేల నుండి మామూలు మొక్కలకి కావాల్సినవన్నీ ఖనిజాలు కలుపు మొక్కలు ముందే అందుకుంటాయి. మామూలు మొక్కల్ని పెరగనివ్వకుండా ఇవి వాటికి అడ్డంగా పెరుగుతాయి. కొన్ని మొక్కల్ని తింటాయి కూడా. ఇవి రకరకాల కీటకాలకి ఆధారమౌతాయి. సరైన గాలి తగలకుండా అడ్డుకుంటాయి. మొక్కలకి నీటి సరఫరా సరిగ్గా సాగకుండా చేస్తాయి.

తీసేయడమెలా...?

రోజూ తోట అంతా తిరుగుతూ, జాగ్రత్తగా గమనిస్తూ కలుపు మొక్కల్ని చేత్తో తీసి పారేయడం మంచిది. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా కలుపు మొక్కలు పెరిగిపోతాయి. వీటి కోసం కొన్ని రకాల మందులు వాడొచ్చు. కానీ వాటిల్లో ఉండే కెమికల్స్ వల్ల మనం ఇష్టంగా పెంచుకుంటున్న మొక్కలకి కూడా హాని కలుగుతుంది. భూసారం కూడా తగ్గుతుంది. వాటి బదులు ఇంట్లోనే తయారు చేసుకోగలిగే ద్రావణంతో కలుపు మొక్కల బెడదని తేలిగ్గా వదిలించుకోవచ్చు.

ద్రావణం తయారీ...

మూడు రకాలుగా ద్రావణాన్ని తయారు చేసుకోవచ్చు.

- ఒక పెద్ద బకెట్‌లో ఒక గాలన్ వైట్ వెనిగర్ వేసి, అందులో రెండు టేబుల్ స్పూన్ల లిక్విడ్ డిష్ సోప్ కలపాలి. ఇందులో ఒక కప్పు ఎప్సమ్ సాల్ట్ కూడా కలపాలి. ఈ మూడింటిని బాగా కలిపి జాగ్రత్తగా గరాటుతో ఒక స్ప్రే బాటిల్‌లోకి తీసుకోవాలి.
- ఒక పెద్ద బౌల్‌లో అర కప్పు రాళ్ళ ఉప్పు వేసి, కప్పు గోరువెచ్చని నీటిని పోయాలి. ఉప్పు కరిగే వరకూ కలిపి గరాటు ద్వారా స్ప్రే బాటిల్‌లోకి తీసుకుని ఉపయోగించవచ్చు.
- ఒక స్ప్రే బాటిల్‌లో ఒక కప్పు నీటిని తీసుకోని అందులో ఒకటిన్నర టేబుల్ స్పూన్‌ల లిక్విడ్ డిష్ సోప్ కలపాలి. అందులోనే అర చెక్క నిమ్మ రసం పిండి, బాటిల్‌కి మూత పెట్టేసి బాగా కదిపితే లోపల ఉన్నవన్నీ బాగా కలుస్తాయి.



ఉపయోగించడమెలా..?

ఈ మిశ్రమాలను బాగా ఎండగా ఉన్న రోజుల్లోనే వాడాలి. మబ్బు పట్టి ఉన్నా, వాన వచ్చేట్లున్నా వాడకపోవడమే మంచిది. ఇవి చల్లాక కూడా కనీసం రెండు రోజుల పాటు వాన లేకుండా ఉంటే బాగా పనిచేస్తాయి. ఈ ద్రావణాన్ని కలుపు మొక్కల ఆకుల మీదా, కొమ్మల మీదా మాత్రమే పిచికారీ చేయాలి. మంచి మొక్కల మీద కానీ, మట్టి మీద కానీ ఈ ద్రావణం పడకూడదు. ఇది పిచికారీ చేసిన తర్వాత ఒక వారంలో మొత్తం కలుపు మొక్కలన్నీ పోతాయి. ఇంకా ఏవైనా ఒకటీ రెండూ ఉంటే మళ్ళీ ఇంకొకసారి స్ప్రే చేయాలి. కలుపు మొక్క ఎండిపోయి వేరు కనబడుతుంటే వేరు మీద కూడా స్ప్రే చేయండి. లేదంటే అందులోంచి మళ్ళీ మొక్క వచ్చే అవకాశముంది. మిగిలిన ద్రావణాన్ని ఎండ తగలని చల్లని ప్రదేశంలో ఉంచి మళ్ళీ వాడుకోవచ్చు.

ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాల్సిందే



(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ప్రతి ఒక్కరికీ 125 గజాల స్థలం పట్టా ఇవ్వాలని కోరారు. ఇల్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. గతంలో పట్టా పొందిన పేదవాళ్లకు ఇండ్ల జాగా సరిహద్దులను నిర్ణయించి భూమిని అప్పగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పి.జంగారెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేండ్ల సీఎం కేసీఆర్ పాలనలో పరిగి నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని అన్నారు. పరిగి మండలం రంగాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 18లో తొమ్మిది ఎకరాల 39 గుంటల ప్రభుత్వ భూమిలో పేదలకు 125 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. పరిగి పట్టణంలో నిర్మించిన 180 డబుల్ బెడ్రూం ఇండ్లను వెంటనే పంపిణీ చేయకపోతే, ప్రజా సంఘాలు పంపిణీ చేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులు మల్లు లక్ష్మి, స్కైలాబ్‌బాబు, ఆశయ్య, జగదీష్, కోట రమేష్, యాత్ర కన్వీనర్ ఎ. వెంకటేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.మైపాల్, రామకృష్ణ, బుస చంద్రయ్య, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, శ్రీను, ఎండీ హబీబ్, సత్యయ్య, లక్ష్మి, అనంతమ్మ, సునీత, యాదయ్య, శేఖర్, శీను పాల్గొన్నారు. బస్సు యాత్ర పరిగి నుంచి మహబూబ్‌నగర్ పట్టణం మీదుగా అమరచింతకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర నిర్వహించిన బహిరంగ సభలో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అవుతున్నా పేదలు సొంత ఇల్లు లేక ఇరుకు గదుల్లో.. అద్దె ఇండ్లల్లో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సొంతంగా ఇంటి స్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న మూడు లక్షల సహాయాన్ని ఐదు లక్షలకు పెంచి పేదలందరికీ ఇవ్వాలని కోరారు.

దేశ్‌కీ నేత కేసీఆర్..

(మొదటిపేజీ తరువాయి)

అక్కడికి వెళ్లిన ఆయన వెంట రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా ఉన్నారు. 600 వాహనాలతో కూడిన కాన్వాయ్ (దాదాపు ఆరు కిలోమీటర్ల పొడవు) కేసీఆర్ వెంట ముంబయి రహదారి మీదుగా కొనసాగింది. మహారాష్ట్రలోని ధారాశివ్‌కు చేరుకున్న సీఎంకు స్థానిక నాయకులు, మహిళలు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 'దేశ్ కీ నేత కేసీఆర్' 'దేశ్ కీ నేత కైసే హో-కేసీఆర్ జై సా హో' అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సంబంధిత ఫ్లెక్సీలను వారు ప్రదర్శించారు. అనంతరం అక్కడే మధ్యాహ్న భోజనం చేసిన కేసీఆర్... అక్కడి నుంచి జోరు వానలో సోలాపూర్‌కు చేరుకున్నారు. అక్కడి బీఆర్ఎస్ శ్రేణులు సైతం ఆయనకు ఘన స్వాగతం పలికాయి. స్థానిక సీనియర్ నేత, మాజీ ఎంపీ ధర్మన్న ముండయ్య సాదుల్ ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి కేసీఆర్ వెళ్లారు. సమకాలీన రాజకీయ పరిస్థితులపై వారిరువురూ చర్చించారు. ఆ ప్రాంతంలో స్థిరపడిన తెలంగాణ వాసులను సీఎం పలుకరించారు. అక్కడ ఎక్కువ సంఖ్యలో ఉన్న పద్మశాలీల బాగోగుల గురించి ఆయన వాకబు చేశారు. మరోవైపు సీఎం కేసీఆర్ సోమవారం రాత్రి సోలాపూర్‌లోనే బస చేయనున్నారు. మంగళవారం ఆయన పండరీపురంలోని విట్టల్ రుక్మిణీ దేవస్థానాన్ని సందర్శిస్తారు. అక్కడ పూజాధికాల అనంతరం సర్కోలిలో నిర్వహించే ఓ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి తుల్జా భవాని అమ్మవారి దేవస్థానానికి చేరుకుని పూజలు నిర్వహిస్తారు. అనంతరం నేరుగా హైదరాబాద్‌కు బయలుదేరుతారని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

పాఠ్యపుస్తకాలు, టీచర్లు లేకుండా పాఠాలు ఎలా చదవాలి?

(మొదటిపేజీ తరువాయి)

టి.నాగరాజు అన్నారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కలెక్టరేట్ల ముట్టడి చేపట్టారు. విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు లోపలికెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో పలుచోట్ల తీవ్ర తోపులాట జరిగింది.

హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు మమత, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువేరా, రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, ఇతర నాయకులను అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఆర్.ఎల్ మూర్తితోపాటు మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాథోడ్ సంతోష్, బి.వెంకటేష్, నాయకులను అరెస్టు చేసి శామీర్‌పేట పీఎస్‌కు తరలించారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్ మూర్తి, టి.నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందిస్తామని ప్రకటించినా ఇప్పటికీ రాలేదన్నారు. ఇంటర్ కళాశాలలు, కేజీబీవీలు, గురుకులాలకు ఒక్క పుస్తకమూ పంపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాలు లేకుండా పేద పిల్లలు ఎలా చదువుకోవాలని ప్రశ్నించారు. 24వేల టీచర్ పోస్టులు, 12వేల లెక్చరర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని తెలిపారు.



ఇంజినీరింగ్, మెడికల్ సీట్లకు ఫీజుల రెగ్యులేషన్ ఉందని, పాఠశాల, ఇంటర్ కళాశాలల ఫీజులు నియంత్రణ లేదన్నారు. ఫీజు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రూ.5,177 కోట్ల ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని, ఐదేండ్ల (2019-2023) ఫీజులు విడుదల చేయకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేశారన్నారు. బీసీ వసతి గృహాలకు ఆన్‌లైన్ పద్ధతిలో ప్రవేశాలు జరపడాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించకుంటే చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో ఇంటర్నేషనల్ పాఠశాలలు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ పేర్లతో లక్షల వ్యాపారం చేస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్, అధ్యక్షుడు బి.వెంకటేష్ మాట్లాడుతూ.. కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కెఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన తీశారు. కలెక్టరేట్ వద్ద విద్యార్థులను పోలీసులు లోనికి అనుమతించకపోవడంతో తీవ్ర తోపులాట జరిగింది. కలెక్టర్ బయటకు రావాలని, విద్యార్థులకు సమాధానం చెప్పాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఎంతకూ రాకపోవడంతో గేట్లు దూకి లోపలికి వెళ్లారు. లోపల బైటాయించారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా అనంతరం అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత్ కేశవ్‌కు వినతిపత్రం అందజేశారు. నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ధర్నా చేశారు. జోగులంబ గద్వాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల కలెక్టరేట్లను ముట్టడించారు.

మోడీ విదేశాల్లో గాంధీ స్వదేశంలో గాడ్సే

(మొదటిపేజీ తరువాయి)

సమావేశం ఏర్పాటు చేశారని, కానీ ఎటువంటి ఫలితం ఇవ్వలేదని విమర్శించారు. హింసకు కారణమైన ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌ను తొలగించి, పరిస్థితులను చక్కదిద్దాలని సూచించారు. శాంతి, సాధారణ పరిస్థితులకు మోడీ ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్కడి పరిస్థితులను బీజేపీ మతోన్మాదంగా మార్చేందుకు ప్రయత్నిస్తుం దని విమర్శించారు. హిందూ మైతీలు, క్రిస్టియన్ కుకీల మధ్య ఘర్షణగా మార్చుతుందని దుయ్యబట్టారు. మణిపూర్‌లో బీజేపీ మతోన్మాద ఎత్తుగడలను ఆపాలని, సాధారణ పరిస్థితులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌కు అఖిలపక్షాన్ని పంపాలన్న ప్రతిపక్షాల ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని, అయితే ఇదే బీజేపీ గతంలో జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులపై అఖిలపక్షాన్ని పంపాలని డిమాండ్ చేసిందని తెలిపారు. ఇప్పటికే కార్పొరేట్లు రూ.11 లక్షల కోట్ల రుణాలు రద్దు చేశారని, ఇప్పుడు ఆర్‌బీఐ ఉత్తర్వులతో ప్రజల పొదుపులను దోపిడి చేసేందుకు చట్టబద్ధత కల్పిస్తున్నారని విమర్శించారు. రుణాలు చెల్లించే సామర్థ్యమున్నప్పటికీ, రుణాలు చెల్లించటం లేదని, వారికి అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రాలకు బియ్యం సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వం ఐదు కేజీల బియ్యం ఉచితంగా ఇస్తుందని, కానీ అదే పథకాన్ని రాష్ట్రాలు అమలు చేస్తే అనుమతించటం లేదని విమర్శించారు. రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం పనికిరాదని హితవు పలికారు.

మెరిట్ ప్రకారమే గురుకుల సీట్లు

- డాక్టర్ మల్లయ్య భట్టు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మెరిట్ ప్రకారమే మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల సంస్థలో సీట్లు కేటాయిస్తున్నామనిసంస్థ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు ఒక ప్రకటనలో తెలిపారు. సీటు రానివారు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలనీ, కార్యాలయాలు, పాఠశాలల చుట్టూ తిరగొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. 5, 6, 7, 8వ తరగతులతోపాటు, ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సుల్లో 2023- 24 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ప్రవేశపరీక్షల్లో వచ్చిన మార్కులు / మెరిట్ ప్రాతిపదికన ప్రవేశాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు. మొదటి , రెండో, విడత, మూడవ విడత ప్రవేశాలు ముగిసిన తరువాత ఇంకా ఏమైనా ఖాళీలు ఉంటే ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి సీటు కేటాయించనున్నట్టు తెలిపారు.

ప్రవేశ్ర పరీక్ష రాసినా మెరిట్ రానివారు, ప్రవేశ పరీక్ష రాయలేకపోయిన వారు సీట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్‌లో https://mjptbcwreishms.cgg.gov.in దరఖాస్తు చేసుకునేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

సీటు రానివారు హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలోకానీ, ఆర్‌సీఓ కార్యాలయంలో కానీ.. పాఠశాలల్లో గానీ ఎలాంటి దరఖాస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకున్నవారికే సీట్లు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎవరైనా సీట్లు ఇప్పిస్తామని చెప్పితే వారి మాట నమ్మొద్దనీ, అలా చెప్పిన వారి వివరాలు 040-23120496 ద్వారా తెలియజేయాలని ఆయన కోరారు. సీట్లు ఇప్పిస్తామని తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేసేవారి పై పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుంటామని హెచ్చరించారు.

కోర్టులో పోరాటం కొనసాగిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఈ కేసులో తమకు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగుతుందని, అయితే అది వీధుల్లోకాదు.. కోర్టులో అని మహిళా రెజ్లర్లు తెలిపారు. రెజ్లింగ్ అసోసియేషన్‌లో సంస్కరణలకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రక్రియ ప్రారంభమైంది. అయితే ఈ ప్రకటన చేసిన కొద్ది నిమిషాల వ్యవధిలోనే సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్ కొన్ని రోజులు సోషల్ మీడియా నుంచి విరామం తీసుకున్నట్టు ట్వీట్ చేశారు. మరోవైపు రెజ్లర్లపై లైంగిక వేధింపులు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ డబ్ల్యుఎఫ్ఐ అడ్మినిస్ట్రేషన్ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. నేరం రుజువైతే బ్రిజ్ భూషణ్ సింగ్‌కు మూడేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అయితే అసోం హైకోర్టులో రెజ్లింగ్ ఫెడరేషన్ ఎన్నికలపై ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఏ), క్రీడా మంత్రిత్వ శాఖ, డబ్ల్యూఎఫ్ఐకి వ్యతిరేకంగా అస్సాం రెజ్లింగ్ అసోసియేషన్ (ఎడబ్ల్యుఎ) దాఖలు చేసిన పిటిషన్‌పై అస్సాం హైకోర్టు స్టే విధించింది.

పాదచారుల కోసమే స్కై వాక్‌లు

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలో ఇప్పటి వరకు 2084 మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించామని, కొల్లూరులో 4 వేల మందికి అలాట్ చేసి ఆరుగురితో గృహప్రవేశం చేయించామని తెలిపారు. త్వరలో ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారులకు అందజేస్తామన్నారు. రూ.88 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్‌ను రామంతపూర్ పెద్ద చెరువు నుంచి హబ్సిగూడ వరకు నిర్మించామని పేర్కొన్నారు. అలాగే నారపల్లి నుంచి ఉప్పల్ వరకు నిర్మించే ఫ్లైఓవర్ కోసం జీహెచ్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వం రూ.350 కోట్లతో భూసేకరణ పనులు చేపట్టిందని చెప్పారు. ఉప్పల్-అంబర్‌పేట ఫ్లైఓవర్ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉప్పల్, రామంతపూర్‌లో పేదవారి కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామని, మిగతా 10 డివిజన్లలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దుబాయ్ నుంచి రూ.3,500 కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఫ్రెంచ్ కంపెనీలు ఉప్పల్, ఘట్కేసర్‌లో తమ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయని చెప్పారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను చూసి దేశం మొత్తం కేసీఆర్ లాంటి నాయకుడిని కోరుకుంటుందని అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ చౌరస్తాలో రూ.25 కోట్లతో స్కై వాక్, రూ.10 కోట్లతో నాగోల్ శిల్పారామంలో కన్వెన్షన్ హాల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. రామంతాపూర్ పెద్ద చెరువు నుంచి మూసి వరకు నాలా నిర్మాణం వల్ల 50 కాలనీలు వరద ముంపు నుంచి ఉపశమనం పొందాయని తెలిపారు. రూ.4 కోట్లతో మల్లాపూర్ గ్రేవ్ యార్డ్‌ను నిర్మించి, మల్లాపూర్ చౌరస్తాను ఎలిఫెంట్ చౌరస్తాగా సుందరీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, దమ్మాయిగూడ చైర్మెన్ వసుపతి ప్రణీత గౌడ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, బండారి లక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారును నిలదీయాల్సిన సమయమిదే

- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తెలంగాణ నేతన్నల పక్షాన నిలదీయాలని మహారాష్ట్ర నేత నాయకులకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ సోమవారం ఒక ప్రత్యేక లేఖను విడుదల చేశారు. తొమ్మిదేండ్లుగా తెలంగాణ నేతన్నలను, చేనేత వ్యవస్థను విచ్ఛిన్నం చేసి మరలా ఏ విధంగా మహారాష్ట్రలో అడుగుపెడుతున్నాడో అడగాలని సూచించారు. దశాబ్దాలుగా తెలంగాణ నుంచి దేశవ్యాప్తంగా నేతకార్మికులు వలసపోయిన విషయం కేసీఆర్‌కు తెలిసినా వారిని స్వరాష్ట్రానికి తీసుకురావడానికి స్పష్టమైన విధానాన్ని అవలంభించక పోవడం చారిత్రక తప్పిదమని పేర్కొన్నారు. 2017లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పైలాన్ ప్రారంభించి వలసబోయిన తెలంగాణ నేతన్నలను తిరిగి రప్పిస్తామని చెప్పి ఇప్పటివరకు పదిమంది నేతన్నలకు కూడా పని కల్పించలేదని విమర్శించారు.

దేశంలో వివక్షే లేదు

(మొదటిపేజీ తరువాయి)

మానవతావాద విలువలు లేనప్పుడు ప్రజాస్వామ్యం ఎక్కడుంటుందని ఎదురు ప్రశ్న వేశారు. మోడీ ఇచ్చిన జవాబు దేశంలోని బీజేపీ నేతలు, కార్యకర్తలకు మహదానందాన్ని కలిగించింది. ప్రశ్న అడిగిన పాత్రికేయురాలు పాకిస్తానీ అంటూ వారు ఎదురు దాడికి దిగారు. అయితే సిద్ధికీ భారత సంతతికి చెందిన అమెరికన్. కేవలం ముస్లిం పేరు ఉండడంతో ఆమెను హిందూత్వవాదులు సామాజిక మాధ్యమాల్లో ఆడిపోసుకుంటున్నారు. దీంతో ఆమె బ్లూ జెర్సీలు ధరించి, భారత క్రికెట్ జట్టుకు మద్దతు ప్రకటిస్తున్న తన ఫొటోలను, తండ్రి ఫొటోలను పోస్ట్ చేశారు. ఆ సంగతి అలా ఉంచితే మోడీ జవాబు విని పాత్రికేయులందరూ ఆశ్చర్యానికి లోనయ్యారట. ఎందుకంటే భారత్‌లో మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో ముస్లింలు తరచుగా వివక్షకు, అణచివేతకు గురవుతున్న వాస్తవాన్ని వారందరూ కథనాలుగా అందిస్తూనే ఉన్నారు మరి. అంతర్జాతీయ వేదికపై సైతం ఆయన ఎంతో తేలికగా వాస్తవాన్ని కప్పిపుచ్చటం వారిని విస్మయానికి గురిచేసింది..

మాటలు నీటి మూటలే

2014 నుంచి మోడీ, ఆయన ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే విన్యాసాలే చేస్తున్నారు. వాస్తవాలను నిర్భయంగా బయటపెట్టే మాధ్యమాల నోరు కట్టేస్తున్నారు. తద్వారా నిజమేమిటో తెలియనీయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు. అయితే నిజం నిప్పు లాంటిది. ఎప్పటికైనా బయటపడక మానదు. మోడీ పాలన విచ్ఛిన్నకర రాజకీయాలకు పెట్టింది పేరు. తిరోగమన చట్టాలు, విధానాలతో దేశం వెనకడుగు వేసేలా చేశారు. సమాజంలో ముస్లింలకు సమాన స్థాయిని కల్పించాల్సింది పోయి వారిని రెండో తరగతి పౌరులుగా మార్చారు. ఏ మతం వారైనా ప్రభుత్వ పథకాల ఫలాలు అందరికీ అందుతాయంటూ మోడీ చెబుతున్న మాటలు నీటి మూటలే. హజ్ సబ్సిడీని నిలిపివేయడం, మైనారిటీ విద్యార్థులకు అందిస్తున్న మౌలానా ఆజాద్ జాతీయ స్కాలర్‌షిప్పులు ఆపేయడం వంటి ఉదంతాలు ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి.

మతాంతర వివాహాలపై చట్టాలు

మోడీ ప్రభుత్వం ముస్లింల విషయంలో వివక్ష ప్రదర్శిస్తోందన్న వాస్తవాన్ని అనేక ఉదాహరణలు నిరూపిస్తున్నాయి. 2019లో తీసుకొచ్చిన తలాక్ చట్టం ముస్లిం మహిళల పాలిట శాపంగా మారింది. ఇదిలావుంటే హిందూ మహిళలను 'లవ్ జిహాద్' పేరుతో ఇస్లాం మతంలోకి మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ గగ్గోలు పెడుతున్నాయి. అయితే 'లవ్ జిహాద్' ఉదంతాలపై బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాల వద్ద నిర్దిష్ట సమాచారమేదీ లేదు. ఆ పదానికి నిర్వచనమూ లేదు. కానీ 2022 సంవత్సరాంతానికి 11 రాష్ట్రాలు మతాంతర వివాహాలకు వ్యతిరేకంగా ఏదో ఒక రూపంలో చట్టాలు చేశాయి. 'ది కేరళ స్టోరీ' వంటి చిత్రాలు ఈ కుట్ర సిద్ధాంతానికి ఆజ్యం పోశాయి. ఏదో ఒక రోజు దేశంలో హిందువుల సంఖ్యను ముస్లింలు దాటిపోతారని, అప్పుడు భారత్ ముస్లిం దేశం అవుతుందని దుష్ప్రచారం మొదలుపెట్టారు. ఇలాంటి చిత్రాలకు ప్రధాని మోడీ స్వయంగా ఆమోదం తెలిపారు.

ముస్లింల ప్రయోజనాలకు విఘాతమే

పౌరసత్వ సవరణ చట్టం ముస్లింలకు వ్యతిరేకంగా ఉద్దేశించింది కాదని మోడీ ప్రభుత్వం చెబుతోంది. పొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఇబ్బందులు పడుతున్న ముస్లింలకు సాయం చేసేందుకే ఈ చట్టాన్ని రూపొందించామని అంటోంది. అయితే శ్రీలంకలోని తమిళులు, రోహింగ్యాలు, మయన్మార్‌లోని కచిన్‌లకు ఈ చట్టం ఎందుకు వర్తించదన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇక జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి హోదా కల్పించే ఆర్టికల్ 370ని మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. ఇది జమ్మూకాశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తి పైన, ముస్లింల పైన దాడి చేయడం మాత్రమే కాదు, కాశ్మీర్ ప్రజల భూమి, రాజకీయాలు, జీవితాలపై కూడా దాడి చేయడమే. రాష్ట్ర జనాభా కోసం ఉద్దేశించిన ఉద్యోగాలను స్థానికేతరులు అందిపుచ్చుకునే అవకాశాన్ని ఈ చర్య కల్పిస్తోంది. కేంద్రం నిర్ణయం ప్రకారం జమ్మూకాశ్మీర్‌లో ఇతరులు ఆస్తులు కొనుగోలు చేసుకోవచ్చు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో నివసిస్తున్న ముస్లింల ప్రయోజనాలకు ఇది విఘాతం కలిగిస్తుందని వేరే చెప్పాల్సిన అవసరం లేదు.

విద్వేష ప్రసంగాలు–దాడులు

2021 డిసెంబర్‌లో హిందూ మత పెద్దలు హరిద్వార్‌లో సమావేశమయ్యారు. ధర్మ సంసద్ పేరిట మూడు రోజుల పాటు జరిగిన సమావేశంలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. లైంగిక దాడులకు తెగబడతామని కూడా హెచ్చరికలు చేశారు. వీరిలో ఎక్కువ మందికి బీజేపీతో, సంఘ పరివార్‌తో సంబంధాలు ఉన్నాయని తేలింది. వీరందరూ ఇప్పుడు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూనే ఉన్నారు. గత సంవత్సరం అక్టోబర్‌లో బీజేపీ ఎంపీ పర్వేష్ వర్మ వీహెచ్‌పీ ర్యాలీలో ప్రసంగిస్తూ ముస్లింలను ఆర్థికంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ముస్లింల నివాసాలు, దుకాణాలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇలాంటి ఘటనలు ముస్లింలలో భయాన్ని నింపి అభద్రతాభావాన్ని పెంచుతున్నాయి. ముస్లింలు ఏ చిన్న నేరం చేసినా బుల్‌డోజర్లను పంపి వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్న ఉదంతాలు కోకొల్లలు. చట్టం ముందు నిలబెట్టడానికి ముందే వారిని శిక్షిస్తున్నారు. అస్సాంలో మదర్సాలపై దాడులు పెరిగాయి. ఉత్తరాఖండ్‌లో ప్రభుత్వం కొత్తగా ముస్లిం ప్రార్థనా మందిరాలను లక్ష్యంగా చేసుకుంటోంది. కేవలం మూడు నెలల కాలంలోనే 300 'అక్రమ' ప్రార్థనా స్థలాలను కూల్చేశానని నిస్సిగ్గుగా చెప్పుకుంటోంది.

దేశ ప్రధానా? హిందూ రాజా?

అయోధ్యలో రామమందిర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మోడీ ఓ మత నాయకుడిగా ప్రవర్తించారు. తాను వివిధ మతాలు, జాతులకు నేతృత్వం వహించే వ్యక్తిననే విషయాన్ని విస్మరించారు. మసీదును కూల్చిన చోటే మందిర నిర్మాణానికి భూమిపూజ చేశారు. గత నెలలో నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన సమయంలో కూడా మతపరమైన, బ్రాహ్మణ సంప్రదాయక పద్ధతులు పాటించారు. ఏదో లాంఛనంగా సర్వమత ప్రార్థనలు జరిపి మమ అనిపించారు. ప్రజాస్వామ్యం తమ డీఎన్‌ఏలోనే ఉన్నదని, ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి వంటిదని అంతర్జాతీయ వేదికలపై గొప్పలు చెప్పుకునే మోడీ తాను దేశంలోని 140 కోట్ల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నానన్న వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. మరోవైపు స్వదేశంలో ఈ విశ్వ గురువు హిందూ ఆధిపత్య రాజకీయాలు నడుపుతున్నారు.

చికెన్ ధరలు
హైదరాబాద్
వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 138
రిటైల్ (లైవ్)	రూ. 160
స్కిన్‌తో	రూ. 232
స్కిన్‌లెస్	రూ. 264



తెలంగాణలో ఐదు విప్లవాలు సాధించాం

ధాన్యం ఉత్పత్తిలో నెంబర్‌వన్


- సిరిసిల్లలో 370ఎకరాల్లో మెగా అక్వాహబ్ : పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్
- రాష్ట్రంలో రూ.3,500కోట్ల పెట్టుబడులు : లులూ గ్రూప్ చైర్మెన్ యూసఫ్ అలీ
- ఒప్పంద పత్రాలు మార్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం, లులూగ్రూప్



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం హరిత, శ్వేత, నీలి, గులాబీ, పసుపు విప్లవాల్లో విజయం సాధించిందని పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. తలసరి ఆదాయం రెట్టింపైందని అన్నారు. అబుదాబికి చెందిన లులూ గ్రూప్ హైదరాబాద్ బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హెూటల్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం, లులూ గ్రూప్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ వరిసాగులో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నామని వెల్లడించారు.హరిత విప్లవంలో భాగంగా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిందన్నారు. 68లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.5కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతున్నదని, తెలంగాణ పత్తి దేశంలోనే నాణ్యమైందని చెప్పారు. నీటిపారుదల రంగంలో వచ్చిన మార్పుల కారణంగా 46వేల చెరువులు, కుంటలు, భారీ ప్రాజెక్టుల్లో చేపల పంపెకం పెరిగిందని తెలిపారు. రాజన్నసిరిసిల్ల జిల్లాల్లో 370 ఎకరాల్లో ఆక్వా హబ్‌ను ఏర్పాటు చేయనున్నామని, దీంతో నీలి విప్లవంలోనూ విజయం సాధించామని తెలిపారు. గొర్రెల పెంపకం, ప్రభుత్వం అందిస్తున్న మేకలు, గొర్రెల పంపిణీ పథకంతో మాంసం ఉత్పత్తి పెరిగిందని, ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేసే దశకు చేరుకున్నామని, దీంతో పింక్ విప్లవం సాధించామని చెప్పారు. విజయడెయిరీ ద్వారా పాల ఉత్పత్తి 380శాతం పెరిగిందని, ప్రభుత్వ, ప్రయివేటు, కో–ఆపరేటివ్ డెయిరీల ద్వారా పాల ఉత్పత్తి 5లక్షల లీటర్లకు పెరిగిందన్నారు.300ఎకరాల్లో మెగా డెయిరీ నిర్మించనున్నామని, దీంతో శ్వేత విప్లవం సాధించామని తెలిపారు. ఐదేండ్లలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఆయిల్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నామని, దీంతో పసుపుపచ్చ విప్లవాన్ని కూడా సాధించామని వివరించారు. 10 వేల ఎకరాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ రకంగా తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నదని అన్నారు. లులూ సంస్థ పెట్టుబడులతో టూరిజం పెరుగుతుందని భావిస్తున్నామన్నారు. ఆ సంస్థ చైర్మెన్ యూసుఫ్ అలీ మాట్లాడుతూ తెలంగాణలో ఐదేండ్లల్లో రూ.3,500కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటించారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఇతర ఆహార పదార్థాల ప్రాసెసింగ్, ఎగుమతులకు సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభించనున్నట్టు తెలిపారు.రూ.300కోట్లతో మంజీరామాల్‌లో లులూ గ్రూప్ షాపింగ్‌మాల్, హైపర్‌మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామని, దీనికి సంబంధించిన పనులు 80శాతం పూర్తయ్యాయని, ఆగష్టులో ప్రారంభించే అవకాశముందన్నారు. దీనిలో ఐదు సినిమా హాళ్లు, 1400మంది సామర్థ్యంతో కూడిన మల్టీక్యూసెన్ రెస్టారెంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీంతో రెండు వేల మంది ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రూ.రెండు వేల కోట్లతో హైదరాబాద్ శివారుప్రాంతాల్లో మినీమాల్స్, వెయ్యి కోట్లతో నగరాల్లో మాల్స్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులను ప్రపంచంలోని ఇతర దేశాలు, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో రూ.150కోట్లతో లాజిస్టిక్ హబ్‌ను సైతం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. బియ్యం ప్రాసెసింగ్, చేపలు, మాంసం ఉత్పత్తుల ప్రాసెసింగ్, ఎగుమతికి సంబంధించిన యూనిట్లను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అథర్‌సిన్హా, పరిశ్రమల శాఖ ఎండీ వెంకట నరసింహారెడ్డి, అదనపు కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, లులూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశ్రఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికే...



(మొదటిపేజీ తరువాయి)

మాయమాటలతో ముఖ్యమంత్రి కావాలని కేసీఆర్ అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ తెలంగాణ బిడ్డలు కోరుకున్నది మాత్రం ఇంకా నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, యువత ఏం కోరుకుంటున్నారనేది పరిశీలించాం.. తెలంగాణ బిడ్డలు ఆత్మగౌరవం కోల్పోయారని పొంగులేటి వెల్లడించారు.

జూలై 2న ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు పొంగులేటి స్పష్టం చేశారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేతలను ఆహ్వానించినట్టు తెలిపారు.

మూడోసారి పరిపాలించే నైతిక హక్కు లేదు: జూపల్లి

బీఆర్ఎస్ మూడోసారి పరిపాలించే నైతిక హక్కు కోల్పోయిందని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కేసీఆర్‌వి అన్ని బోగస్ మాటలు అని మండిపడ్డారు. ఆయన పరిపాలన చూశాక ప్రజలకు అంతా అర్థమైందని చెప్పుకొచ్చారు. సోనియా రుణం తీర్చుకునేందుకు తెలంగాణ ప్రజలకు అవకాశం వచ్చిందనీ, ఇది అందరి బాధ్యత అని గుర్తుచేశారు. కేసీఆర్ మాటలు నమ్మొద్దని కోరారు. రెండు చేతులు జోడించి నమస్కారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవాలని ప్రజలకు జూపల్లి విజ్ఞప్తి చేశారు.

తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో ప్రజాస్వామ్యం పాతాళానికి పోయిందనీ, అవినీతి ఆకాశానికి అంటిందని విమర్శించారు. నూటికి నూరు శాతం ప్రజలను మోసం చేసే దుర్మార్గ పాలన కేసీఆర్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికే కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు.

సోనియా రుణం తీర్చుకోక పోతే దేవుడు కూడా క్షమించడని వ్యాఖ్యానించారు. వచ్చే నెల 14 లేదా 16వ తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరిగే సభలో కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు జూపల్లి స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌లోకి ఈటల, రాజ్‌గోపాల్ రెడ్డి?

బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తోపాటు, కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి, తుల ఉమ, ఏనుగు రవీందర్‌రెడ్డి ఆగస్టు మొదటివారంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు సమాచారం. వారి చేరికపై ఇప్పటికే ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఢిల్లీకి 'బండి'

(మొదటిపేజీ తరువాయి)

బండినీ హస్తినకు రావాలని కబురు పంపింది. దీంతో హుటాహుటిన తన కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుని సోమవారమే ఆయన ఢిల్లీకి వెళ్లారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు అధ్యక్ష పదవి మార్పు ఉండకపోయినప్పటికీ ...ఈట ల స్ట్రోక్‌తో బండికి గట్టి క్లాస్‌పీకే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నది. జేపీ నడ్డా, అమిత్‌షా, పలువురు సీనియర్ నేతలు, మంత్రులతో బండి సమావేశమయ్యే అవకాశముందని తెలిసింది. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వరుస సమావేశాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరిం చుకున్నాయి. వాటి వెనుక ఇంకేమైనా మర్మం ఉందా? అన్న ధర్మ సందే హమూ వ్యక్తమవుతున్నది. కర్నాటకలో చావుదెబ్బతిన్న తర్వాత కాషాయ పార్టీకి తెలంగాణలో ఏదీ కలిసి రావడం లేదు. లిక్కర్ స్కామ్‌తో బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టాలని చూసి సైలెంట్ అయిపోయింది. కవితను అరెస్టు చేయకపోవడం వెనుక బీఆర్ఎస్–బీజేపీ మధ్య చీకటి ఒప్పందం ఉందన్న ప్రచారంతో కమలం పార్టీ ప్రతిష్ట మరింత మసకబారింది. మరోవైపు సొంతపార్టీలోని నేతలే ఒకరిపై ఒకరు వివాదాస్పద కామెంట్లు చేసుకోవడం, రాష్ట్ర నాయకత్వం మార్పు వంటి అంశాలు పార్టీకి చేటు చేశాయి. ఆధిపత్య పోరుతో పార్టీ గ్రూపులుగా చీలిపోయింది. కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లు ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తుండటంతో ఇక్కడ 'రాజూ నేనే..మంత్రీ నేనే' అన్నట్టుగా బండి వ్యవహరిస్తున్నారనే విమర్శలు బాహాటంగానే వెల్లువెత్తుతున్నాయి.

ఆయన ఒంటెత్తు పోకడపై సీనియర్లు గుర్రుగా ఉన్నారు. అధిష్టానమూ ఆయన కు అతి స్వేచ్ఛ ఇవ్వడమూ గ్రూపుల పోరుకు దారితీసిందనే ప్రచారముంది. ఈ పరిణామాల నేప థ్యంలోనే పార్టీ తీరుపై ఆగ్రహంతో ఉన్న రాజగోపాల్ రెడ్డి, ఈటలను బుజ్జగించేందుకు బీజేపీ నానా పాట్లు పడుతున్నది. తన అనుమా నాలను నివృత్తి చేయాలని అధిష్టానాన్ని ఈటల గట్టిగా అడిగినట్టు తెలిసింది.బీఆర్ఎస్‌లో నెంబర్ టూగా ఉండి బీజేపీలో చేరిన తనను 'అసమర్థుడు' గా చిత్రీకరించే ప్రచారానికి బండి గ్రూపు పూనుకున్నదని ఫిర్యాదు చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో ఢిల్లీకి రావాలని బండికి అధిష్టానం కబురు పంపిందని తెలిసింది. నిలువునా చీలిన పార్టీని గాడిలో పెట్టేందుకు జాతీయ నాయకత్వం ఇప్పుడు తలలు పట్టుకుంటున్నది. ఎన్నికల వేళ కలిసి కట్టుగా పనిచేయాలనీ, వివాదాస్పద వ్యాఖ్యలు చే యొద్దని ఈటల, రాజగోపాల్‌రెడ్డికి హితబోధ చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. అదే సమయంలో బండినీ ఢిల్లీకి పిలిపించింది. తన తీరు మార్చు కుని నేతలను కలుపుకుపోవాలని హెచ్చరించే అవకాశముంది. ఇదే సమయంలో మరోమారు ఈటలకు కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు మళ్లీ జోరందుకున్నాయి.

గురునానక్, శ్రీనిధిలో సిబ్బందికి అన్యాయం చేయొద్దు

ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రికి టీపీటీఎల్‌ఎఫ్ వినతి



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

గురునానక్, శ్రీనిధి ప్రయివేటు విశ్వవిద్యాల యాల్లో పనిచేస్తున్న సిబ్బందికి అన్యాయం జరగ కుండా చూడాలని తెలంగాణ ప్రయివేటు టీచర్లు, లెక్చరర్ల ఫెడరేషన్ (టీపీటీఎల్‌ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రిని సోమవారం ఆ సంఘం కన్వీనర్ ఎ విజయ్‌కుమార్, నాయకులు సిద్దార్థ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. అనుమతి లేకుండానే గురునానక్, శ్రీనిధి విద్యాసంస్థలు ప్రవేశాలు చేపట్టిన నేపథ్యంలో సిబ్బందిని తీసేయ కుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బోధించడానికి లెక్చరర్లు, ప్రొఫెసర్లను నియ మించాయని తెలిపారు. వారి ఉద్యోగాలను తీసేసే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే సెలవు లిచ్చారని తెలిపారు. మరికొంత మందికి సగం జీతమే ఇస్తున్నారని వివరించారు. చాలా మంది లెక్చరర్లు, ప్రొఫెసర్ల జీవితాలు ఆగమయ్యే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గురునానక్, శ్రీనిధి విద్యాసంస్థలు తప్పుడు పద్ధతుల్లో వ్యవహరించి ఉన్నత విద్యాశాఖను, విద్యార్థులను మోసం చేశాయని విమర్శించారు. కాబట్టి ఆ యాజమాన్యాలే సిబ్బందికి బాధ్యత వహించాలని తెలిపారు. వారికి అన్యాయం చేస్తే అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల ప్రయోజనాల కోసమే బిల్లుల ఆమోదం

- కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లుపై ఆలస్యంగా రాష్ట్ర ప్రభుత్వ వివరణ
- యూజీసీ, ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి రాష్ట్రపతికి సిఫారసు : వీసీల కాన్ఫరెన్స్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
- ఓయూ, కేయూ, జేఎన్టీయూ సహా ఐదుగురు ఉపకులపతుల గైర్హాజరు
- రాజ్‌భవన్‌లో డిజిటల్ లైబ్రరీ ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించడం, వెనక్కి పంపడం, తిరస్కరిండం చేశానని వర్సిటీల చాన్సలర్, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో విశ్వవిద్యాలయాల ఉప కులపతుల (వీసీ) కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. రాజ్‌భవన్‌లో డిజిటల్ లైబ్రరీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కామన్ యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లుపై వివరణను రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగానని చెప్పారు. ఏడాది ఆలస్యంగా ప్రభుత్వం వివరణఇచ్చిందన్నారు. యూజీసీ నిబంధనలు, ఇతర రాష్ట్రాల్లో నియామకాల ప్రక్రియ ఎలా ఉందనే దానిపై నిపుణులు, విద్యావేత్తలతో అధ్యయనం చేసి రాష్ట్రపతికి ఆ బిల్లును సిఫారసు చేశానని వివరించారు. ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును కూడా ప్రభుత్వానికి తిప్పి పంపానని అన్నారు. అయితే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను తాను సందర్శించి అక్కడ మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశాననీ, అయినా స్పందన లేదన్నారు. ప్రభుత్వంతో కొన్ని ఇబ్బందులున్నాయని అన్నారు. విశ్వవిద్యా లయాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు బాధాకరమన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్యల ఘటన కలచివేసిందని చెప్పారు. విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి పరివర్తన తేవాలని కోరారు. విద్యార్థులు విజ్ఞానం ఆకలితో ఉన్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా విద్యనందించాలని సూచించారు. విశ్వవిద్యాల యాల్లో ఎన్ఈపీ–2020ని అమలు చేయాలన్నారు. ప్రపంచ స్థాయిలో కాకున్నా జాతీయ స్థాయిలోనూ వర్సిటీల ర్యాంకులు పడిపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. మౌలిక వసతులు ముఖ్యంగా అమ్మాయిల మరుగుదొడ్లు, తరగతి గదుల సదుపాయాలపై దృష్టి సారించాలని కోరారు. స్వచ్ఛ భారత్ తరహాలో స్వచ్ఛ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దాలని, హరిత వర్సిటీలుగా మార్చాలని సూచించారు. ప్రాథమిక విద్యపై ముఖ్యంగా ఉన్నత విద్యపై దృష్టికేంద్రీకరించాలని చెప్పారు. ప్రాక్టికల్ ఎడ్యుకేషన్ అందించాలన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు పొందే వారిగా కాకుండా ఇచ్చే వారిలాగా తయారు చేయాలని అన్నారు. కెరీర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్లు, కాంపిటీటివ్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేందుకు శిక్షణ ఇవ్వాలని చెప్పారు. జీ–20 సదస్సుపై అవగాహన కలిగించాలని సూచించారు.

అల్యూమ్ని సమావేశాలను నిర్వహించాలన్నారు. పరిశోధనలు, ఆవిష్కర ణలపై దృష్టిసారించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యంపై హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని వివరించారు. 70 శాతం మంది ఎనీమియాతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఆర్ చాలెంజ్‌పై అవగాహన కల్పించాలని అన్నా రు. గవర్నర్ కార్యదర్శి సురేంద్ర మోహన్, యూజీసీ జాయి ంట్ సెక్రెటరీ అవిచల్ కపూర్, వీసీలు బి కరుణాకర్‌రెడ్డి, టి కిషన్‌రావు, ఎం విజ్జులత, వి రవీందర్‌రెడ్డి, బి నీరజ ప్రభా కర్, ఎస్ కవితా దర్యానీరావు, సిహెచ్ గోపాల్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రాథోడ్, కె సీతారామారావుతోపాటు రిజిస్ట్రార్లు లక్ష్మీనారాయణ, ఎం వెంకట రమణ, ఎం వరప్రసాద్ పాల్గొన్నారు. కాన్ఫరెన్స్‌లో ఓయూ, కేయూ, జేఎన్టీయూ, ఎస్‌యూ, టీయూ వీసీలు పాల్గొనకపోవడం గమనార్హం.

వచ్చే ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, కొమ్రంభీమ్, అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడి మోస్తరు వానలు పడే సూచనలు కనిపిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాబోయే 48 గంటల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. అదే సమయంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశముంది. సోమవారం రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 330 ప్రాంతాల్లో వర్షం పడింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అత్యధికంగా 4.95 సెంటీమీటర్ల వర్షం కురిసింది. 45 ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది.

షెడ్యూల్ ఎంప్లాయిూమెంట్స్‌లో పరిధిలోకి ఆహారశుద్ధి పరిశ్రమ, ఫుడ్‌పార్కులు

- ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేసిన కార్మిక శాఖ

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

కనీస వేతనాల చట్టం –1948 ప్రకారం షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ పరిధిలోకి ఆహార శుద్ధి పరిశ్రమలు, ఫుడ్ పార్కులను కార్మిక శాఖ తీసుకొచ్చింది. దీనికి సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసింది. షెడ్యూల్ ఎంప్లాయిూమెంట్స్‌లో 73 ఉన్న సంగతి తెలిసిందే. కనీస వేతనాల చట్టంలోని సెక్షన్ 27 ప్రకారం ప్రస్తుతం ఆహార శుద్ధి పరిశ్రమలు, ఫుడ్ పరిశ్రమను 74 వది చేర్చుతున్నట్టు పేర్కొంది. దీనిపై ఎవరికైనా అభ్యంతరాలుంటే 3 నెలల్లోగా హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో గల అంజయ్య భవన్‌లో కార్మిక శాఖ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని కోరింది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఐ.రాణి కుముదిని ఒక ప్రకటన విడుదల చేసింది.

పోలీస్ షూటింగ్ ఛాంపియన్ విజేతలకు డీజీపీ అభినందనలు

నవతెలంగాణ–ప్రత్యేక ప్రతినిధి

గచ్చిబౌలిలో నిర్వహించిన రాష్ట్ర పోలీసు షూటింగ్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న పోలీసు అధికారులను డీజీపీ అంజనీ కుమార్ అభినందించారు. సోమవారం డీజీపీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో విజేతలకు శాలువా కప్పి, షీల్డ్‌లను, పతకాలను డీజీపీ అందజేశారు. 2023–24 సంవత్సరానికి గానూ గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్ర పోలీసు షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఇన్‌స్పెక్టర్లు మొదలుకొని కానిస్టేబుళ్లవరకు 8 మంది అధికారులు వివిధ రేంజ్‌ల ఫైరింగ్‌లలో బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించారు.

పతకాలు సాధించిన అధికారులలో ప్రసన్న కుమార్, శంకర్, సైదులు, రాజ్‌కుమార్, శ్రావణి, మాధవి, శ్రీనివాస్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో అత్యంత ప్రతిభను కనబర్చి ఈ అధికారులు పోలీసు శాఖ పేరును నిలబెట్టారని అన్నారు. ఏకాగ్రత, పట్టుదలను పెంపొందించటంలో షూటింగ్ క్రీడ ఎంత గానో దోహదపడుతుందనీ, వీరు త్వరలో జాతీయ స్థాయిలో జరిగే ఆలిం డియా పోలీసు, షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొని బంగారు పతకాలను సాధిస్తారని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐపీఎస్ అధికారులు సంజయ్ కుమార్ జైన్, అభిలాష బిస్త్, మహేశ్ భగవత్, కమలాసన్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

26,226 మంది విద్యార్థులకు 1.1 లక్షల నోటు పుస్తకాల పంపిణీ

- 17వ ఏటా సీఎస్ఆర్ కింద పై ఇంటర్నేషనల్ సేవా కార్యక్రమం



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

సామాజిక సేవా కార్యక్ర మం(సీఎస్ఆర్) కింద ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ పై ఇంటర్నేషనల్ ప్రతి ఏటా సామాజిక సేవా కార్య క్రమాలను కొనసాగిస్తున్నది. ఇందులో భాగంగా తెలంగాణ, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో 26,226 మంది విద్యార్థులకు 1.1 లక్షల నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నది. ఈ నెల 22, 23 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపక ఎండీ రాజ్ కుమార్ పై, ఎఫ్‌డీ మీనా ఆర్ పై, సేల్స్ డైరెక్టర్ రాహుల్‌ఆర్ పై, డైరెక్టర్లు గురుప్రసాద్ పై, ఉత్తమ్ కుమార్ పై, పుష్ప పై, ఎస్. జయశ్రీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 4000 మంది విద్యార్థులకు 20 వేల నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో 20 స్కూళ్లకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రాజ్‌కుమార్ పై మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా తుంకూర్, మైసూ ర్, ఉడిపి, మంగళూరు, కేరళలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలి పారు. ప్రస్తుతం హైదరాబాద్ విద్యార్థులకు సేవలందిస్తున్నామని చెప్పారు.

రైతుబంధు కింద తొలిరోజు రూ.642.52 కోట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతుబంధు నిధుల విడుదలలో భాగంగా తొలి రోజైన సోమవారం 22,55,081 మంది రైతుల ఖాతాల్లో రూ.642.52 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం కేసీఆర్ చెప్పిన ప్రకారం...రైతు బంధు నిధుల జమ ప్రారంభమైందని తెలిపారు. ఎకరాల వారీగా ప్రతి రోజు రైతుల ఖాతాలలో నిధులను జమ చేస్తామని వివరించారు. సీఎం కేసీఆర్ కు, ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావుకు సింగిరెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సూచనల పాటించాలని ఆయన రైతులును కోరారు.

విద్యాశాఖలో స్వచ్ఛంద సంస్థల ప్రమేయం సరికాదు : ఎస్టీయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యాశాఖలో స్వచ్ఛంద సంస్థల ప్రమేయం సరైంది కాదని ఎస్టీయూటీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి సదానందంగౌడ్, ఎం పర్వత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లో అమలౌతున్న తొలిమెట్టు తనిఖీల్లో భాగంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను భాగస్వాములుగా చేయడం విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఏ ప్రభుత్వ శాఖలో లేని నూతన ఒరవడిని విద్యాశాఖలో ప్రవేశపెట్టడం అత్యుత్సాహం చూపడమే అవుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సేవలను పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థులకు అవసరమైన సామగ్రిని సమకూర్చడంలో వినియోగించుకోవాలే తప్ప అకడమిక్ వ్యవహారాల్లో వారి పెత్తనం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పాఠశాలల్లో జరిగే వినూత్న కార్యక్రమాల పట్ల కనీస అవగాహన లేని వ్యక్తులను తనిఖీల్లో భాగం చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. విద్యార్థుల కు బోధించడం ఉపాధ్యాయులకు కొత్తేం కాదని వారిపై పెత్తనం చెలాయిస్తే చూస్తూ ఊరుకోబో మని వారు హెచ్చరించారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ విడుదలచేసి న ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలకు వెనుకాడబోమని తెలిపారు.

మణిపూర్‌పై సీనియర్ మంత్రులతో మోడీ భేటీ



న్యూఢిల్లీ : మణిపూర్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిపై సోమవారం నాడు సీనియర్ మంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియంశాఖ మంత్రి హరదీప్ సింగ్ పురీ, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు. సోమవారం ఉదయం ప్రారంభమైన ఈ సమావేశం సుమారు రెండు గంటల సేపు జరిగింది. అమెరికా, ఈజిప్ట దేశాల పర్యటనను ముగించుకుని వచ్చిన తరువాత తాపీగా ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి విదేశాల్లో ఉన్న సమయంలో అమిత్ షా నిర్వహించిన అఖిలపక్ష సమావేశం ఎలాంటి ఫలితమూ ఇవ్వలేదు. మణిపూర్‌లో మే 3 నుంచి ఇప్పటికీ కొనసాగుతున్న హింసాకాండలో జరిగిన నష్టం గురించి ఈ సమావేశంలో చర్చించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నారు. మణిపూర్ ప్రభుత్వం అభ్యర్థిస్తున్న ఆర్థిక ప్యాకేజీపై కూడా సోమవారం సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. మణిపూర్‌లో పరిస్థితిపై చర్చించేందుకు ఆదివారం సాయంత్రం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో బీరేన్‌సింగ్ మాట్లాడుతూ నూతన శాంతి ప్రక్రియను ప్రారంభిస్తానచెప్పారు. ఇటీవల జరిగిన అఖిలపక్ష సమావేశంలో హింసాకాండను నివారించడంలో విఫలమైనందుకు ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌ను ఆ పదవి నుంచి తప్పించాలని ప్రతిపక్ష నాయకులు ప్రధానంగా డిమాండ్ చేశారు. మణిపూర్ హింసాకాండాలో ఇప్పటి వరకూ 131 మందికి పైగా మరణించగా, అనేక వందల మంది గాయపడ్డారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇళ్లు, దుకాణాలకు నిప్పు పెట్టారు.

లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో డ్రయినేజీ నీటి తొలగింపు

- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బొల్లారం డివిజన్ పరిధిలోని లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో డ్రయినేజీ సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించింది. 'డ్రయినేజీ ఇక్కట్లు.. తొలిగేదెన్నడో..'? అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. అల్వాల్ సర్కిల్ శానిటరీ సిబ్బంది వచ్చి రోడ్డుపై పారుతున్న మురుగు నీరు పరిశీలించారు. ఎయిర్ టెక్ మిషన్ సహాయంతో మ్యాన్ హాల్‌లో చెత్తా చెదారం తొలగించి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. అయితే ఈ రోడ్డుపై డ్రయినేజీ నీరు చేరకుండా సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



గృహ తారా కాలనీలో జలమండలి అధికారుల పర్యటన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని కౌకూరులోని గృహ తారా కాలనీలో సోమవారం జలమండలి అధికారులు పర్యటించారు. కాలనీలో డ్రయినేజీ సమస్య తీవ్రంగా ఉంది. ఔట్‌ఫ్లో సదుపాయం సరిగా లేకపోవడంతో డ్రయినేజీ నీరు పొంగి పొర్లుతోంది. వర్షాకాలం వచ్చిందంటే డ్రయినేజీ సమస్యలు అన్నీ.. ఇన్నీ కావు. తక్షణమే సమస్యను పరిష్కరించాలన్న ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావు ఆదేశాలతో కాలనీలో పర్యటించినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ నాగేందర్‌కుమార్, జనరల్ మేనేజర్ సునీల్, డిప్యూటీ జనరల్ మేనేజర్ భాస్కర్, జీహెచ్ఎంసీ డీఈ మహేష్, జలమండలి మేనేజర్ మల్లికార్జున్, కాలనీవాసులు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయాలి

- ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక డిమాండ్

నవతెలంగాణ-మల్కాజిగిరి/నేరేడ్‌మెట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గడిచిన తొమ్మిదేండ్లలో ప్రజల కోసం ప్రకటించిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక డిమాండ్ చేసింది. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముస్త్యాల కృపాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.



అన్ని అర్హతలు ఉండి కూడా దరఖాస్తు చేసుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అతి కొద్ది మందికి మాత్రమే ఈ పథకాలు పొందే అవకాశం లభించిందన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. ప్రతి దళిత కుటుంబానికీ దళితబంధు వర్తింపజేయాలనీ, దరఖాస్తు చేసుకున్న ప్రతి దళిత కుటుంబానికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలనీ, అర్హతలు ఉండి దరఖాస్తు చేసుకోని వారికి మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని డిమండ్ చేశారు. ఈ ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు బంగారు నర్సింగరావు, గుంటి లక్ష్మణ్, మంగ, తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ వాసులకు ఒక్క 'డబుల్' ఇల్లయినా ఇచ్చారా..?



నవతెలంగాణ-జవహర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం గడిచిన తొమ్మిదేండ్లలో జవహర్‌నగర్ నివాసులకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లయినా ఇచ్చారా అన్ని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ప్రశ్నించారు. జవహర్‌నగర్ మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇక్కడే నివాసం ఉంటున్న స్థానికులకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ జవహర్‌నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో 'పేదోడిగూడు.. తీరనీగోడు' పేరుతో అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడి ప్రజల ఓట్లతో గెలిచిన మంత్రి మల్లారెడ్డి ఓట్లు వేసిన ప్రజలకే డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించకుంటే మంత్రి కార్యక్రమలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం 2015లో 30 ఎకరాల స్థలం కేటాయిస్తే అందులో 20 ఎకరాల్లో 2,241 డబుల్ బెడరూంలు నిర్మించారని మరో పదెకరాల స్థలం ఖాళీగా ఉందన్నారు. ఆరు వేలకు పైచిలుకు మంది మీసేవాలో దరఖాస్తు పెట్టుకున్నారనీ అర్హులైన వారందరికీ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ డంకా మోగించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే అర్హులైన వారందరికీ ఇండ్లు ఇస్తామని హామీనిచ్చారు. ప్రభుత్వ భూములను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో వేలాది ఎకరాల ప్రభుత్వ స్థలాలను బీఆర్ఎస్ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ఇక్కడి ప్రజల అవసరాల కోసం ఎన్నో స్థలాలు కేటాయించినా వాటిని అమలు చేయడంలో ఇక్కడి పాలకవర్గం పూర్తిగా విఫలమైందన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో పోలీస్ స్టేషన్, విద్యుత్ సబ్ స్టేషన్, ఆర్టీసీ డిపోలకు కేటాయించిన స్థలాలే తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిందేమీ లేదన్నారు. రోడ్లు, డ్రయినేజీలు ఏ ప్రభుత్వాలైనా వేస్తాయనీ, ప్రజలకు ఉపయోగపడే డిగ్రీ కాలేజీ, 100 పడకల ఆస్పత్రి, గ్రంథాలయం, క్రీడా మైదానాలను ఎందుకు పట్టించుకోవడం లేదని మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి గోగుల సరిత వెంకటేశ్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాహుల్ యాదవ్, సుశాంత్ గౌడ్, కొత్తకొండ వేణు, వినయ్, సదానంద్, మహిళా నాయకులు లత, రేసులక్ష్మి, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్ మైలురాయి వంటిది : రాచకొండ సీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రమోషన్ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదనీ, ముఖ్యంగా పోలీసులు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తూ ఇటీవల ఏసీపీలుగా పదోన్నతులు పొందిన అధికారులు సోమవారం నెరెడ్‌మెట్‌లోని కమిషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా సీపీని కలిశారు. ఈ సందర్భంగా వారిని సీపీ అభినందించారు. పోలీసుశాఖలో పనిచేస్తూ ఏండ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా వారు చేసిన కృషికి ఈ పదోన్నతులు గొప్ప గుర్తింపు అన్నారు. మరింత బాధ్యతావంతంగా విధులు నిర్వర్తిస్తూ పోలీసుశాఖ ప్రతిష్టను మరింత పెంచాలన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు లక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, జానకిరెడ్డి, నవీన్, నవీన్‌రెడ్డి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- బషీరాబాద్ ఏసీపీ రామలింగరాజు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని బషీరాబాద్ ఏసీపీ రామలింగరాజు సూచించారు. సోమవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అల్వాల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. అంతకు ముందుగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ రామ లింగరాజు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి శాయశక్తులా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మాదకద్రవ్యాలను వ్యతిరేకించాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు, గంజాయి, కొకైన్ వంటివి తీసుకుంటున్నా, ఎవరైనా విక్రయిస్తున్నట్టు చూసినా వెంటనే 100 నెంబర్‌కు డయల్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగ నిరోధంపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ స్వాతి, సీహెచ్ఓ రాము, ఎక్సైజ్ ఎస్సై యూసుఫ్, అల్వాల్ ఎస్ఐ సురేష్, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సంధ్యారాణి, బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం రమాదేవి, డాక్టర్ అంకయ్య, రామరాజు, యాదగిరి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఊరేగింపులో కుమారస్వామి..

నవతెలంగాణ-సిటీబ్యూరో

లోయర్ ట్యాంక్ బండ్‌లోని జగదీష్ ఆలయం వద్ద కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మెన్ వకుళా భరణం, గౌరవ అతిథిగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమార స్వామి పాల్గొన్నారు.





మంత్రి కేటీఆర్‌ను కలిసిన మర్రి రాజశేఖర్ రెడ్డి

- కంటోన్మెంట్‌పై చర్చ
- మర్రికి కేటీఆర్ పలు సూచనలు, సలహాలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల పురపాల కశాఖ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్‌కి సంబంధించిన పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.



సీఎం కేసీఆర్‌ను కలిసిన క్రిశాంక్

నవతెలంగాణ-కంటోన్మెంట్

నేడు తన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ ప్రగతి భవన్‌లో సోమవారం సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కంటోన్మెంట్ బోర్డు మూడో వార్డు సభ్యుడు ప్రభాకర్ చనిపోవటం వల్ల ఎలాంటి సంబురాలు చేసుకోవడం లేదని విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు. తన అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులపై మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంఆ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ పునర్నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు. నవతెలంగాణ-కాప్రా

శివారెడ్డి నగర్ సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని అభినందించిన కేఎం. ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని శివారెడ్డి నగర్‌లో సంక్షేమ సంఘం కార్యవర్గం రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం. ప్రతాప్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. శివారెడ్డి నగర్ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శివారెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో శివ రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు విట్టల్ , ప్రధాన కార్యదర్శి గోవింద్ ,సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ముఖ్య సలహాదారులు రామచందర్ , నరసింహులు ,హనుమంతరావు, పాల్గొన్నారు.

మానసిక పరిస్థితి సరిగ్గా లేని మహిళ అదృశ్యం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



మతిస్థిమితం సరిగ్గా లేని మహిళ అదృశ్యమైన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ప్లాట్ నెంబర్ 2-1-23/169 ఇందిరా నగర్, శంషిగుడాలో నివాసం ఉండే మహిళ టీ.పెంటమ్మ వయసు 45, ఎత్తు 5 అడుగులు, తెలుపు రంగులో ఉంటుంది. భర్త గోపాల్ ఉద్యోగం పని మీద ఉదయం బయటికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చేసరికి భార్య ఇంట్లో లేకపోవడంతో, చుట్టుపక్కల వారిని విచారించగా, ఎలాంటి సమాచారం తెలియకపోవడంతో, శనివారం నుండి కనబడట లేదని మానసిక పరిస్థితి సరిగ్గా లేదని భర్త గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కలెక్టరేట్ల ముట్టడి ఉద్రిక్తం

- పలువురు విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టు
- ముషీరాబాద్, శామీర్‌పేట పీఎస్‌లకు తరలింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం హైదరాబాద్ జిల్లా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం చేపట్టారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించగా.. తీవ్ర తోపులాట జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి, కేంద్రకమిటీ సభ్యురాలు మమత, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువేరా, రాష్ట్ర కమిటీ సభ్యురాలు రమ్య, ఉపాధ్యక్షులు ప్రశాంత్, స్టాలిన్, శ్రీమాన్, సునీల్, సాయి, జిల్లా నాయకులు కవిత, వేమన, సాయి, శ్రీరామ్, అజయ్, చత్రపతి, రాజశేఖర్‌లను అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఆర్.ఎల్ మూర్తితో పాటు మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాథోడ్ సంతోష్, బి.వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కిరణ్, అరుణ్, జిల్లా నాయకులు ప్రసాద్, శ్రీను, శ్రీశైలం, నరసింహ, పవన్, ప్రసాద్, తదితరులను అరెస్టు చేసి శామీర్‌పేట పీఎస్‌కు తరలించారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి మాట్లాడుతూ నగర పరిధిలో ఇంటర్నేషనల్ పాఠశాలలు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశాలు కౌన్సెలింగ్ పూర్తికాకుండానే లక్షల



డోనేషన్లు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యలు పరిష్కారించాలని లేకంటే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్, అధ్యక్షుడు బి.వెంకటేష్ మాట్లాడు తూ మేడ్చల్ జిల్లాలోని ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, విద్యాశాఖ పట్టించుకోకపోవడం దారుణ మన్నారు. జిల్లా వ్యాప్తంగా గుర్తింపు లేకుండా ప్రయివేట్ విద్యాసంస్థలు కొనసాగుతున్నా చర్యలు తీసుకునేవారు లేరన్నారు. పెండింగ్ ఫీజులు, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలో 15 మండలాలకు .. మండలానికో ఎంఈవో ఉండాలని కానీ ముగ్గురు మాత్రమే ఉండడం సిగ్గుచేట న్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవని, సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు మంచి సౌకర్యాలు అందించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

భూములు కబ్జాలకు గురికాకుండా కాపాడండి...



- సీపీఐ మండల కార్యదర్శి ఈ .ఉమా మహేష్
- జిల్లా కలెక్టరేట్‌లో సీపీఐ నేతల ఫిర్యాదు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజుల రామారం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను భూ బకాసుర చేతిలో కబ్జాలకు గురికాకుండా కాపాడాలని కుత్బుల్లా పూర్ మండల సీపీఐ కార్యదర్శి ఈ. ఉమా మహేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో సోమవారం సీపీఐ నాయకులతో కలిసి భూ పరిపాలన అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల పురపాలక ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శి అరవింద్ కుమార్ ప్రభుత్వ అధికారులు గుర్తించిన 2,500 అక్రమ నిర్మాణాలను తొలగించమని ఆదేశాలు, తూ తూమంత్రమై, నిజమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్కడ కేవలం భూమి కబ్జా మాత్రమే అవట్లేదని ప్రజల శాంతి భద్రతల సమస్య కూడా అవుతుందని కబ్జాదారుల పై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేసారు. అధికారులు ప్రభుత్వ భూములను ఎందుకు కాపాడలేక పోతున్నారో అర్థం అవట్లేదని కాపాడక పోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు వి. హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆకుబత్తిని ప్రవీణ్, మండల నాయకులు వంగాల శ్రీనివాస్, ప్రభాకర్, పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇస్తారా, ఆక్రమించాలా..

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్



బాలానగర్ మండలంలోని ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో బాలానగర్ మండల తహసీల్దార్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేరేదెప్పుడు అని ఆవేదన వ్యక్తం చేశారు. 7 సం.ల నుండి రేపు ఇస్తాం అంటూనే కాలాన్ని దాటేస్తున్నారు అని అన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వడంలో జాప్యం చేస్తే ఊరుకునేది లేదని డబుల్ బెడ్ రూంలను ఆక్రమిస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ కులాల అందరికీ రూ. 1లక్ష స్కీం అందించాలని అన్నారు. సొంత ఇంటి స్థలం ఉన్న వాళ్లకు రూ.3లక్ష లు కాకుండా రూ.5లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలని అన్నారు. లేకుంటే అర్హులైన పేద ప్రజలను ఐక్యం చేసి పోరాటం చేస్తాం అని హెచ్చరించారు. అనంతరం బాలానగర్ మండల డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ గారికి పంపిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు జి సుగుణ మండల సహాయ కార్యదర్శి రజియా బేగం, సుల్తానా బేగం ప్రసాద్ ,వెంకటయ్య, రాజయ్య, షాజహాన్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ, బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గ పరిధిలోని వివిధ బస్తీల ప్రజలు సోమవారం శంభీపూర్‌లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.



నవతెలంగాణ-దుండిగల్

మరో వార్డ్ కార్యాలయం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-కూకట్‌పల్లి



మూసాపేట్ డివిజన్‌లో మరో వార్డ్ కార్యాలయం ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ మమతకు వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్పొరేటర్ మహేందర్, వార్డు పరిపాలన కార్యాలయం మోతి నగర్‌లో ఏర్పాటు చేయడం వల్ల మూసాపేట్, మారుతీ నగర్, ముష్కిపేట్, జనతా నగర్, వడ్డెర బస్తీ, ఇందిరానగర్, అంబేద్కర్ నగర్ జిల్లా బస్తీ, బాబు జగ్జీవన్ రామ్ బస్తీ, నివసించే వారికి దూరమై సమస్యలు తెలిపేందుకు ఇబ్బంది పడుతున్నరన్నారు. మూసాపేట గ్రామ పరిధిలో ఉన్న నాయకులు, ప్రజలు ఏకాభిప్రాయంతో ముస్కిపేట్‌లో అందుబాటులో ఉన్న వార్డ్ కార్యాలయంలో, మరో వార్డ్ కార్యాలయం ఏర్పాటు చేసి, ఈ ప్రాంత వాసులకు ఇక్కడి నుండే పరిపాలన సౌలభ్యం అందుబాటులో ఉండే విధంగా చూడాలనీ వినతి పత్రం అందజేయడం జరిగింది. మూసాపేట్, ముస్కిపేట్‌లో కూడా మరొక వార్డ్ పరిపాలన వ్యవస్థ నిర్మించే విధంగా చూడాలనీ కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ మమతకి వినతి పత్రం అందజేసిన మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్ కోడిచెర్ల.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే కేపి వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సోమవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని వొక్షిత్ హిల్ వ్యూ కాలనీలో రూ.64 లక్షలు, షిర్డీ హిల్స్ కాలనీలో రూ.84 లక్షలతో నూతనంగా చేపడుతున్న భూగర్భ డ్రయినేజీ నిర్మా ణ పనులను ముఖ్య అతిథిగా పాల్గొని ఆయా కాలనీవాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమా న్ని మరిచి సొంత లాభాలకే పాలించారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మంత్రి కేటీఆర్ చొరవతో ప్రతి ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నామన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీల అసోసియేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలి



- మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోపరుచుకోవాలని చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులోని రైతు బజార్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపల్ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడు తున్న ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాని రూపొందించారని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి,మున్సిపాలిటీ 23వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కౌడే శ్రీశైలం, ఆర్పీలు బాలమణి, అనిత, మేడ్చల్ మున్సిపల్ పుర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ



హైదర్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధి నిజాంపేట్ రోడ్డు లోని సంఘమిత్ర స్కూల్ వద్ద చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ అధికారులతో, కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ యూజీడీ, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదన్నారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామన్నారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కాలనీలో, బస్తీలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను కానీ, కార్పొరేటర్ కార్యాలయాన్ని కానీ సంప్రదించా లని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే నా ధ్యేయం : మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

"సుభాష్ నగర్ 130 డివిజన్" అభివృద్ధి నా ప్రధాన ధ్యేయమని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్‌లోని "మార్నింగ్ వాక్ "లో భాగంగా వెంకటాద్రి నగర్, సూర్య నగర్, ఎస్‌వి.కోపరేటివ్ సొసైటీలలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న మిగతా పనులను స్థానికులతో కలిసి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమాలల్లో ముందుకు దూసుకెళ్తుంది అన్నారు. డివిజనలో ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్య పరిష్కారమయ్యే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ నాయకులు, స్థానిక కాలనీ నాయకులు, మహిళలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకులకు మొక్కలు అందజేసిన కమిషనర్

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక పరిధి 8వ వార్డు సాయి పూజ కాలనీలో మైనార్టీల కబరస్థాన్, ఈదుగాలో మొక్కలు నాటేందుకు హరితహారం మొక్కలు కావాలని దుండిగల్ పురపాలక కమిషనర్ సత్యనారాయణ రావుకు సోమవారం ఈదుగా ప్రెసిడెంట్ మహమ్మద్ అక్బర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. స్పందించిన కమిషనర్ పరిశీలన చేసి వెంటనే సంబంధిత అధికారులకు హరితహారం 50మొక్కలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో సంబంధిత అధికారులు మొక్కలను ఏర్పాటు చేయగా వెంటనే ఈదుగాలో కాంపౌం డ్ వాల్ పక్కన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్. మహమ్మద్ అక్బర్ మాట్లాడుతూ. మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేయగానే వెంటనే పరిశీలించి మొక్కలు ఏర్పాట్లు చేసినందుకు మా ముస్లింల తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కబురస్థాన్‌లో హరితహారం మొక్కలు నాటితే భవిష్యత్తులో పర్యావహరానికి పరిరక్షణకు ఎంతో ఉపయోగపడి కాలుష్యాన్ని దూరం చేయగలుగుతామని. వర్షాకాలంలో మొక్కలు నాటితే రాబోయే రోజుల్లో వృక్షాలు గా అవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హఫీజ్ ఖాన్, ఎండి సైఫ్, ఎండి రషీద్, మహమ్మద్ మహ మ్మద్ నవాజ్, ఎండి మినూ పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డిని సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డిని తన పుట్టిన రోజు సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిశారు. నిజాంపేట్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు వర్ద నాగేష్ చారి ఈ సందర్భంగా మేయర్ దంపతులు నగేష్ చారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ నాయకు లు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఫిషర్ మెన్ కోఆపరే టివ్ సొసైటీ చైర్మెన్‌గా ఎన్నికైన సందర్భంగా సోమవారం మన్నె రాజు తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సీహెచ్ మల్లారెడ్డిని తన నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. మంత్రి మల్లారెడ్డి మన్నె రాజును అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



పాస్పోర్టు పోయినది

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నేను కూరుకు శశిధర్ S/o కూరుకు సాంబయ్య H.No :- 157/7, RCHS కాలనీ, HDFC బ్యాంక్ డైమండ్ పాయింట్ బోయిన్ పల్లి. నివాసం ఉంటున్నాను గత మూడు రోజుల క్రితం నేను నా బైక్ పై వెళ్తుండగా బైకు లో ఉన్న కవర్ కింది పడిపోయినది ఆ కవర్ లో పాస్పోర్టు మరికొన్ని పేపర్లు కూడి ఉన్నవి పాస్‌పోర్ట్ నెం:- X6027507 దయచేసి దొరికిన వారు వెంటనే మాకు అందజేయగలరు దయచేసి ఈ ఫోన్ నెంబర్ కాల్ చేయగలరు Ph.no : 9985346357

ఇట్లు
కూరుకు శశిధర్

IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM XIII ADDL. METROPOLITAN MAGISTRATE AT : RAJENDRA NAGAR
O.S. No. 101 of 2023

Between:-
01.Mrs. Sabita Chakravarti,
02. Mrs. Manimala Chakravarthi,
03. Mrs. Monideepa Chakravarti.
....Plaintiffs
And
All Concerned
...Defendants

NOTICE

To,
All Concerned

WHEREAS the above named Plaintiffs have filed a suit against you all concerned and another to declare them as legal heirs of deceased Late Sri A.K. Chakravarti. The Hon'ble Court posted the case on 27.07.2023 for your appearance either in person or through your advocate. If you fail to appear before the Hon'ble Court on the said date, the case will be heard in your absence and appropriate orders will be passed.

//BY ORDER OF THE COURT//
L. PRASAD RAO
Advocate,
Flat No.514,
Royal Pavilion, Ameerpet,
Hyderabad, Telangana-16.
MOBILE: +919885679111

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 2732 OF 2023

BETWEEN:
Pasupulati Jayasurya Srinivas Naidu & others
....Plaintiffs
AND
1. The Tahsildar,
Amberpet Mandal, Hyderabad
2. All concerned ......Defendants
To,
All Concerned. Defendant No.2

Please take notice that the above named Plaintiffs have filed a suit for Declaration to declare the Plaintiffs as legal heirs of Late P. G. Jayasurya Naidu and Late P.J. Kusuma and the same is stand posted to 04-07-2023, if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon ble Court in person or by an Advocate, failing which the Hon' ble Court will proceed with the matter as per the law.

//By order of the Hon' ble Court//
PRAVEENA REDDY
T. SWAPNALATHA
Advocates
Office at H.No. 1/9/318/2
Vidyanagar BhanudayaAprt,
Hyderabad, T.S.
Cell No 9700228489

IN THE COURT OF THE HON'BLE XII ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: LB.NAGAR
I.A No. 191 OF 2021
IN
OS.No. 123 OF 2021

Between:
KUmmari Narsamma and others
....Petitioners/Plaintiffs
AND
M/s. Balapradha Developers,
Rep by its proprietor
Sri D Dhanavardhan Reddy and others
...Respondents/Defendants

TO,
1. Y. Ram Reddy S/o. Y. Janga Reddy Aged about 59 years, Occ: Govt employes R/o. H.No.11-3-357/8/1, SrinivasNagar, Parsigutta, Secunderabad.
2. Y. Vimalamma W/o. Y. Ram Reddy aged about 53 years, Occ: Housewife, R/o. H.No.11-3-357/8/1, SrinivasNagar, Parsigutta, Secunderabad.
3. Smt. Jagarapu Ammaji W/o. Ramesh Babu aged about 66 years, Occ: Housewife, R/o. Plot No.4, Sai harsha Colony, Hydershakote Village, Rajendranagar Mandal, R.R. District.
4. Ramesh aged about 40 years, R/o. H.No.12-80, Peerzadiguda Road, Gayatrinagar, Peerzadiguda, Hyderabad.

Please take notice that the above named Plaintiff had filed the above suit against Defendants for suit for Declaration and Cancellation of Registered agreement of sale deed cum GPA doc.No.11683/2019 dated 02-12-2019 and doc.No.11682/2019 dated 02-12-2019 as null and vold, Suit A-Schedule property Plot.No.55 in SY.No.34/అ /2, Hydershakote Village, Bandlaguda Jagir Municipality, Gandipet Mandal, Ranga Reddy District, Suit B-Schedule property Plot.No.58 in SY.No.34/అ/2, Hydershakote Village, Bandlaguda Jagir Municipality, Gandipet Mandal, Ranga Reddy District which you are arrayed as Respondents Nos. 12,13,16 & 17 respectively and the same is pending before the XII addl. District judge, R.R.District since the summons in both the 1.A & Suit could not be served on you the above case, the plaintiff preferred to file an appropriate petition through IA No.357/2023 is allowed on dated 15-06-2023. In which the Hon'ble Court was pleased and ordered for paper publication in Nava Telangana Daily News paper for your appearance and contest the case posted on dated 01-08-2023 (1st August 2023) at 10:30 on before the Hon'ble XII Addl. District Judge, R.R.District at L.B.nagar otherwise the matter was heard ex-party in your absence and decided as per the rules deems and claims.

// By Order of Court//
SAMEERA
ADVOCATE
#H.No.11-5-282,
Road No 3,
Venkateswara Colony,
Earnornagar, Ranga Reddy District

IN THE COURT OF THE HON'BLE XXI JUNIR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 2528 OF 2023

Between
1. Ms. KottamasuAravinda
2. Mr. Kottamasu Uday Kumar and
3. Mrs. Kottamasu Vijaya Kumari
..........Plaintiffs
AND
The Tahsildar and another
.........Defendants.
To,
All Concerned

Please take notice that the Plaintiffs herein have filed a suit for declaration of legal heirs of Late. Sri. Kottamasu Anantha Durga Prasad against Defendants praying to be declared as legal heirs of Late. Sri. KottamasuAnantha Durga Prasad and the same is posted for your appearance. You are hereby directed to appear in person or through your Counsel on July 14, 2023 at 10:30 A.M before the Hon'ble XXI Junior Civil Judge, City Civil Court, Hyderabad failing which the case will be decided in your absence.

MN Jyothirmayee
Advocate.
Plot No. 24, Raghava,
Shalivahana Nagar,
Srinagar Colony,
Hyderabad - 500073.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DIST AT: IBRAHIMPATNAM
I.A.No. 1293 of 2022 and
I.A. No. 1294 of 2022
In
O.S.No. 713 OF 2021

Between:
Sapavath Mangamma and others
...Petitioners/Plaintiffs
AND
Amboth Hanuma and others
....Respondents/Detendants

NOTICE

To,
1) A. Saibabu, S/o. Suryanarana Raju. Aged about: 48 years, Occ Business.
2) R. Sathynarayana Raju, S/o RSN Raju Aged about: 70 years, Occ Business, Both R/o. H.No G-55 & 56, Flat No 201 Devi Laxmi Nivas Apartments, Madhuranagar, Hyderabad

Please take notice that the above mentioned case Petitioners/Plaintiffs filed Suit for Partition and Separate Possession and it was decreed. The Petitioners/Plaintiffs filed final decree petition. The Hon'ble Court posted on 06-07-2023 for your appearance in the above mentioned court on 06-07-2023 at 10.30 am either in person or through advocate or else the matter will be heard and decided in your absence

// By Court Order//
M/s. MUDDAM VENKATESHAM
INDIRALA SRIKASH
Advocates
Plot No. 64. Tirumala Hills
Ibrahimpatnam, Ranga Reddy Dist
Phone: 9640834569

IN THE COUORT OF THE HON BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT : HAYATHNAGAR
O.S. NO 494 OF 2023

Between:
Smt. Jyothi Nyalkalkar,
....Plaintiff
AND
(1) The Tahsildar, Abdullapurmet Mandal Ranga Reddy District
All Concerned ....Defendants
To.
All Concerned D-2

Please take notice that the Plaintiff has filed the above suit for Declaration to declare the Plaintiff is the legal heirs of Sir Late Sudhakar Rao Purohit, who died on 24-01-2017, and Smt. Late Nirmala Purohit, who died on 05-03-2023, further declare that the Plaintiff is the owner and possessors of the suit schedule property open plot bearing No. 449, admeasuring 200 Sq yards, in respect of Sy No. 13, situated at Hathiguda Village, Abdullapurmet Mandal, under Pedda Amberpet Municipality, R R. Dist, bounded by North: Plot No. 450; South: Plot No 448; East: 30 Wide Road; West: Plot No.441; hereinafter referred being legal heirs and successors of Six Late Sudhakar Rao purohit, who died on 24-01-2017 and Smt. Late Nirmala Purohit, who died on 05-03-2023, against the defendant No.2 and the above case is posted on 13-07-2023 for your appearance.

That if any person or persons having any objections, claims, they may appear before the Hon'ble Junior Civil Judge, R.R.Dist, at Hayathnagar on 13- 07-2023 at 10-30 A.M, either in persons or through an Advocate, falling which the matter will be decided on merits.

Nava Telangana Daily paper

//BY ORDERS OF THE HON BLE COURT//
K. Koteshwar Reddy
Advocate
Plot No. 38, Lecturers Colony.
Hayathnagar, R.R. District
Ph:9849173202

IN THE COURT OF THE HON'BLE IInd JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO. 969 OF 2021

Between:
State Bank of India, &Bella Vista Branch, Shanti Shikara Apartments, Rajbhavan Road, Somajiguda, Hyderabad.
...............Plaintiff
AND
Mr.Gunti Naveen Kumar,
...........Defendant
To,
Mr.Gunti Naveen Kumar,S/o.Yadaiah, Occ:Govt Employee ,R/o.H.No.6-3-299,Balapuram,Erramanzil,Khairtabad,Hyderabad.,O/o working as Mess Attendant III,Employment No.2305, Administrative Staff College of India, Opp: A.P Transco, Khairatabad, Hyderabad-500082.

Please take notice that the above named Plaintiff filed suit for recovery of amount RS.7,68,964/-accrued interest and costs thereon against you. The Hon'ble Court posted above case on 18/07/2023 at 10.30 AM for your appearance either in person or through counsel, failing which the case will be heard and decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
B.YOGENDRA PRASAD,
Advocate
H.No.3-5-218/55,Krishna nagar Colony,Near APHB Colony,Moula Ali , Hyderabad.Cell No.9849232369

IN THE COURT OF HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : HAYATHNAGAR
O.S. No. 493 of 2023

Between:
Smt. Kolam Ponnamma and others
....Plaintiffs
AND
1) The Tahasildar, Abdullapurmet Mdl.
2) All concerned ....Defendants
To,
All Concerned

Please take notice that the Plaintiffs have filled the above SUIT for declaration to declare them as legal heir of Kolam Ram Reddy S/o.K. Ram Reddy, who died on 08-12-2008 in respect of Suit Schedule Property and the same has been posted on 12-07-2023. If any person having any objection or claims, they may appear on 12-07-2023 at 10:30AM, either in person or through advocate, Otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE PROPERTY

All that the open plot vide Plot No. 49, admeasuring 200 Sq.Yds in Survey No. 244, situated at Kammaguda H/o Turka Yamjal Village, Hayathnagar Mandal (Presently Abdullapurmet Mandal), Ranga Reddy District, and bounded by:
North:Plot No. 48, South:Plot No. 50
East:20 Ft wide road
West:Plot No. 56

**\\ By order of the court **
Sri L.BHASKAR
Advocate,
Flat No. 402, Ravikiran Apartments, Vinay Nagar Colony, Saidabad, Hyderabad-59
Cell: 9348303819

IN THE COURT OF THE HON BLE JUNIOR CIVIL JUDGE AT: ALAIR
O.S.NO.80 OF 2020

Between:
R.Sricharan Reddy and another
...Plaintiffs
AND
Rondla Narsimha @Narsi Reddy and others ....Defendants
To
1. Rondla Narsimha @Narsi Reddy, S/o, Late Malla Reddy, Age: 79 years, R/o, Plot No. 45, B.N.Reddy Colony, Road No. 14 Banjara Hills, Hyderabad.
2. Rondla Archana, D/o, Narsimha @Narsi Reddy, Age: 51 years, R/o, plot No. 45, B.N.Reddy Colony, Road No. 14 Banjara Hills, Hyderabad.
3. Banjara Tribal Ministries a Society brearing Reg. No. 3597/1991 R/by Rev. Christopher Boda, S/u, Late. Peter, Aged: 54 years, R/o, BTM Campus, Secretariat Colony, RL Nagar, Rampally, RR District.

Whereas the above named plaintiffs have instituted a suit against you for partition and separate possession of their share in the suit properties and for declaration that the Reg. sale deed No. No.2000/2000 dated 26-12-2000 on the file of SRO, Yadagirigutta are null and void and not binding on them., you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed, and able to answer all material questions relating to the suit on 28-06-2023 at 10-30 Am to answer the claim, Take notice that in default of your appearance on the above said day the suit will be heard and determined in your absence.

// BY ORDER OF THE COURT //
C.Satyanarayana Reddy
B.SC.L.L.B
Counsel for the Plaintiffs
ADVOCATE
H.No. 3-7-43, Sriram nagar
PEDDAPALLY-505 172

'రెటీనా పెయింట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా కెఎస్.భరత్'

రెటీనా పెయింట్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రెటీనా పెయింట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ క్రికెటర్ కెఎస్.భరత్‌ను నియమిస్తున్నట్లు రెటీనా సంస్థ మేనే జింగ్ డైరెక్టర్ రాకేష్ తెలిపారు. ఆదివారం నగరం లోని మారియట్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ..క్రికెటర్ కెఎస్.భరత్ అసాధారణ నైపుణ్యాలు, సంకల్పం, అతని ఆట పట్ల మ క్కువ అతనిని తమ బ్రాండ్‌కు ఆదర్శ ప్రతినిధిగా చేసిం దన్నారు. కఎస్.భరత్‌తో రెటీనా పెయింట్స్ సహకారం, భాగస్వామ్య విలువల యూనియన్‌కు ప్రాతినిధ్యం వహి స్తుందని, ఇక్కడ శ్రేష్టత, స్థిరత్వం, కస్టమర్ సంతృప్తి ప్రధాన లక్షణన్నారు. అనంతరం క్రికెటర్ కెఎస్.భరత్ మాట్లా డుతూ..పెయింట్ పరిశ్రమలో మార్కెట్ లీడర్ గా నిలిచిన ప్రసిద్ధ రెటీనా పెయింట్స్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా తనను నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

కుంట సురేష్‌కు ఆంగ్లంలో ఓయూ డాక్టరేట్



నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన కుంట సురేష్‌కు ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్లసాహిత్యంలో డాక్టరేట్ ప్రకటిం చింది. "నేషన్, హిస్టరీ, అండ్ ఐడెంటిటీ ఎ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ ఇండియన్ నావల్స్ ఇన్ ఇంగ్లీష్" అన్న అంశంపై ప్రొఫెసర్ వై.ఎల్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సురేష్ పరిశోధన పూర్తి చేశారు. స్వతంత్ర భారతావని ఆంగ్ల సాహిత్య రంగంలో ముఖ్యంగా 1960 నుంచి 1990 కాలం నాటి ఆంగ్ల నవలల్లో చోటు చేసుకున్న విప్లవాత్మక మార్పులపై ఆయన పరిశోధన చేశారు.

'కస్తూర్బా పాఠశాలల టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి'

- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్
- పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం కస్తూర్బా పాఠశాలల్లో తొలగించిన 937 మంది టీచర్లను వెంటనే ఉద్యోగాల్లోకి తీసుకోవాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం తొలగించిన 937 మంది టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వివిధ జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది కస్తూర్బా పాఠశాల టీచర్లు సైఫాబాద్ లోని పాఠశాల విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ..పాఠశాలలో పని చేస్తున్న టీచర్లను ప్రభుత్వం అన్యాయంగా తొలగించిందని ఆరో పించారు.మెరిట్ ఆధారంగా కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకో వడం జరిగిందని, కాని విద్యాశాఖ అధికారులు మౌ కికంగా చెప్పి తీసుకున్నారని, ప్రస్తుతం 937 మంది టీచ ర్లను తొలగించి 1,241 మంది కాంట్రాక్ట్ టీచర్ల రిక్రూ ట్మెంట్ నోటిఫికేషన్ ను ఇటీవల ప్రభుత్వం జారీ చేసిందని ఆయన తెలిపారు.పని చేస్తున్న తాత్కాలిక పోస్టులలో మళ్లీ తాత్కాలిక ఉద్యోగులను నియమించరాదని సుప్రీంకోర్టు ఆదేశాలను జారీ చేసిందని, ఆ ఆదేశాల ప్రకారం వీరిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, సమాన పనికి సమాన వేత నం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నాయకులు పి.సతీష్, జి.అంజి, భాస్కర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, తెలంగాణ బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీలు పదోన్నతి పొందిన ఇన్‌స్పెక్టర్లు



నవతెలంగాణ-బంజారాహిల్స్

వెస్ట్‌జోన్ ఇంటలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కట్టా హరిప్రసా ద్‌తో పాటు హైదరాబాద్ సిటీ పోలీ స్‌లో స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరోలో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన పింగళి ప్రశాంత్‌రెడ్డి డీఎస్పీలుగా పదో న్నతి పొందారు. సోమవారం రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ ఆర్డర్ కాపీలను అందజేసి అభినందించారు. అనంతరం డీజీని కలిసి ఆర్డర్ కాపీలను అందు కొని శుభాకాంక్షలు తెలిపారు. 1996 బ్యాచ్‌కు చెందిన ఈ ఇద్దరూ ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఉత్తమ సేవలు నిర్వహించి ఎన్నో సేవా పథకాలను సైతం అందు కున్నారు.వీరు గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్కర్ష సేవా పథకాలను కూడా అందుకున్నారు.

కమ్యూనిటీ హాల్ స్థలం అక్రమంగా రిజిస్ట్రేషన్

- ఫిర్యాదు చేసిన సంజయ్, గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు
- కేసు విచారించి చర్యలు తీసుకుంటాం : ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని సంజయ్ గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంబంధించిన స్థలాన్ని, ఖైరతాబాద్ రెవెన్యూ అధికారులు జీహెచ్ఎంసీ అధికారుల అం డదండలతో అక్రమంగా మోటివేషన్ చేయించారని, ఎలా ంటి స్ట్రక్చర్ లేకుండా ఇంటి నెంబర్ కేటాయించడం ఫిర్యా దు చేసిన, సంజయ్ గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలి పారు. కమ్యూనిటీ హాల్‌లోని కొంత స్థలాన్ని 2022లో ఎల్లారెడ్డిగూడలో నివసిస్తున్న మురళీధర్ ఇతర దేశాలలో ఉంటు న్న తన కుమారుడు విష్ణువర్ధన్ పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఆ స్థలాన్ని కబ్జా చేయాలని ప్ర యత్నం చేశాడు. దానిని అడ్డుకున్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గుంటు శ్రీనివాస్ యాదవ, ఇతర పదిమందిపై ఈ నెల 22న మధురనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అసోసియేషన్ సభ్యులను విచారించి ఖైరతాబాద్ ఎమ్మార్వోకు,రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు లెటర్ రాసి వివరాలు సేకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సోమవారం కమ్యూనిటీ హాల్ వద్ద వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మీడియా సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ సంజయ్ గాంధీనగర్ లేఅవుట్, స్థలాన్నిపార్క్ అధికారుల ప్రోద్బలంతోనే కొంతమంది కబ్జా చేయడానికి ప్రయ త్నిస్తున్నారు. కమ్యూ నిటీ హాల్‌ను కాపాడుకుంటామని, అవసరమైతే కేటీఆర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని మీడియాకు తెలిపారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గొంటి శ్రీనివాస్ యాదవ్ సలహాదారుడు కుమార్ యాదవ్ , ఉపాధ్యక్షుడు బి లక్ష్మణ్, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చెరువలో సుపరిపాలన

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ వార్డు కార్యా ల యాన్ని బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్య క్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మే యర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి ఘనంగా ప్రార ంభించారు. డిప్యూటీ మేయర్ మాట్లా డుతూ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ నగర ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం జరగాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నగరంలో 150 డివిజన్లో వార్డు కార్యాలయలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు మరింత చెరువుగా పరిపా లన ఉండాలనీ లక్ష్యం తో తలపెట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా తార్నాక వార్డ్ కార్యాలయం ప్రారంభించడం జరిగిందన్నారు. జీహెచ్ ఎంసీ ఏఎంసీ హేమలత, ఏసీటీ ముంతాజ్ బేగం, జలమండలి డీజీఎం సరిత, శానిటేషన్ సూపర్వైజర్ ధనా గౌడ్, ఎంటమాలజీ సూపర్వైజర్ రాజశేఖర్, జీహెచ్ఎంజీ అధికారులతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యల నివారణ బాధ్యత ప్రభుత్వానిదే



- ఈ నెల 28న ఛలో బాసర ట్రిపుల్ ఐటీ
- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఐఐఐటీలోని విద్యార్థులు, కార్పొరేట్ కాలేజీల విద్యార్థుల వరుస ఆత్మహత్యలను నివారించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. ఐఐఐటీ యాజమాన్యం విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా, కేవలం అధికంగా విద్య ఒత్తిడి చేయడం వల్ల విద్యార్థులు భయాందోళనకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు.సోమవారం హిమాయత్ నగర్, లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాముగౌడ్, డా.సాల్మన్‌రాజ్‌లతో కలిసి దిడ్డి సుధాకర్ మాట్లాడు తూ విద్యార్థులు ఆత్మహత్యలను నివారించి, విద్య ఒత్తిడిని తగ్గించి, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాముగౌడ్ నేతృత్వంలో ఈ నెల 28న ఆప్ "చలో బాసర ట్రిపుల్ ఐటీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్ట డం లేదని ఆయన ప్రశ్నించారు.ఈ నెల 28న 'చలో బాసర ట్రిపుల్ ఐటీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆప్ అధికార ప్రతినిధి ప్రవీణ్ గౌడ్, ఆప్ నేతలు పరీక్షణ్ రాజ్, టి.రాకేష్ సింగ్, ఎండి.మొబిన్, తేజ, సోహైల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బహుజన వర్గాలపై సర్కార్ కుట్రలు



- ముదిరాజ్ జర్నలిస్టుపై హత్యాయత్నం
- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి
- ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బీసీల్లో చీలికలా
- బీసీ-ఏలో చేర్చమని అడగటమే ముదిరాజులు చేసిన పాపమా
- బహుజనుల ఐక్యత దెబ్బతీసేందుకే కులాలవారీగా విభజన
- సీనియర్ జర్నలిస్ట్ గోనెల కుమారస్వామి ముదిరాజ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

బహుజన వర్గాలపై తెలంగాణ సర్కార్ కుట్రలు పన్నుతోందని సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గోనెల కుమా రస్వామి ముదిరాజ్ ఆరోపించారు. ఈ మేరకు అజయ్ ముదిరాజ్ అనే జర్నలిస్టుపై దాడి చేసి, ముదిరాజ్ కులస్తు లను అవమానించేలా మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిపై కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అల్లదుర్గం సురేష్ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ లో కౌశిక్ రెడ్డిపై పిర్యాదు చేశారు. అనంతరం కుమారస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ.. బహుజన వర్గాలను ఒక్కొక్కరిగా విభజించే కుట్రలో భాగంగానే అజయ్ ముదిరాజ్ పై దాడి జరిగిందని అనుమానాలు వ్యక్తం చేశారు. కేవలం బీసీ 15కులాలకు మాత్రమే లక్ష రూపాయల సాయం ప్రకటించి ఓటు బ్యాం కు రాజీకీయాలతో బీసీల్లో చీలికలు తెచ్చేందుకు ప్రభుత్వం పన్నాగం పన్నిందన్నారు. ఆ లక్ష సాయం విషయంలో కూడా మోసపూరిత ధోరణినే అవలంబించిందని చెప్పారు. బహుజనుల ఐక్యత దెబ్బతీయడం ద్వారా తిరిగి అధికా రంలోకి రావాలని సర్కార్ వ్యూహాలు పన్నుతున్నట్లు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా బీసీ-డీలోనుంచి బీసీ-ఏ లోకి ముదిరాజులను చేర్చాలని కోరినందుకు కూడా తమ కులస్తులపై ప్రభుత్వం కక్ష కట్టినట్లు వ్యవహ రిస్తున్నారని చెప్పారు.

నాలా పనులు త్వరగా పూర్తి చేయండి

-కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నాలా పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడా లని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజ య కుమార్ గౌడ్ అధికారులను ఆదేశి ంచారు. సోమవారం అంబర్‌పేట డివి జన్ పరిధిలోని ఏసుటీపీలో పర్యటించిన ఆయన కార్పొరేటర్ సంబంధిత సిబ్బం దితో కలిసి నాలా వెడల్పు పనులను పరిశీలించి, డ్రయినేజ్ పైపులు పగిలిపో వడంతో వాటి స్థానంలో నూతన పైపులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది రాజేష్, టిఆర్ఎస్ నాయకులు సంతోష్ చారి పాల్గొన్నారు.

సమన్వయంతో కార్మికులు పనిచేయాలి

కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

జీహెచ్ఎంసీ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు శానిటేషన్ సిబ్బంది సమన్వ యంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మ వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం బాగ్‌అంబర్ పేట డివి జన్ పరిధిలోని వివిధ బస్తీలు కాలనీలలో పారిశుద్ధ్య సమస్యపై డివిజన్ కార్పొరేటం పద్మ వెంకట్‌రెడ్డి జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఐలలు పారిశుద్ధ్య సిబ్బందితో ఆంధ్ర బ్యాంక్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జీహెచ్ఎంసీ సిబ్బంది రాంకీ సంస్థ సమన్వయంతో పని చేస్తూ డివిజన్ లోని బస్తీలు కాలనీలలో పారిశుధ్య సమస్య లేకుండా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అన్నారు.



స్థానిక సమస్యల పరిష్కారాన్ని కృషి-మాజీ కార్పొరేటర్ కే.పద్మావతి దుర్గ ప్రసాద్ రెడ్డి అన్నారు. సోమ వారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పర్య టించి స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

స్వచ్ఛ ఆటో కార్మిక సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ధూల్ పేట్

స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు నగర అధ్యక్షులు మీనా, కార్యదర్శి శ్రావణ్ కుమార్ నగర్ నాయకులు విఠల్ లు అన్నారు. సీఐటీయు కార్వాన్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో జియాగూడ ప్రాం తంలో స్వచ్ఛ ఆటో కార్మికుల జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మా ట్లాడుతూ హైదరాబాద్ నగరంలో స్వచ్ఛ ఆటో కార్మికులు రోజు హైదరాబాదును శుభ్రం చేయడంలో ముందు బాగానే ఉంటున్నారు. కానీ వాళ్ళ సమస్యలు ప్రభుత్వానికి ఎన్నోసార్లు చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. స్వచ్ఛ ఆటో కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలి ప్రభుత్వం డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ స్వచ్ఛ ఆటోలు ఇచ్చింది కానీ, వాళ్ల సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త తీసి అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. సూపర్వైజర్ల వేధింపులు ఎక్కువయ్యాయని, ఓపెన్ పాయింట్లు ఎత్తాలని కార్మికుల పైన ఒత్తిడి చేస్తున్నారన్నారు. పని ఒత్తిడితో సమస్యలతో కార్మికులు చాలా ఇబ్బందులు పడుతు న్నార న్నారు. నగ రంలో వేలాది మంది కార్మికులు ఉన్నారని, వాళ్ళ సమ స్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సీఐటీయు నాయకులు చుక్క నరసింహ, గోపాల, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాఏక్తా పార్టీ ముం దుంటుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ అన్నారు. మహారాజ్ గంజ్ మిక్కీ మౌస్ గణేష్ గల్లీలో మురుగునీరు రోడ్డుపై పారుతూ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు దుర్వాసనతో అనేక ఇబ్బం దులు పడ్డామని ప్రజలు చెప్పారు. ఈ సమస్యను స్థాని కులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు వెంటనే ఆయన జీహెచ్ ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. గోషామహల్ నియో జకవర్గం లోనీ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కృషి చేస్తానని అన్నారు. త్వర లోనే నియోజకవర్గంలోని స్లమ్ ఏరియాలో పాదయాత్ర చేస్తానని చెప్పారు. వర్షాకాలం మొదలైందని ప్రజల ఆరో గ్యం. శానిటేషన్ ఇబ్బంది లేకుండా చూడాలని వైద్యశాఖ అధికారులను, జిహెచ్ఎంసి అధికా రులను కోరారు. ప్రజ లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నాయకులు నరేష్. శ్రీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పాడి కౌశిక్‌రెడ్డి 24 గంటల్లో క్షమాపణ చెప్పాలి





నవతెలంగాణ-ఓయూ

కౌశిక్‌రెడ్డి 24 గంటల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేకుంటే తగిన గుణపాఠం చెప్తమని ముదిరాజ్ మహా సభ రాష్ట్ర నాయకులు మేకల సారంగపాణి ఘా టుగా స్పందించారు. సోమవారం పార్శిగుట్ట చౌరస్తాలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిపై ముదిరాజ్ సంఘం నేతల ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. బాధ్యతగల పదవిలో ఉంటూ ఓ వీడియో జర్నలిస్టును దుర్భాషలాడి అతని కెమెరా లాక్కొని అతనిపై దాడికి పాల్పడడమే కాకుండా, ముదిరాజ్ కు లాన్ని దుర్భాషలాడిన ఎమ్మెల్సీ పాడే కౌశిక్ రెడ్డిని వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని, 24 గంటల్లో అత నిపై సీఎం కేసీఆర్ చర్య తీసుకోకపోతే ముదిరాజుల తడా ఖా ఏమిటో? రాష్ట్రవ్యాప్తంగా చూపిస్తామని ముది రాజ్ సంఘం తెలంగాణ రాష్ట్ర నాయ కులు హెచ్చరించారు. పార్సిగుట్ట చౌరస్తాలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కనక య్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని ముది రాజు నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముదిరాజ్ సంఘం నా యకులు సతీష్‌రాజ్ ముదిరాజ్ హను మంతు ముది రాజ్, కనకయ్య ము దిరాజ్, మధు ముదిరాజ్, శ్యామ్ ముదిరాజ్, ఓములు ముదిరాజ్,క్రాంతి ముదిరాజ్, రాజ్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్ యాద గిరి ముదిరాజ్, రవీందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

- **ఓయూలో పాడికౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ప్రభుత్వ విప్పు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన ముదిరాజ్ కులానికి సంబంధించిన జీఎస్ఆర్ మీడియా కెమెరామెన్ బండి అజయ్ ముదిరాజ్‌ను భౌతికంగా దాడి చేసి, ముదిరాజ్ కులాన్ని కించపరిచే విధంగా తిట్టిన పాడికౌశిక్‌రెడ్డిని ముఖ్యమంత్రి ముదిరాజు కులానికి, యావత్ బీసీ వర్గానికి క్షమాపణ చెప్పించి పాడి కౌశిక్ రెడ్డిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పదవి నుండి తప్పించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటలలో పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులానికి క్షమాపణ చెప్పకుంటే పాడి కౌశిక్ రెడ్డి ఇల్లుతోపాటు ప్రగతి భవనం కూడ ముట్టడిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జెవియస్ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ ముదిరాజు, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ అధ్యక్షుడు ధర్మపురి శంకర్ ముదిరాజ్,మహేష్, భీంషన్, సుల్తాన్, పత్తి నరేష్, బాలకృష్ణ, హన్మంతు, ప్రశాంత్ ముదిరాజ్, వాసిం , బన్నీ, అంజి యాదవ్, పాల్గొన్నారు.

సామాన్యుల నడ్డి విరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం: డాక్టర్ గౌతమ్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి సామా న్యుల నడ్డి విరుస్తుందని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అన్నారు. సోమవారం గోల్నాక డిజన్ పరిధిలోని గడచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరణ కార్యక్రమం మహాజన సంపర్క అభియాన్‌లో భాగంగా సంయుక్తంగా జన జాగరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్‌రావు, డివిజన్ అధ్యక్షులు మూల రవీందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, ఎలాంటి అవినీతి లేకుండా కేవలం అభివృద్ధి పైన దృష్టి సారించిన విష యాలను గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో,శ్రీధర్ గౌడ్ సుదగాని,కర్రీ రవీందర్ వేణు గోపాల్,శ్రీనివాస్,అరుణ్ కుమార్ శ్రీనివాస్, గణేష్, శ్రీనివాస్, విజయకుమార్ రెడ్డి,నర్సింగ్ పాల్గొన్నారు.



మహారాష్ట్రాలోని సోలాపూర్, దారశివ్ జిల్లాల్లో సీఎం కేసీఆర్ సోమ, మంగళవారం రెండు రోజుల పర్యటన నేపథ్యంలో నగరం నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు ప్రభుత్వ విప్ బాల్క సుమన్, కేఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు పాల్గొన్నారు. సోమవారం పండరీపూర్‌లో కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీసీల రాజకీయ పాలసీని ప్రకటిస్తాం

- జులై 15న హైదరాబాదులో "బీసీల రాజకీయ ప్లీనరీ
- బీసీ డిక్లరేషన్ పేరుతో మరోసారి బీసీలను మోసం చేస్తే సహించేది లేదు
- హైదరాబాదులో ఎల్బీనగర్ లోని కేబిఆర్ కన్వెన్షన్ లో ప్లీనరీ సభ
- రాష్ట్ర నలుమూలల నుండి పది వేల మంది బీసీ ప్రతినిధులు హాజరు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో మరోనాలుగు నెలల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలు రాజకీయం గా అనుసరించవలసిన విధానంపై చర్చించి, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రకటించడానికి జూలై 15వ తేదీన హైదరాబాదులోని ఎల్బీనగర్ లోని కేబిఆర్ కన్వెన్షన్‌లో పదివేల మంది బీసీ ప్రతినిధులతో "బీసీల రాజకీయ ప్లీనరిని" నిర్వ హించాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ సం ఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, కార్య నిర్వాహక అధ్య క్షులు కుల్కచర్ల శ్రీనివాస్, బిసి కుల సంఘాల జెఏసి చైర్మన్ కుందారం గణేష్ చారి, యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, మహిళా అధ్యక్షురాలు బి.మణి మంజరిలతో కలిసి శ్రీని వాస్ గౌడ్ మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీలకు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో జనాభా దా మాషా ప్రకారం టికెట్లు ఇస్తామని చెప్పకుండా రాయితీలు, సంక్షేమ పథకాలతో "బీసీ డిక్లరేషన్" పేరుతో రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజ కీయ పార్టీలు బీసీలను మోసం చేయా లని చూస్తు న్నా యని ఆయన ఆరోపిం చారు. బీసీలు రాయితీలతో రాజీ పడ కుండా, రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా, సీఎం పీఠమే ఎజెండాగా బీసీ రాజ కీయ ఉద్యమాన్ని మొదలుపెడ తా మని, బీసీలను మోసం చేసే పార్టీలను ఎండగట్టి,వచ్చే ఎన్నికలలో వారిని ఓడించాడానికి అలాగే బీసీలలో రాజకీయ చైతన్యం రగిలించడానికి ఈ ప్లీనరీని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. బీసీ లకు రాజ కీయ సంఘటిత శక్తిని చాటి 2023 ఎన్నికలు బీసీ ఎజెండాగా జరగడానికి, బీసీలు ఆశించే స్థాయి నుండి రాజకీయంగా శాసించే స్థాయికి ఎదగడానికి ఈ ప్లీనరీ ఉపయోగప డుతుందన్నారు. పార్టీలకతీతంగా ఈ ప్లీనరీ లో వేలాది మంది పాల్గొని విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్,బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగి శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర నాయకులు సింగం నగేష్ గౌడ్, పానుగంటి విజయ్ గౌడ్, ఎన్నాం ప్రకాష్,మాదేశి రాజెందర్, సిద్ధాంతం శ్యామల తదితరులు పాల్గొన్నారు.

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష

- పార్లమెంటు నియోజకవర్గ పునర్విభజన కుట్ర
- రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

పార్లమెంట్ అసెంబ్లీ స్థానాల పునర్విభజనపైన కేంద్ర ప్రభుత్వం కుట్ర" అనే అంశంపై సోమవారం కాచి గూడ లోని అభినందన గ్రాండ్ హెూటల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క ర్ణాటకలో ఓడిపోయిన తర్వాత దక్షిణ భారతదేశంలో జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ విభజన జరిగితే తీవ్రంగా దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయనే పునర్విభజన కుట్రకు తెరలే పుతుందని ఆరో పించా రు. దేశాన్ని ప్రాంతాలవారీగా రాజకీయ విభజన చేసి, తద్వారా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని బీజేపీ భావిస్తుంది. దాన్ని అమల్లోకి తెచ్చేం దుకు ప్రధాని మోడీ మీడియాకు లీకుల్ని విడుదల చేసి, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు. స్టేట్ మీడి యా కోఆర్డినేటర్ గా జలపల్లి కిరణ్ నియమించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్,కార్యదర్శి సుధాకర్, రామకృష్ణ, జల్లేపల్లి కిరణ్ నివాస్, పృథ్వీ , కృష్ణ సుధాకర్,సురేష్, పాల్గొన్నారు.

50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను కార్పొరేటర్ బనాల గీత కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ నిధులు మంజూరు చేస్తానని తెలిపినట్లు కార్పొరేటర్ తెలిపారు. చిల్కానగర్ డివిజన్ అభివద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తున్నారని కార్పొరేటర్‌ను మంత్రి అభినందించారు. అనంతరం చిల్కానగర్ డివిజన్ ఆర్టిస్ట్ ఓం ప్రకాష్ రూపొందించిన కేటీఆర్ చిత్రపటాన్ని వారికి బహుకరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థికి చిలుక మధుసూదన్ పరామర్శ



నవతెలంగాణ-వనస్థలిపురం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని గురునానక్ యూనివర్సిటీ రద్దు విషయంలో విద్యార్థుల తరపున పోరాడుతూ పోలీస్ లాఠీచార్జిలో గాయపడి బి.యన్ రెడ్డి నగర్ లోని మ్యాక్స్ కూర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎన్.ఎస్.యుఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు బి నందకిషోర్‌ను సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి పరామర్శించి,మనోధైర్యం కల్పించారు. ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన చికిత్స అందజేయాలని కోరారు. యువజన కాంగ్రెస్ నాయకులు శివకుమార్..పాశం జైహింద్, రాహుల్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

పిల్ల కాలువను తలపిస్తూ.. పొంగిపొర్లుతున్న డ్రయినేజీలు

- హయత్‌నగర్ సర్కిల్‌లో స్థానికుల ఇబ్బందులు
- వాటర్ వర్క్స్ అధికారులు చోద్యం చూస్తున్నారంటూ ఆరోపణలు







నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్ నగర్ సర్కిల్ లో ఉన్న 4 డివిజన్ లలో ప్రతీ రోజు ఎక్కడో ఒక చోట డ్రయినేజి పొంగుతూనే ఉంటోంది. గతంలో డ్రయినేజి వ్యవస్థను మెరుగుపరచడానికి జీహెచ్ఎంసీ విభాగం చూసిన తరుణంలో అప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం అయ్యేవని, అయితే దాని నుండి వాటర్ వర్క్స్ విభాగానికి బదిలీ చేయడంతో వాటర్ వర్క్స్ అధికారులకు డ్రయినేజీ వ్యవస్థపై అవగాహన లేకపోవడంతో డ్రయినేజీలు పొంగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మన్సూరాబాద్, హయత్ నగర్ డివిజన్‌లలో నిత్యం డ్రయినేజీ పొంగిపొర్లుతుం డడంతో సమస్యలపై కాలనీ వాసులు అధికారులపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పక్కన పొంగిపొర్లు తున్న డ్రయినేజీ నీటి వలన బీటీ రోడ్డు పూర్తిగా కోతకు గురై నదికే బీ ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా, ఆరంజ్ హాస్పిటల్ వద్ద, మన్సూరా బాద్ ఆయిల్ మిల్ వద్ద.ఇక పనామ, సుష్మా చౌరస్తా ల వద్ద అయితే మాత్రం నిరంతరం వరదల డ్రయినేజీలు పారుతు న్నాయి. అటుగా వెళ్తున్న పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే అట్టి సమస్యలు పరిష్కరిం చకుండా ఇండ్ల లో పొంగిపొ ర్లుతున్న డ్రయినేజి నీటిని సెప్టిక్ ట్యాంక్‌లతో తొలగిస్తున్నారు. ఇకనైనా వాటర్ వర్క్స్ అధికారులు పొంగిపొ ర్లుతున్న డ్రయినేజి వ్యవస్థ పై చొరవ చూపాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కిడ్నాప్‌కు యత్నించిన నిందితులు అరెస్టు



నవతెలంగాణ-ఘట్కేసర్

భార్య మాజీ ప్రియుడిని కిడ్నాప్‌కు యత్నించి సెల్‌ఫోన్ దోచుకుపోయిన ఓ బీజేపీ నాయకున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన ఘట్కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. కేసు వివరాలను మల్కాజిగిరి డీసీపీ జానకి, ఏసీపీ నరేష్ రెడ్డిలు ఆదివారం వెల్లడించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ బుద్దానగర్‌లో నివాసం ఉంటున్న కీసర సంజీవరెడ్డి కుమారుడు అవినాష్ రెడ్డికి ఎదురుగా ఉంటున్న ఆరోషికా రెడ్డితో 2015లో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. అప్పటి నుంచి ఆమె అతని దగ్గర నుంచి రూ.30 లక్షలు అవసరం నిమిత్తం తీసుకుంది. ఇదిలా ఉండగా 2018లో ఆరోషికా రెడ్డి సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్‌ను వివాహం చేసుకుని అవినాష్ రెడ్డిని పక్కన పెట్టింది. దాంతో డబ్బు తిరిగివ్వాలని అవినాష్ పలుమార్లు డిమాండ్ చేయడంతో ఆమె రూ. 9 లక్షలు తిరిగిచ్చింది. గత కొంత కాలంగా మౌనంగా ఉన్న అవినాష్ తిరిగి డబ్బు లు ఇవ్వాలని డిమాండ్ చేయడం ప్రారంభించాడు. దీంతో ఆరోషికా రెడ్డిని వివాహం చేసుకున్న చక్రధర్ గౌడ్ డబ్బులు ఇస్తానని వాట్సాప్ ద్వారా మేసేజ్ చేయటం ప్రారంభించాడు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఘట్కేసర్ లోని వందన హోటల్ రావాలని అక్కడ డబ్బులు ఇస్తానిని ఫోన్‌లో చెప్పాడు. అతని మాటలు నమ్మిన అవినాష్ ఒంటరిగా వెళ్లాడు. చక్రధర్ కారులో ఇద్దరూ కూర్చుని చర్చి స్తుండగా చక్రధర్ అనుచరులు రాంనగర్‌కు చెందిన మామిళ్ల గౌతమ్ రాజు, మేడ్చల్‌కు చెందిన ఆలిగేటి నర్సింగ్ రావు, పార్శిగుట్టకు చెందిన వినోద్‌లు కారులోకి వచ్చారు. వెంటనే ఫోను లాక్కుని గతంలో ఆరోషికా రెడ్డితో ఉన్న ఫోటోలను డిలిట్ చేయాలని బెదిరించారు. డబ్బులు ఇస్తేగాని డిలిట్ చేయనని అవినాష్ చెప్పాడు. దాంతో అతను ఫోను లాక్కుని కిడ్నాప్ చేసేందుకు కారును కదిలించగా నడస్తున్న కారులోంచి అవినాష్ కిందకు దూకాడు. దీంతో వెంటనే మరల కారులో వేసుకు నేందుకు విఫల యత్నం చేస్తుండగా అక్కడకు స్థానికులు చేరుకోవటంతో పరారయ్యారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా నిందితులు చక్రధర్ గౌడ్, గౌతం రాజు, నర్సింగ్‌రావు, వినోద్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారు ఉపయోగించిన ఎంజీ హెక్టార్ కారు, రాయల్ ఎన్ఫీల్డ్ బైక్, బాధితుడి నుంచి లాక్కున్న ఫోనుతో పాటు మరో 4 సెల్‌ఫోన్‌లను సీజ్ చేశారు. నిందితుడు చక్రధర్‌పై ఇప్పటికే తొమ్మిది కేసులు నమోదై ఉన్నట్టు డీసీపీ చెప్పారు. నిందితుడు చక్రధర్ అనుచరుడు నర్సింగ్ రావుపై మేడ్చల్‌లో మర్డర్ కేసు ఉందన్నారు. తన భార్య ఆరోషిక రెడ్డితో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో పెడుతానని బెదిరించటంతో కిడ్నాప్‌కు యత్నించినట్టు నిందతుడు పేర్కొన్నాడని చెప్పారు. నిందితులను రిమాండ్ తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థులు పోరాడాలి



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-బోడుప్పల్

విద్యార్థులు తమ తరగతి పుస్తకాలతో పాటు, సమాజాన్ని కూడా చదవి, అనేక రుగ్మతలపై పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణా తరగతులు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అంతకు ముందు బోడుప్పల్ కమాన్ నుంచి అర్ కన్వెన్షన్ వరకు విద్యార్థులు ప్రదర్శనతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ ఎగరవేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి అధ్యక్షతన శిక్షణ తరగతుల సభ ప్రారంభం కాగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం పోరాటంలో విద్యార్థులను, యువకులను ఏకం చేసి, బ్రిటిష్ వారిని తరిమిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ దని తెలిపారు. విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ ప్రశ్నించే తత్వాన్ని నేర్పుతుందని, అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన సంఘంలో మీరున్నందుకు గర్వపడాలని అన్నారు. నేడు దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని, కవులు, కళాకారులు, రచయితలపై, ప్రజల కోసం మాట్లాడే వారిపై ఉపా కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. దేశ ప్రజలతో కుల, మతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు.

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాదాల రవి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత విధాతలని, ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతులను ఉపయోగించుకొని, అన్ని విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. నిరంతరం చదువుతూ ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బాలమల్లేష్, సీపీఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్. అశోక్ స్టాలిన్, ఏఐఎస్ఎఫ్ పూర్వ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ. ఉమ మహేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటిక్యాల రామకష్ణ , రెహమాన్, నాగజ్యోతి, నరేష్ ,వెంకటేష్, రఘురాం, క్రాంతి, రాజు, ప్రవీణ్, లెనిన్, రాష్ట్ర నాయకులు,అన్వర్ , హరీష్ , చిన్న , సందీప్ వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సులలో అడ్మిషన్‌కు గడువు పెంపు

నవతెలంగాణ-హయత్‌నగర్

అంబెద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో చదివే డిగ్రీ విద్యార్థులు డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సుల్లో చేరడానికి చివరి తేది జూలై 31, 2023 వరకు గడువు కలదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్ నగర్ ప్రిన్సిపల్ డాక్టర్ జోత్స్నప్రభ, అభ్యాసకుల సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి, విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను ఒఒఒ.ఎతీaశ్రీaశీ-శ్రీaవ.ఉa లో పొందుపర్చినట్లు వెల్లడించారు. ఇంటర్మీడియెట్, నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు , పాలిటెక్నిక్, ఐటీఐ కోర్సులలో 2023 వరకు పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ పొందొచ్చని సూచించారు.తెలుగు, ఇంగ్లీష్ మీడియం లలో చదవవచ్చునని తెలుపుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాలలో ఇంటర్ తత్సమాన అర్హత కలిగిన వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ద్వితీయ, తతీయ సంవత్సర విద్యార్థుల కోర్సు ఫీజు కూడా జూలై 31 వ తేదీ లోపు చెల్లించుకోవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు 7997496295/ 7382929771 ఫోన్ నంబర్ ను సంప్రదించాలన్నారు.



శ్రీశ్రీ నగర్ కాలనీవాసుల నల్లా బిల్లులు మాఫీ

నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాల్టీ కమ్మగూడా 19వ వార్డు పరిధిలోని శ్రీశ్రీ నగర్ కాలనీవాసుల నల్లా బిల్లుల పాత బకాయిలను మాఫీ చేస్తున్నట్టు సోమవారం జలమండలి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ న్నారని కవిత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ గత కొంతకాలంగా శ్రీశ్రీ నగర్ కాలనీ వాసులకు నల్లా కనెక్షన్ ఉండి నీరు సరిగా రాకున్నా నల్లా బిల్లులు వచ్చాయని వాటిని మాఫీ చేయాలని జల మండలి అధికారులకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు 2020 నుంచి ఈ సంవత్సరం మార్చి వరకు పేరుకుపోయిన దాదాపు రూ 12 లక్షల పెండింగ్ బిల్లులను మాఫీ చేశారని తెలిపారు.పాత బకాయిలను మాఫీ చేసినందుకు కాలనీవాసులు అధికారులకు, స్థానిక కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



అభివృద్ధిలో ఆదర్శవంతంగా సైదాబాద్

నవతెలంగాణ-సంతోష్‌నగర్

అభివృద్ధిలో సైదాబాద్ డివిజన్‌ను ఆదర్శవంతంగా నిలుపుతానని డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని పద్మావతి కల్యాణ మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడవలసిన బాధ్యత అధికారులదని కార్పొరేటర్ సూచించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దష్టికి తీసుకురావాలని ప్రజలకు కోరారు. స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. ఏఈ రాజు, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, శరత్, దినేష్, కాలనీ సెక్రటరీ రామరాజు, ఉపాధ్యక్షులు నీరజ పాల్గొన్నారు.

అరవింద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చింతల

నవతెలంగాణ-వనస్థలిపురం



బీఆర్ఎస్ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం ఆయనకు బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవి కుమార్ గుప్తా, కిశోర్, గడల రాజులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్ గుప్తా మాట్లాడుతూ ఎల్బీ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి అనే పేరు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వద్దే నిలిచి పోయిందని తెలిపారు. గత పాలకులు ఏ విధంగా వ్యవహరించారో ప్రజలు గమనించారని, నియోజకవర్గం అభివద్ధి ఉత్తీర్ణం కావాలంటే రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గెలుపొందాలని ఆశ భావం వ్యక్తం చేశారు.

కలిసికట్టుగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయి



నవతెలంగాణ-బోడుప్పల్

కలిసికట్టుగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఒక్క చోట చేరి ఒకే కుటంబం లాగ కలిసి కట్టుగా ఉండటం ఎంతో సంతో షాన్ని ఇస్తుందని శ్రీలక్ష్మి వినాయక రెసిడెన్సీ అపార్ట్మెంట్ నూతన అధ్యక్షుడు సూర్యప్రకాష్ అన్నారు. పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని 3వ డివిజన్ సత్యనారా యణపురం కాలనీ రోడ్ నెంబర్ 7లోని శ్రీ లక్ష్మీ వినాయక రెసిడెన్సీ అపార్ట్మెంట్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా సూర్యప్రకాష్ రావు, ఉపాధ్యక్షులుగా కొమరయ్య, కోశాధికారి ఈ.శ్రీహర్ష లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వినాయక రెసిడెన్సీ అపార్ట్మెంట్ వాసులు బిల్డర్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలను ఆదర్శంగా తీర్చిదిద్దడం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం



- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంగోత్ అనిత నాయక్

నవతెలంగాణ-సంతోష్‌నగర్

రాష్ట్ర అన్నదాతలను ఆదర్శంగా తీర్చిదిద్దడం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని జాతీయ వ్యవసాయ హైదరాబాద్ మలక్ పేట్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంగోత్ అనిత నాయక్ అన్నారు. సోమవారం చైర్ పర్సన్‌ను ఔరంగాబాద్ మహారాష్ట్ర వ్యవసాయదారులు, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రావు కలిశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన వ్యవసాయదారులు కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనితా నాయక్ కు పూలు మాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనిత నాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఉల్లిగడ్డ ధర మహారాష్ట్రలో చాలా తక్కువ గా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో ఉల్లి ధర సరైన గిట్టుబాటు ధర ఉందని చెప్పారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, హోంమంత్రి మహమ్మద్ అలీ ,ఎమ్మెల్యే బాలల, ఇన్‌చార్జి అజాం అలీ ఆదేశం మేరకు మార్కెట్‌లో అన్ని రంగాల్లో వ్యవసాయ దారులకు సరైన ధర అందించడమే లక్ష్యమన్నారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు, రైతు బంధు అందిస్తున్నామన్నారు. అన్ని రంగాల్లో రాణించాలని కేసీఆర్ ముందు చూపుతో అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ వ్యవసాయ జనరల్ సెక్రెటరీ బట్కిరి వివేక్, డైరెక్టర్లు విద్యానంద్, అభిషేక్, నరేష్, రవికుమార్, ఫకీర్ చంద్ రాథోడ్ రైతులు వ్యవసాయదారులు ప్రజాప్రతినిధులు అభిమానులు, పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థినీలను వేధిస్తున్న ముగ్గురి రిమాండ్



నవతెలంగాణ-ఘట్కేసర్

సోషల్ మీడియా ద్వారా కళాశాల విద్యార్థినీలను వేధిస్తున్న ముగ్గురు నిందితులను ఘట్కేసర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సోమవారం మల్కాజిగిరి డీసీపీ జానకి, ఏసీపీ నరేష్ రెడ్డి వివరాలను వెల్లడించారు. అవుషాపూర్‌లోని ఓ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినీలకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వేధింపు కాల్‌లు వస్తున్నాయని, సోషల్ మీడియా ద్వారా అసభ్యకర సందేశాలు వస్తున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుపై ఘట్కేసర్ పోలీసులు దర్యాప్తు జరిపారు. గుంటూరు జిల్లా వట్టి చెరుకు మండలం, కొర్రపల్లి గ్రామానికి చెందిన చొప్పారపు లక్ష్మిగణేష్, తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు చెందిన కొత్తగిరి వీరబాబు, దుర్గరాజులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు చొప్పారపు లక్ష్మి గణేష్ గతంలో కూడా ఆదే కళాశాలకు చెందిన విద్యార్థినీలకు అసభ్యకర మేసేజ్‌లు పంపటాన్ని గుర్తించి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు చెప్పారు. బయటకు వచ్చిన నింది తుడు గూగుల్ యాప్ ద్వారా సేవ్ అయిన నెంబర్లకు మరల మిత్రులు వీరబాబు, దుర్గరాజు లతో కలిసి అస భ్యకర మేసేజ్ పంపటం ప్రారంభించారు. నిందితులను రిమాండ్‌కు తరలించి మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు.

సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ మేయర్‌కు వినతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 15వ డివిజన్ పరిధిలో ఉన్న కాలనీ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్‌కు కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా కాలనీలో సీసీ రోడ్డు, తాగు నీటి పైపులైన్ నిర్మాణ పనులను, ప్యాచ్ వర్క్ పనులు, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.అందుకు డిప్యూటీ మేయర్ త్వరలో కాలనీ సమస్యలను పరిష్కారించడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుదర్శన్ రావు, జే.నిరంజన్, మహేష్,శాంత కుమార్,నర్సింగ రావు, కార్తిక్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ 13వ డివిజన్ పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న దండుగుల సత్తయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న మేయర్ మేయర్, చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బాలు నాయక్ తో కలిసి సత్తయ్య పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవటం జరుగుతుందన్నారు. వారితో పాటు ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, మార్ల బాబు, వరికుప్పల నరేందర్ తదితరులు ఉన్నారు.

యాకూత్‌పురా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి



- రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ అలీ

నవతెలంగాణ-సంతోష్‌నగర్

యాకూత్‌పురా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పాలకవర్గసభ్యులందరిపై ఉందని రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ అలీ పేర్కొన్నారు. సోమవారం యాకూత్ పురా నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి షబ్బీర్ అహ్మద్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు శివ యాదవ్, గౌలిపుర మహంకాళి ఆలయ మాజీ చైర్మెన్ తిరుపతి నర్సింగరావు, శివకుమార్, ఐఎస్ సదన్ డివిజన్ మాజీ అధ్యక్షులు మన్నే శ్రీరంగ స్థానిక నాయకులతో హోం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు విజయవంతం అయినందుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ ఆర్టీఏ హైదరాబాద్‌కు గుండెకాయ లాంటిది

- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం హైదరాబాద్‌కు గుండెకాయ లాంటిదని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమాజిగూడలోని ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయాన్ని సోమవారం మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీఏ పనుల కోసం వచ్చిన వినియోగదారులతో ముచ్చటించారు. రవాణాశాఖ అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని ప్రతి కౌంటర్ వద్దకు వెళ్లారు. వినియోగదారులతో పాటు ఆఫీస్ సిబ్బందితో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ప్రజలు లైసెన్స్‌లతో పాటు వాహనాల రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ ఆఫీసులకు వస్తారని, ఇటువంటి ఆకస్మిక పర్యటన ద్వారా ప్రజల ఇబ్బందులు నేరుగా తెలుసుకోవచ్చన్నారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్ కార్డులు సత్వరమే కార్డుదారులకు అందుతున్నాయో లేదో.. ఆన్‌లైన్ సేవలు ఇంకా ఏమైనా మెరుగుపర్చుకోవడానికి ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నానని చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో ఎం-వ్యాలెట్ వంటి సంస్కరణల వల్ల ఫిజికల్‌గా అవసరం లేకుండా సాఫ్ట్ కాపీ పెట్టుకోవడంతో పాటు కార్యాలయానికి రాకుండా ఆన్‌లైన్‌లోనే అన్ని పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. మంత్రి వెంట రవాణాశాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్ రాజు, కమిషనర్ బుద్ధ ప్రకాశ్‌జ్యోతి, జేటీసీలు సి.రమేష్, మమతా ప్రసాద్, రంగారెడ్డి డీటీసీ ప్రవీణ్ రావు, మేడ్చల్ డీటీవో ఎం.కిషన్, ఆర్టీవోలు ఎల్.రాంచందర్, రఘునందన్ గౌడ్, ఎంవీఐ శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.



షర్ఫుద్దీన్ హమీద్‌ను పరామర్శించిన మంత్రి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



బీఆర్ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ భాయ్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయా ల పాల య్యారనే విషయం తెలుసుకున్న మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ షర్ఫుద్దీన్ త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకొచ్చి ప్రజలకు సేవ చేయాలని, పార్టీకి పనిచేయాలని, ఆయన సేవలు మున్సిపాలిటీకి, పార్టీకి ఎంతో అవసరమన్నారు. మాజీ వక్ బోర్డ్ చైర్మెన్ ఎం.డి. సమీర్, జల్ పల్లి మున్సిపల్ ఉపాధ్య క్షులు అంజద్ ఖాన్, జనరల్ సెక్రటరీ షాకీర్ మీర్జా బేగ్, స్పోక్స్ పర్సన్ సయ్యద్ అబ్దుల్ రావుఫ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు సయ్యద్ ఫిరోజ్, యూత్ ఉపాధ్య క్షులు సయ్యద్ ఫరహాన్, బీఆర్ఎస్ తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు జల్లల లక్ష్మయ్య, తుక్కుగూడ మున్సిపాలిటీ దేవాలయ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్ , డైరెక్టర్ యాదగిరి, నాజర్, తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి

ప్రతిపక్షాల మధ్య బంధం మరింత బలోపేతం కావాలి : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఉద్ఘాటన

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పండి • అమెరికా ముందు మరింతగా సాగిలపడిన మోడీ సర్కార్



న్యూఢిల్లీ : ప్రజాతంత్ర హక్కులు, పౌర స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులకు మన రాజ్యాంగం ప్రసాదించిన హామీలను, మన రిపబ్లిక్ యొక్క లౌకిక, ప్రజాతంత్ర స్వభావాన్ని కాపాడుకునేందుకు ప్రతిపక్షాల మధ్య సహకారం మరింతగా పెంపొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఉద్ఘాటించింది. పార్టీ పొలిట్‌బ్యూరో ఈ నెల 24, 25 తేదీల్లో ఢిల్లీలో సమావేశమై దేశం నేడు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించింది. అనంతరం సోమవారం నాడిక్కడ ఒక ప్రకటన విడుదల చేసింది. పాట్నాలో ఇటీవల జరిగిన ప్రతిపక్ష పార్టీల భేటీ, మణిపూర్ సంక్షోభం, ప్రధాని మోడీ అమెరికా పర్యటన, ఉమ్మడి పౌర స్మృతి, ప్రజా ధనం లూటీ, రాష్ట్రాలకు ఆహారధాన్యాల సరఫరాలో అడ్డంకులు, స్మార్ట్ మీటర్లు, రెజ్లర్ల నిరసన తదితర అంశాలపై పార్టీ తన వైఖరిని ఈ ప్రకటనలో స్పష్టం చేసింది.

అస్సాం పునర్విభజన

2023వ సంవత్సరంలో, 2001 జనాభా లెక్కల ప్రాతిపదికగా కేవలం అస్సాంలోనే అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టడాన్ని పొలిట్‌బ్యూరో వ్యతిరేకిస్తోంది. పునర్విభజన కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయ కుండానే, పాలక బీజేపీ రాజకీయ లక్ష్యా లను మరింత ముందుకు తీసుకెళ్ళేం దుకు గానూ ఎన్నికల కమిషనే ఈ ప్రక్రియను చేపట్టిందన్నది సుస్పష్టం.

కేంద్ర కమిటీ సమావేశం

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ తదుపరి సమావేశం ఆగస్టు 4,5,6 తేదీల్లో న్యూఢిల్లీలో ఉంటుంది.



పాట్నా సమావేశం


బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఆహ్వానం మేరకు జూన్ 23న పాట్నాలో 15 ప్రతిపక్ష పార్టీలు సమావేశమయ్యాయి. మన రిపబ్లిక్ లౌకిక ప్రజాస్వామ్య స్వభావాన్ని, ప్రజాస్వామ్య హక్కులు, పౌర స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులకు మన రాజ్యాంగం ఇస్తున్న హామీలను పరిరక్షించేందుకు ప్రతిపక్ష పార్టీల మధ్య సహకారం నెలకొనాల్సిన అవసరం వుందని సిపిఎం నొక్కి చెప్పింది. జాతీయ స్థాయిలో ఆందోళన కలిగించే కీలకాంశాలపై అఖిల భారత స్థాయిలో ప్రతిపక్ష పార్టీలన్నీ సంయుక్తంగా ప్రచారాలు నిర్వహించాలని, వేగంగా క్షీణిస్తున్న ప్రజల జీవనోపాధి అంశాలపై ఉమ్మడిగా నిరసన కార్యాచరణలు చేపట్టాలని సిపిఎం ప్రతిపాదించింది. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాల ఓట్లలో చీలిక నుండి బిజెపి ప్రయోజనాలు పొందే అవకాశాన్ని వీలైనంత వరకు తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్రాల స్థాయిలో ప్రతిపక్ష పార్టీల మధ్య చర్చలు మొదలుకావాలి.

మణిపూర్

మే 3న ప్రారంభమై గత ఏడు వారాలుగా అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్న జాతుల హింస పట్ల పొలిట్‌బ్యూరో ఆందోళన వ్యక్తంచేస్తున్నది. పరిస్థితిని అదుపు చేయడంలో డబుల్ ఇంజన్ల బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. అక్కడి పరిస్థితులపై కనీసం వ్యాఖ్యానించడానికి కూడా ప్రధాని మోడీ తిరస్కరించారు ! హింస ప్రారంభమైన 26 రోజుల తర్వాత మే 29న కేంద్ర హోం మంత్రి పర్యటించారు. కానీ అక్కడ శాంతి భద్రతల పరిస్థితులను చక్కదిద్దేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మణిపూర్‌లో నెలకొన్న పరిస్థితులను సమర్థవం తంగా నియంత్రించలేని, పైగా ఉదాసీనంగా వ్యవహరించిన బీరేన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం తిరస్కరించడంతో కేంద్ర హోం మంత్రి ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశం వల్ల ఎలాంటి ఫలితం లేకపోయింది. తక్షణమే మణి పూర్‌లో హింసను విరమించి, సాధారణ పరిస్థితులను పునరు ద్ధరించాలని పొలిట్ బ్యూరో పిలుపిచ్చింది.

ఉమ్మడి పౌర స్మృతి

ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి) అంశంపై లా కమిషన్ మళ్ళీ చర్చలు, సంప్రదింపులు ప్రారంభించింది. గత లా కమిషన్ కూడా ఇదే తరహా ప్రక్రియ చేపట్టి, "ఈ తరుణంలో యుసిసి అవసరం లేదు, వాంఛనీయం కూడా కాదు." అని 2018లో నిర్ధారణకు వచ్చింది. సిపిఎం ఈ వైఖరిని బలపరిచింది. ఏకరూప తను సమానత్వంతో సమం చేయలేం. అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలకు సమాన హక్కులు కావాలని పోరాడడంలో సీపీఐ(ఎం) ఎప్పుడూ ముందుంటుంది. అన్ని కమ్యూనిటీలకు చెందిన స్త్రీ, పురుషుల క్రియాశీలమైన ప్రజాస్వామిక భాగస్వామ్యంతో, వివిధ కమ్యూనిటీలకు వర్తించే వ్యక్తిగత లేదా సాంప్రదాయ చట్టాలను సంస్కరించడం ద్వారా దీన్ని మరింత ముందుకు తీసుకెళ్ళవచ్చు.



ప్రజా ధనం లూటీని చట్టబద్ధం చేయడం

పెద్ద మొత్తంలో రుణాలు తీసుకుని, తిరిగి చెల్లించే సామర్థ్యం వున్నా కూడా చెల్లించడానికి తిరస్కరించే విల్‌ఫుల్ డీఫాల్టర్లు (ఉద్దేశ్యపూర్వక ఎగవేత దారులు) చేసే ప్రజా పొదుపు మొత్తాల దోపిడీని చట్టబద్ధం చేస్తూ ఆర్‌బిఐ తీసుకొచ్చిన సర్క్యులర్‌ను ఉపసంహరించాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. ఇటువంటి ఎగవేతదారులు బ్యాంకులతో రాజీ పరిష్కారం కుదుర్చుకోవడానికి ఆర్‌బిఐ సర్క్యులర్ అనుమతిస్తోంది. అటువంటి వ్యక్తుల ఆస్తులను జప్తు చేసి, వాటి నుండి బ్యాంక్ రుణాలను పూర్తిగా రికవరీ చేయాలి.

రాష్ట్రాలకు బియ్యం సరఫరా పునరుద్ధరణ

రాష్ట్ర ప్రభుత్వాలకు బియ్యం అమ్మరాదని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)ని మోడీ ప్రభుత్వం ఆదేశించిన తీరు అత్యంత నిరంకుశమైనది, అప్రజాస్వామికమైనది. ఉపశమనం కలిగించేందుకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బీజేపీయేతర ప్రభుత్వాలను అడ్డుకోవడానికే ఈ చర్య ఉద్దేశించబడింది.

ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల ప్రాజెక్టు రద్దు

విద్యుత్ వినియోగదారుల కొరకు ముందస్తు బిల్లుల చెల్లింపు ఏర్పాట్లతో తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్ల ప్రాజెక్టును మోడీ ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకాన్ని అమలు చేయాలని, తద్వారా విద్యుత్ పంపిణీ బాధ్యత నుండి వైదొలగి, గరిష్ట స్థాయిలో లాభాలు కోసం ప్రైవేటు కార్పొరేట్లకు విద్యుత్ పంపిణీని అప్పగించాలంటూ అనేక రాష్ట్రాలపై ఒత్తిడి తీసుకొచ్చింది. ఈ చర్యలు పేదలపై, రైతులపై భరించలేని భారాన్ని మోపుతాయి. అందువల్ల తక్షణమే ఈ ప్రాజెక్టును రద్దు చేయాలి.

ఎన్ఎఫ్‌హెచ్ఎస్ సర్వే నుండి వైకల్యానికి సంబంధించిన ప్రశ్నలు మినహాయింపు

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6 నుండి వైకల్యానికి సంబంధించిన ప్రశ్నలను తొలగించడం పట్ల పొలిట్‌బ్యూరో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. గత రౌండ్‌లో వేసిన ప్రశ్నలు లోపభూయిష్టంగా వున్నప్పటికీ, ఈసారి మొత్తంగా వాటిని తొలగించడమనేది తిరోగమన చర్య. ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6లో వైకల్యానికి సంబంధించిన ప్రశ్నలను చేర్చాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది.

పశ్చిమ బెంగాల్ పంచాయితీ ఎన్నికలు

పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో జరుగుతున్న పంచాయితీ ఎన్నికల్లో ఎప్పటిలాగే ఆనవాయితీగా పెద్ద ఎత్తున హింసాకాండ, భయోత్పాతం నెలకొన్నాయి. కొనసాగుతున్న ఈ ఎన్నికల్లో ఇప్పటికే 10మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో సిపిఎం యువ కార్యకర్త కామ్రేడ్ మన్సూర్ ఆలమ్ కూడా వున్నారు.

ఇటువంటి హింస, భయోత్పాత రాజకీయాలు నెలకొన్నప్పటికీ, ప్రజాస్వామ్యాన్ని ఇలా హత్య చేయడాన్ని పశ్చిమ బెంగాల్ ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. ప్రజా పంచాయితీలు పెట్టడానికి ధైర్యంగా ముందుకొస్తున్నారు. గత పంచాయితీ ఎన్నికల్లో కనివినీ ఎరుగని రీతిలో భయోత్పాతం నెలకొనడంతో 34శాతం సీట్లలో ఎలాంటి పోటీ లేకుండా పోయింది. ఈసారి అటువంటి భయాందోళనలను ప్రతిఘటిస్తూ, ఈ ఎన్నికల్లో పోటీ లేకుండా పోయిన సీట్ల సంఖ్య గణనీయంగా దాదాపు మూడింట రెండు వంతులు తగ్గిపోయింది.

రెజ్లర్ల నిరసన



తమపై లైంగిక వేధింపులకు సంబంధించి మహిళా రెజ్లర్లు ప్రాథమిక సాక్ష్యాధారాలు అందచేసినప్పటికీ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపిని మోడీ ప్రభుత్వం, బీజేపీ నిస్సిగ్గుగా సమర్థించుకోవడం చూస్తుంటే తమ మద్దతుదారులను ఎలాగైనా కాపాడుకోవాలనే కృత నిశ్చయం వారి చర్యలో ప్రతిబింబిస్తోంది. బాధితురాలిపై ఒత్తిడి తీసుకొచ్చి, ఆమె తన ప్రకటన ఉపసంహరించుకునేలా చేసేందుకై నిందితుడికి కావాల్సిన సమయం ఇచ్చేందుకు గానూ పోస్కో కింద అభియోగాలు నమోదు చేయడంతో పాటు కేసులో దర్యాప్తులను ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేసే చర్యలన్నీ చేపట్టారు. ఇకపై లైంగిక వేధింపులు ఎదుర్కొనే మైనర్లయిన బాధితులు ఫిర్యాదులు చేసే అన్ని కేసులకు దీనివల్ల తీవ్రమైన పర్యవసానాలు వుంటాయి. నిందితుడైన ఎంపీని ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే అరెస్టు చేయాలన్న డిమాండ్‌ను సిపిఎం పునరుద్ఘాటించింది.

ప్రధాని మోడీ అమెరికా పర్యటన



తాజాగా అమెరికాలో ప్రధాని మోడీ జరిపిన అధికార పర్యటనతో, అమెరికా సామ్రాజ్యవాదానికి జూనియర్ భాగస్వామిగా భారత్ మరింతగా సాగిలపడేలా బంధాన్ని ముడివేసుకుంది. సంయుక్తంగా జిఇ-ఎఫ్ 414 జెట్ ఇంజన్లను తయారు చేయడంతో సహా ఈ పర్యటనలో కుదిరిన రక్షణ ఒప్పందాలు, అమెరికా 'ప్రధాన రక్షణ భాగస్వామి'గా భారత్ గతంలో కుదుర్చుకున్న ప్రధాన సైనిక, రక్షణ ఒప్పందాలన్నింటి కన్నా మిన్నగా వున్నాయి. ప్రపంచ గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని తహతహ లాడుతున్న అమెరికా, చైనాను ఏకాకిని చేసేందుకు భారత్‌ను కీలకమైన వ్యూహాత్మక, సైనిక భాగస్వామిగా చూస్తోంది. మోడీ ప్రభుత్వ నేతృత్వంలో భారత్‌లో మానవ హక్కుల ఉల్లంఘన, ప్రజాస్వామ్య క్షీణత వంటి అంశాలను ప్రస్తావించేందుకు బైడెన్ ప్రభుత్వం తిరస్కరించడం విస్తృతంగా విమర్శలకు గురైంది. చివరకు అమెరికా మాజీ అధ్యక్షుడు బారక్ ఒబామా కూడా ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేశారు. మానవ హక్కులు, ప్రజాస్వామ్యంపై మోడీ ప్రభుత్వ రికార్డు పట్ల అమెరికా కాంగ్రెస్‌కు చెందిన 75మంది సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ వాటిని ప్రస్తావించారు.

ఆటలు

ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ మరో మూడు నెలల్లో షురూ కానుండగా.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇప్పుడు షెడ్యూల్ విడుదల చేసేందుకు సిద్ధమైంది. సాధారణంగా ఐసీసీ ఈవెంట్లకు ఓ ఏడాది ముందుగానే షెడ్యూల్‌ను ప్రకటిస్తారు. అంతర్జాతీయ అభిమానులు, ఇతర కమర్షియల్ అంశాలను గమనంలో ఉంచుకుని ఇది జరుగుతుంది. కానీ, 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ప్రాతినిధ్యం, పోటీపడే వేదికలపై పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయుటంతో విపరీత జాప్యం చోటుచేసుకుందని తెలుస్తుంది. ఐసీసీ, సభ్య దేశాలు ముసాయిదా షెడ్యూల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో.. నేడు ముంబయిలో జరిగే ఐసీసీ ఈవెంట్‌లో ప్రపంచకప్ షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించనున్నారు.



షెడ్యూల్‌లో మార్పుల్లేవ్!

- నేడు వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల
- ప్రపంచకప్‌కు 100 రోజుల కౌంట్‌డౌన్

నవతెలంగాణ-ముంబయి

ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐసీసీ 2023 మెన్స్ వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ ఎట్టకేలకు విడుదల కానుంది. 12 వేదికల్లో ప్రపంచ కప్ మ్యాచులను షెడ్యూల్ చేసిన బీసీసీఐ.. ఈ మేరకు ముసాయిదా షెడ్యూల్‌ను ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసీసీ)తో పంచుకుంది. ముసాయిదా షెడ్యూల్‌ను సభ్య దేశాలతో పంచుకున్న ఐసీసీ.. అభ్యంతరాలు తెలిపేందుకు గడువు ఇచ్చింది. అభ్యంతరాలపై ఐసీసీలో చర్చ అనంతరం.. నేడు ముంబయిలో జరిగే అధికారిక కార్యక్రమంలో ప్రపంచకప్ షెడ్యూల్‌ను ప్రకటించనున్నారు. ఐసీసీ ప్రతినిధులు, బీసీసీఐ ఆఫీస్ బేరర్లు వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ ప్రకటించే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఇక వన్డే వరల్డ్‌కప్‌కు 100 రోజుల కౌంట్‌డౌన్‌ను సైతం ఐసీసీ, బీసీసీఐ నేడు షురూ చేయనున్నాయి.

అహ్మదాబాద్‌లోనే..!

భారత్, పాకిస్థాన్ క్రికెట్ అభిమానులతో పాటు మార్కెట్ వర్గాలు ఎదురు చూస్తున్న మ్యాచ్ దాయాదుల సమరం. ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించటంతో భారత్, పాకిస్థాన్ క్రికెట్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌ల్లో పోటీపడటం లేదు. ఐసీసీ, ఏసీసీ ఈవెంట్లలోనే పొరుగు దేశాలు పోటీపడుతున్నాయి. అక్టోబర్ 15న అహ్మదాబాద్ వేదికగా భారత్, పాకిస్థాన్ మ్యాచ్ షెడ్యూల్ చేశారు. అయితే దీనిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. రాజకీయ కారణాల రీత్యా అహ్మదాబాద్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడలేమని చెన్నై, బెంగళూర్, కోల్‌కతలలో ఒక వేదికపై ఓ మ్యాచ్‌ను ఏర్పాటు చేయాలని పీసీబీ కోరింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) పేర్కొన్న రాజకీయ కారణాలతో ఐసీసీ ఏకీభవించలేదని తెలుస్తుంది. అహ్మదాబాద్‌లోని మొతెరా మైదానం సామర్థ్యం 1.30 లక్షలు. మరే స్టేడియంలోనూ ఈ స్థాయిలో సీటింగ్ సామర్థ్యం లేదు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు మైదానం నిండిపోనుండటంతో.. టికెట్ అమ్మకాల సొమ్మును వదులుకునేందుకు ఐసీసీ ఏమాత్రం సుముఖంగా లేదు. దీనితో పాటు ఆఫ్ఘనిస్థాన్‌తో మ్యాచ్‌ను చెన్నైలోని ఎం.ఏ చిదంబరం స్టేడియంలో, ఆస్ట్రేలియాతో మ్యాచ్‌ను బెంగళూర్‌లోని చిన్నస్వామి స్టేడియంలో షెడ్యూల్ చేయటం పట్ల సైతం పీసీబీ అభ్యంతరం వ్యక్తం చేసింది. స్పిన్ సానుకూల పిచ్‌లపై నాణ్యమైన స్పిన్నర్లు కలిగిన ఆఫ్ఘనిస్థాన్‌తో ఆడేందుకు పీసీబీ నిరాకరించింది. కానీ పీసీబీ ఈ అభ్యంతరాలను సైతం ఐసీసీ కొట్టిపారేసినట్టు కనిపిస్తుంది.



ఉప్పల్‌కు ఆ భాగ్యం లేనట్టే?

బీసీసీఐ రూపొందించిన ముసాయిదా షెడ్యూల్‌కు ఎటువంటి మార్పులు లేకుండా ఐసీసీ ఆమోదించినట్టు సమాచారం. దీంతో హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి (ఉప్పల్) భారత్ మ్యాచ్‌కు ఆతిథ్యం అందించే అవకాశం లేనట్టే. క్రికెట్‌ను అమితంగా ఆరాధించే నగరాల్లో హైదరాబాద్ ఒకటి. ఇక్కడ ఎప్పుడు అంతర్జాతీయ మ్యాచులు జరిగినా... స్టేడియం నిండుకుండను తలపిస్తుంది. ఇటీవల ఐపీఎల్ మ్యాచుల్లోనూ హైదరాబాద్‌లో విపరీత ఆదరణ లభించింది. భారత జట్టుకు సైతం హైదరాబాద్‌లో తిరుగులేని రికార్డు ఉంది. అయినా, భారత మ్యాచ్‌ను హైదరాబాద్‌కు కేటాయించలేదు. ఆఖరు నిమిషంలో షెడ్యూల్‌లో మార్పులు జరిగితే మినహా.. హైదరాబాద్ అభిమానులకు నిరాశే. ఇదిలా ఉండగా, పాకిస్థాన్ క్రికెట్ జట్టు మ్యాచులకు హైదరాబాద్ వేదిక కానున్న సంగతి తెలిసిందే. ప్రపంచకప్ వేటకు వారం, పది రోజుల ముందే భారత్‌కు రానున్న పాకిస్థాన్ జట్టు.. హైదరాబాద్ కేంద్రంగా సాధన చేయనుంది. అక్టోబర్ 6, అక్టోబర్ 12న క్వాలిఫయర్ టోర్నీ నుంచి వచ్చిన జట్లతో పాకిస్థాన్ ఆడనుంది. ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్లలో కనీసం రెండు జట్ల మ్యాచులు సైతం హైదరాబాద్‌లో చోటుచేసుకునే అవకాశం ఉంది. నేడు తుది షెడ్యూల్ బయటకు వస్తే హైదరాబాద్ ఏ మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనుందో తేలిపోనుంది.

12 వేదికలు

2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ ఆరంభ మ్యాచ్ అక్టోబర్ 5న జరుగనుండగా.. ఫైనల్ నవంబర్ 19న అహ్మదాబాద్ వేదికగా షెడ్యూల్ చేశారు. వన్డే వరల్డ్‌కప్‌కు 12 వేదికలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అహ్మదాబాద్, బెంగళూర్, చెన్నై, న్యూఢిల్లీ, ధర్మశాల, గువహటి, హైదరాబాద్, ఇండోర్, కోల్‌కత, రాయ్‌పూర్, రాజ్‌కోట్‌లు ప్రపంచకప్ మ్యాచులకు వేదికలుగా నిలువనున్నాయి. ఈ స్టేడియాల్లో ప్రపంచ శ్రేణి సదుపాయాలు, ఆధునీకరణ పనుల కోసం బీసీసీఐ భారీగా నిధులు వెచ్చించనుంది.

చివరగా.. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌ను భారీ స్థాయిలో నిర్వహించేందుకు బీసీసీఐ రంగం సిద్ధం చేస్తోంది. అక్టోబర్ 15న అహ్మదాబాద్‌లో దాయాదుల సమరానికి భారత ప్రధాని నరేంద్ర మోడీతో పాటు పాకిస్థాన్ ప్రధానిని సైతం ఆహ్వానించనుంది. బీసీసీఐ ఆఫీస్ బేరర్లు స్వయంగా ఇరు దేశాల ప్రధానమంత్రులకు మ్యాచ్ ఆహ్వానం అందించే అవకాశం కనిపిస్తుంది.

నవచిత్రం

విలువైన ఉంగరం దొరికితే?

శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'భాగ్ సాలే'. నేహా సోలంకి నాయిక. ప్రణీత్ బ్రాహ్మండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై బిగ్ బెన్, సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కళ్యాణ్ సింగనమల నిర్మించారు.



శ్రీ సింహా కోడూరి

జూలై 7న ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను హీరో కార్తికేయ విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత అర్జున్ దాస్యన్ మాట్లాడుతూ, 'శ్రీ సింహాకు పేరు తెచ్చే సినిమా అవుతుంది. సురేష్ డిస్ట్రిబ్యూషన్స్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నాం' అని అన్నారు.

'మంచి ఫన్‌తో ఎంటర్‌టైనింగ్‌గా రెండు గంటల సమయం సరదాగా తెలియకుండా గడిచిపోయే సినిమా' అని సంగీత దర్శకుడు కాలభైరవ తెలిపారు. దర్శకుడు ప్రణీత్ మాట్లాడుతూ, 'ఇది పూర్తిగా హైదరాబాద్ బేస్డ్ మూవీ. మంచి ఇరానీ ఛాయ్ లాంటి సినిమా మాది' అని చెప్పారు. హీరో శ్రీ సింహా కోడూరి మాట్లాడుతూ, 'విలువైన ఉంగరం దొరకడం వల్ల ఇందులో నా జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది అనేది ఆసక్తికరంగా ఉంటుంది' అని తెలిపారు.

ఫస్ట్‌లవ్‌ని గుర్తు చేస్తుంది

ఆర్యన్‌గౌరా, మిస్టీ చక్రవర్తి జంటగా నటించిన చిత్రం 'ఓ సాథియా'. తన్విక- జశ్విక క్రియేషన్స్ పతాకంపై నూతన దర్శకురాలు దివ్య భావన దర్శకత్వంలో నిర్మాతలు చందన కట్టా, సుభాష్ కట్టా నిర్మించారు. ఈ మూవీ జూలై 7న పాన్ ఇండియా లెవెల్‌లో భారీగా విడుదల కాబోతోంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ వేడుకలో నిర్మాత కె.ఎస్.రామరావు ఈ చిత్ర ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా హీరో ఆర్యన్ మాట్లాడుతూ, 'హీరో అవ్వాలనే కల ఈ సినిమాతో తీరింది. నిర్మాతకి కథ చెప్పినప్పుడు ఇల్లు కట్టుకోవడానికి దాచుకున్న డబ్బులు నన్ను నమ్మి ఈ సినిమాపై పెట్టారు. ఆయన కోసం ఈ సినిమా హిట్ అవ్వాలి' అని తెలిపారు. 'ఈ సినిమా ఫలితం ప్రేక్షకుల చేతుల్లోనే ఉంది' అని హీరోయిన్ మిస్టీ చక్రవర్తి చెప్పారు. నిర్మాత సుభాష్ మాట్లాడుతూ,' సినిమాని రిలీజ్ చేస్తున్న యుఎఫ్ఓ సంస్థకి చాలా థ్యాంక్స్. ఈ సినిమా చూశాక అందరికి తమ ఫస్ట్ లవ్ గుర్తుకు రావడం ఖాయం' అని అన్నారు.



మిస్టీ చక్రవర్తి, ఆర్యన్‌గౌరా

సరికొత్త అనుభూతినిచ్చే సినిమా

డైరెక్టర్ నీలకంఠ రూపొందించిన కొత్త సినిమా 'సర్కిల్'. సాయి రోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా, రిచా పనై, నైనా కీలక పాత్రల్లో నటించారు. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎమ్.వి శరత్ చంద్ర, టి సుమలత అన్నిత్ రెడ్డి, వేణు బాబు అడ్డగడ నిర్మించారు. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా జూలై 7న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు నీలకంఠ మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అరుంధతి పాత్రలో రిచా పనై కనిపిస్తుంది. తనకు నచ్చిన లైఫ్ స్టైల్‌లో జీవించే అమ్మాయి. అలాగే అర్షిణ్ కూడా తొలిసారి తెలుగు సినిమా చేస్తున్నా, బాగా నటించింది. రాజసం మన పుట్టుకతో వస్తుందని చెప్పే పాత్ర తనది. సాయి రోనక్ తన కెరీర్‌లో బెస్ట్ పర్మార్మెన్స్ ఇచ్చాడు. బాబా భాస్కర్ ది కీలక పాత్ర. సర్కిల్ థ్రిల్లర్ జోనర్‌లో ఓ మంచి అనుభూతిని పంచే సినిమా అవుతుంది' అని చెప్పారు.



రిచాపనై, సాయి రోనక్, అర్షిణ్ మెహతా

భిన్న కథతో మిస్టేక్

'రామ్ అసుర్' సినిమాతో హీరోగా కూడా మెప్పించిన అభినవ్ సర్దార్ తాజాగా 'మిస్టేక్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. కొరియోగ్రాఫర్ భరత్ కొమ్మాలపాటి దర్శకత్వంలో అభినవ్ సర్దార్ హీరోగా ఆయన సొంత నిర్మాణంలో ఎఎస్‌పి బ్యానర్ పై ఈ సినిమా రూపొందుతోంది.



అభినవ్ సర్దార్, షాని

పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను పూర్తి చేసుకుని రిలీజ్‌కి సిద్ధంగా ఉంది. లేటెస్ట్‌గా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ వేడుకకు హీరో శ్రీకాంత్ ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'ఈ సినిమా మీద సర్దార్‌కి మంచి కాన్ఫిడెన్స్ ఉంది. ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుంది' అని తెలిపారు. 'డైరెక్టర్ భరత్ కథ చెప్పగానే ఈ సినిమాకు ఓకే చెప్పాను. అందర్నీ మెప్పించే సినిమా ఇది. ఇందులో కథ, కథనం, పాత్రలు అన్ని మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తాయి' అని హీరో, నిర్మాత అభినవ్ సర్దార్ అన్నారు.

డైరెక్టర్ భరత్ కొమ్మాలపాటి మాట్లాడుతూ,'ఈసినిమా నెక్స్ మంత్ రానుంది. అందరి సహకారంతో సినిమా చాలా బాగా వచ్చింది. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం అని గర్వంగా చెప్పగలను' అని తెలిపారు.

సంగీత దర్శకులు ఆర్.పి. పట్నాయక్ ఒక సాంగ్ లాంచ్ చేశారు. ఆయన మాట్లాడుతూ,'డైరెక్టర్ భరత్ క్రియేటివిటీ బాగుంటుంది. పాట చాలా బాగుంది. సర్దార్‌కి ఈ సినిమాతో హిట్ ఖాయం' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

గురుకుల పీఈటీలకు వెంటనే పోస్టింగ్‌లివ్వాలి

- టీఎస్‌పీఎస్సీ ముందు అభ్యర్థుల నిరసన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల్లో ప్రకటించిన పీఈటీ పోస్టులకు తుదిజాబితాను వెంటనే ప్రకటించి పోస్టింగ్‌లు ఇవ్వాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యాలయం ముందు వారు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. 1:1 జాబితాను ప్రకటించాలని కోరారు. గురుకులాల్లో టీచర్ల పోస్టుల భర్తీ కోసం 2017లో టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అదే ఏడాది సెప్టెంబర్‌లో పరీక్ష రాస్తే 2018, మార్చిలో ఫలితాలను విడుదల చేసిందని చెప్పారు. ఆ ఏడాది మేలో 1:2 నిష్పత్తి ప్రకారం టీఎస్‌పీఎస్సీ ఎంపిక జాబితా ప్రకటించిందని అన్నారు. ఆరేండ్లయినా తుదిజాబితాను ప్రకటించడం లేదని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ ఇంకా కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. 616 కుటుంబాల్లో వెలుగులు ప్రసాదించాలని విజ్ఞప్తి చేశారు.

26,226 మంది విద్యార్థులకు 1.1 లక్షల నోట్ పుస్తకాల పంపిణీ

- పై ఇంటర్నేషనల్ విరాళం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కర్నాటక, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని 26,226 మంది విద్యార్థులకు 1.1 లక్షల నోట్ పుస్తకాలను కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద పంపిణీ చేసినట్టు పై ఇంటర్నేషనల్ ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ వ్యవస్థాపకులు, ఎండీ రాజ్‌కుమార్ పై, డైరెక్టర్లు మీనా ఆర్ పై, రాహుల్ ఆర్ పై, గురుప్రసాద్ పై, ఉత్తమ్‌కుమార్ పై , పుష్పా పై, జయశ్రీ పై సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 17 ఏండ్లుగా పై సంస్థ అంకితభావంతో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నదని వివరించారు. తుంకూర్, మైసూర్, ఉడుపి, మంగళూరు, కేరళ, హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో నాలుగు వేల మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలను అందించామని పేర్కొన్నారు. పర్యావరణం, వృద్ధుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కోటి మొక్కలను నాటామని వివరించారు. వెయ్యిమంది వృద్ధులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన జీవితాన్ని కల్పించామని తెలిపారు.

రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు చేయండి : సీఎస్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జులై 4వ తేదీ హైదరాబాద్ పర్యటన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. సోమవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై ఆమె వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. డీజీపీ అంజనీకుమార్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సునీల్‌శర్మ, అర్వింద్‌కుమార్, హోమ్‌శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, జైళ్లు, ఫైర్ సర్వీసుల డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, కార్యదర్శులు శేషాద్రి, శ్రీనివాసరాజు, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్‌రవీంద్ర, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ బీ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రపతి జులై 4వ తేదీ సాయంత్రం అల్లూరి సీతారామరాజు 125వ జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం జరిగే మార్గాల్లో రోడ్ల మరమ్మతులు, బారికేడింగ్ ఏర్పాటు చేసి, బందోబస్తు చేపట్టాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య బందాలను నియమించడం, పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాలన్నారు.

ఎన్ని ముస్లిం దేశాలపై దాడి చేసారో గుర్తు చేసుకోండి

- ఒబామా వ్యాఖ్యలను ఖండించిన రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ : భారత్‌లో మైనార్టీ హక్కులపై భయాందోళనలు వ్యక్తం చేస్తూ అమెరికా మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా చేసిన వ్యాఖ్యలను సోమవారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా ఖండించారు. 'ప్రపంచంలో నివసించే ప్రజలందర్నీ కుటుంబ సభ్యులుగా భావించే ఏకైక దేశం భారత్ అని ఒబామా మర్చిపోకూడదు. ఒబామా ఎన్ని ముస్లిం దేశాల పై దాడి చేశారో కూడా ఆలోచించాలి' అని జమ్మూలో జరిగిన కార్యక్రమంలో సింగ్ విమర్శించారు. కేవలం రాజకీయ కారణాలతోనే ఒబామా ఈ విమర్శలు చేశారని రాజ్‌నాథ్ అన్నారు. భారత్-అమెరికా మధ్య సంబంధాలు గతంలో కంటే ఇప్పుడు మరింతగా బలపడ్డాయని తెలిపారు. ఒబామా వ్యాఖ్యలను ప్రతిపక్ష పార్టీలు కూడా ఖండించాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇటీవల 'వార్ ఆన్ టెర్రర్' అనే ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఒబామా ఈ వ్యాఖ్యలు చేశారు. ఒబామా వ్యాఖ్యలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర బీజేపీ నాయకులు ఇప్పటికే ఖండించారు.

గ్రేటర్ నోయిడాలో 28న విజయోత్సవం

- ఏఐకేఎస్ నేతలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో 61 రోజుల రైతుల పోరాటం తరువాత పరిశ్రమల శాఖ మంత్రి నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిందని ఏఐకేఎస్ నాయకులు తెలిపారు. సోమవారం నాడిక్కడ ఏఐకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఉపాధ్యక్షుడు హన్నన్ మొల్లా, కోశాధికారి పి.కృష్ణప్రసాద్, రైతు పోరాటానికి నాయకత్వం వహించిన నేతలు రూపేష్ వర్మ, వీర్‌సింగ్ నగర్, బ్రహ్మపాల్ సుబేదార్, సురేశ్ ముఖ్య, నిషాత్ రావల్, మహరాజ్‌సింగ్ ప్రధాన్ మాట్లాడుతూ నోయిడా పోరాటాన్ని విచ్ఛిన్నం చేసేందుకు 20 రోజుల పాటు నాయకులను జైల్లో పెట్టి లాఠీచార్జి చేసి యోగి ప్రభుత్వం మోకరిల్లాల్సి వచ్చిందన్నారు. డిమాండ్‌లన్నింటినీ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఆమోదించిందని, చారిత్రాత్మక పోరాట విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపిందని తెలిపారు. ఈ వేడుకలను బుధవారం గ్రేటర్ నోయిడాలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. ఈనెల 28న గ్రేటర్ నోయిడాలో, జూలై 10న రాష్ట్రాల్లోనూ విజయోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. "ఈ నెల 30న నోటిఫికేషన్‌తో కమిటీ ఏర్పాటు అమల్లోకి రానుందని, చైర్మెన్‌గా మంత్రితో పాటు గ్రేటర్ నోయిడాకు చెందిన ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పారిశ్రామికాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, అథారిటీ సీఈవోలు కూడా కమిటీలో ఉంటారు. ఏడు నుంచి పదకొండు మంది రైతు నాయకులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. కమిటీ తన నివేదికను జూలై 15లోగా సమర్పించాలి. పదమూడేళ్ల క్రితం, గ్రేటర్ నోయిడా డెవలప్‌మెంట్ అథారిటీ స్వాధీనం చేసుకున్న భూమిని జాబితా చేయడం, బాధితులకు చట్టపరమైన పరిహారం, పునరావాసం, నలభై చదరపు మీటర్ల భూమిని నిర్ధారించడం వంటి గ్రేటర్ నోయిడా డెవలప్‌మెంట్ అథారిటీ డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించవలసి వచ్చింది" అని తెలిపారు.

లెఫ్టినెంట్ జనరల్‌తో సహా ముగ్గురు అధికారుల్ని తొలగించిన పాక్

ఇస్లామాబాద్ : మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు తరువాత జరిగిన హింసాకాండను నిరోధించడంలో విఫలమైనందుకు లెఫ్టినెంట్ జనరల్‌తో సహా ముగ్గురు అధికారుల్ని పాకిస్థాన్ సైన్యం తొలగించింది. అలాగే ముగ్గురు మేజర్ జనరల్‌లు, ఏడుగురు బ్రిగేడియర్‌లపై కూడా చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని పాక్‌సైన్యం సోమవారం వెల్లడించింది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు తరువాత మే 9న పిటిఐ పార్టీ మద్దతుదారులు పాక్‌లోని వివిధ సైనిక స్థావరాలపై దాడికి దిగి వాటిని ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో పాక్ సైన్యం ప్రతినిధి మేజర్ జనరల్ అర్షద్ షరీఫ్ మాట్లాడుతూ ఇప్పటికే అధికారులపై క్రమశిక్షణా చర్యలు పూర్తయ్యాయని చెప్పారు. అలాగే, మే 9న జరిగిన హింసాకాండలో పాల్గొన్న వారందరూ రాజ్యాంగం, చట్ట ప్రకారం శిక్షించబడతారని కూడా షరీఫ్ చెప్పారు.

అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఖండిద్దాం !

ప్యాంగాంగ్ వీధుల్లో లక్షలాదిమంది ప్రదర్శన

- ప్రతీకారం తీర్చుకుంటామని ప్రతినలు



ప్యాంగాంగ్ : అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఉత్తర కొరియా ప్రజలు తీవ్రంగా ఖండించారు. యుద్ధానికి ప్రతీకారం తీర్చుకుంటామని ప్రతిన బూనారు. ఆదివారం దాదాపు లక్షా 20వేల మంది ప్రజలు ప్యాంగాంగ్ వీధుల్లోకి వచ్చారు. కొరియా యుద్ధం ప్రారంభమై 73 ఏండ్లైన సందర్భంగా వారు భారీగా ప్రదర్శనలు నిర్వహించారని స్థానిక మీడియా సోమవారం తెలిపింది. ప్రదర్శనల్లో పాల్గొన్న వారిలో ప్రధానంగా కార్మికులు, యువత, విద్యార్థులే వున్నారు. రాజధానిలోని మే డే స్టేడియం వద్ద , నగరంలోని వివిధ ప్రాంతాల్లో వీరు ప్రదర్శనలు నిర్వహించారని ప్రభుత్వ మీడియా సంస్థ కెసిఎన్ఎ తెలిపింది. ఉత్తర కొరియాను సమూలంగా తుడిచిపెట్టేం దుకు అమెరికా సామ్రాజ్యవాదులు చేపట్టిన యుద్ధానికి ప్రతీకారం తీర్చుకుం టామని వారు ప్రతిన చేశారని మీడియా పేర్కొంది. లక్షా 14వేల మంది పట్టే సామర్థ్యం కలిగిన స్టేడియం లోపల గల జనసందోహం ఫొటోలను ప్రభుత్వ మీడియా ప్రచురించింది. 'యావత్ అమెరికా భూభాగం మా కాల్పుల పరిధిలోనే వుంది.', "సామ్రాజ్యవాద అమెరికా శాంతి విధ్వంసకర్త" అని రాసి వున్న ప్లకార్డులను ప్రదర్శకులు చేబూనడం కనిపించింది. ఉత్తర కొరియా ప్రముఖులు పలువురు ఈ ర్యాలీలకు హాజరయ్యారు. సైనిక ఘర్షణ వైపు, అణ్వాయుధ విన్యాసాల వైపు అమెరికా మొగ్గిందంటూ పేరు వెల్లడిం చని ఓ వక్త వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితి అమెరికా దూకుడు స్వభావాన్ని వెల్లడిస్తోందని, తరాలు మారినా ఈ తీరు మారదని ఆయన విమర్శించారు. కొరియా ద్వీపకల్పాన్ని ఏకం చేయాలనే ప్రయత్నంలో ఉత్తర కొరియా, దక్షిణ కొరియాపై దండెత్తినపుడు 1950 జూన్ 25న కొరియా యుద్ధం ఆరంభ మైంది. మూడేండ్ల పాటు సాగిన ఈ యుద్ధంలో దాదాపు 20 లక్షల మంది చనిపోయారు. శాంతి ఒప్పందం కన్నా కాల్పుల విరమణ ఒప్పందంతోనే ఆనాటి యుద్ధం విరమించినా ఉత్తర, దక్షిణ కొరియాలు ఇప్పటికీ సాంకేతికంగా యుద్ధం చేస్తున్నట్టే. నెలల తరబడి ఆయుధాల పరీక్షలు సాగిన తర్వాత ప్యాంగాంగ్‌లో ఈ ర్యాలీలు జరిగాయి. మొదటిసారిగా సైనిక నిఘా ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు గత నెల్లో ఉత్తర కొరియా ప్రయ త్నించి విఫలమైంది. త్వరలోనే దీనిపై రెండోసారి ప్రయోగం వుంటుందని అధికారులు చెప్పారు. దేశ మిలటరీని ఆధునీకరిస్తామని ఏప్రిల్‌లో ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ ప్రతిన చేశారు. అమెరికా దురాక్రమణ వైఖరి నేపథ్యంలో తాము సైనికంగా ఆయుధాలు సమకూర్చుకోవడం అవసరమని ఆయన ఉద్ఘాటించారు. అణు యుద్ధాన్ని రేకెత్తించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోందని ఉత్తర కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ విడిగా ఒక ప్రకటనలో సోమవారం విమర్శించింది.

ఔరంగజేబు చుట్టూ మహారాష్ట్ర రాజకీయాలు

- ఓట్ల కోసమేనంటున్న విశ్లేషకులు

ముంబయి : గత నాలుగు నెలలుగా మహారాష్ట్ర రాజకీయాలు మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు చుట్టూ తిరుగుతున్నాయి. ఇదంతా మతపరమైన ఏకీకరణకు జరుగుతున్న ప్రయత్నాలలో భాగమేనని రాజకీయ పండితులు అంటున్నారు. ఔరంగజేబు పాలనలో రాజధానిగా కొనసాగిన ఔరంగాబాద్ నగరం పేరును బీజేపీ-శివసేన ప్రభుత్వం ఫిబ్రవరిలో ఛత్రపతి శంభాజీ నగర్‌గా మార్చేసింది. ఔరంగజేబును కీర్తిస్తే సహించబోమని ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పష్టం చేశారు. ఓ మతానికి చెందిన యువకులు ఔరంగజేబు చిత్రాలను ప్రదర్శిస్తున్నారని అంటూ వారు ఔరంగజేబు వారసులని నిందించారు. అహ్మద్‌నగర్‌లో జరిగిన ప్రదర్శన సందర్భంగా ఔరంగజేబు చిత్రాలను ప్రదర్శించడాన్ని, కొల్హాపూర్‌లో కొందరు స్థానికులు సామాజిక మాధ్యమాలలో టిప్పు సుల్తాన్ ఫొటోను స్టేటస్‌లో పెట్టుకోవడాన్ని ఆయన ప్రస్తావించారు.

రాష్ట్రంలో శాంతిని, సామరస్య వాతావరణాన్ని నెలకొల్పడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్ష కాంగ్రెస్, ఎన్సీపీ విమర్శించాయి. కాగా రాబోయే లోక్‌సభ, శాసనసభ ఎన్నికలలో హిందూ ఓట్లను దండుకునేందుకు వివిధ రాజకీయ పార్టీలు మొఘల్ చక్రవర్తి పేరును వాడుకుంటున్నాయని విశ్లేషకులు తెలిపారు. ఒకటి రెండు ప్రాంతాలలో మినహా మహారాష్ట్రలో ఇలాంటి ప్రయత్నాలు గతంలో జరగలేదని హేమంత్ దేశాయ్ అనే విశ్లేషకుడు చెప్పారు. హిందూ సంస్థలే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయనడంలో సందేహం లేదని అన్నారు. సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇదో ప్రయత్నమని ప్రొఫెసర్ శ్రద్ధ కుంభోజ్కర్ విమర్శించారు. ఛత్రపతి శివాజీ పట్ల ఔరంగజేబు వ్యవహరించిన తీరు ఆయన్ని మరాఠాల దృష్టిలో విలన్‌గా మార్చిందని చెప్పారు.

ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ గత సంవత్సరం ఔరంగజేబు సమాధిని సందర్శించారు. దీనిపై శివసేన, మహారాష్ట్ర నవనిర్మాణ సేన మండిపడ్డాయి. మార్చి నెల నుండి సోషల్ మీడియాలో ఔరంగజేబును కీర్తిస్తూ పోస్టులు పెట్టిన ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా పదిహేనవ దశాబ్దం నాటి పాలకుడు అహ్మద్ నిజాం షా-1 పేరిట ఏర్పడిన అహ్మద్‌నగర్ జిల్లా పేరును 18వ శతాబ్దం నాటి మాల్వా రాణి అహల్యాబాయి పేరిట అహల్యా నగర్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు.

యూపీలో రెచ్చిపోయిన భూమాఫియా

యువ జర్నలిస్టుపై కాల్పులు

- గాయాలతో ఆస్పత్రిలో చికిత్స
- కొన్ని నెలల క్రితమే బెదిరింపుల గురించి తెలిపిన బాధితుడు

లక్నో : బీజేపీ పాలిత యూపీలో భూమాఫియా రెచ్చిపోతున్నది. డబుల్ ఇంజిన్ సర్కారు అని చెప్పుకుంటున్న యోగి పాలనలో పత్రికా స్వేచ్ఛ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది. ఉన్నావో ఒక యువ జర్నలిస్టుపై భూమాఫియా కాల్పులకు తెగబడటం అక్కడి కఠిన పరిస్థితులను తెలియజేస్తున్నది. గాయాలపాలైన సదరు జర్నలిస్టు ఆస్పత్రిలో చికిత్సను పొందుతున్నాడు. భూమాఫియా తనను బెదిరిస్తున్నదని కొన్ని నెలల క్రితమే సదరు జర్నలిస్టు వెల్లడించగా.. ఇప్పుడు ఈ ఘటన చోటు చేసుకోవటం ఆందోళనను కలిగిస్తున్నది. పోలీసులు, ప్రత్యక్షసాక్షులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. యువ జర్నలిస్టు అయిన మన్ను అవాస్తీ(25) తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆయనపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఆయన కుడి భుజానికి గాయాలయ్యాయి. కాన్పూర్‌లోని లాలా లజపత్ రాయ్ ఆస్పత్రిలో అవాస్తీ చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగానే ఉన్నదని వైద్యులు వెల్లడించారు. కాల్పులు జరిగిన ప్రదేశం నుంచి ఉపయోగించిన ప్రత్యక్ష కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నట్టు ఉన్నావ్ అదనపు ఎస్పీ (ఏఎస్పీ) శశి శేఖర్ సింగ్ తెలిపారు. కాగా, ల్యాండ్ మాఫియాకు చెందిన నలుగురు సభ్యుల నుంచి తన ప్రాణానికి హాని ఉన్నట్టు ఈ ఏడాది మార్చిలో ఉన్నావ్ ఎస్పీ, ఇతర సీనియర్ పోలీసు అధికారులకు అవాస్తీ ఫిర్యాదు చేశాడు. రిజిస్ట్రేషన్ ప్రదేశాలు లేని కార్లతో తనను వెంబడిస్తున్నారని వీడియోలను ఆయన విడుదల చేశాడు. తాను భూమాఫియా గురించి కథనాన్ని అనుసరిస్తున్నం దునే స్థానిక ఎమ్మెల్యే తనపై ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించాడు. ఘటనపై జర్న లిస్టు సంఘాలు యోగి సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. రాష్ట్రంలో భూ మాఫియా, ఇసుక మాఫియాల చేతిలో జర్నలిస్టులు హత్యకు గురి కావటం తమ భద్రతను ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నదని ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి సంఘ విద్రోహ శక్తులపై కఠినంగా వ్యహరించి జర్నలిస్టు ల భద్రతకు భరోసాను కల్పించాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి.

నిర్వాసితుల పక్షమా?... కాంట్రాక్టర్ల పక్షమా?

సిఎం జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలి : వి శ్రీనివాసరావు



రాజమహేంద్రవరం: క్లాస్ వార్‌లో నిర్వాసితుల పక్షమో? కాంట్రాక్టర్ల పక్షమో? ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల హక్కుల కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరుకేక మహా పాదయాత్ర ఏడో రోజైన సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురం, కూనవరం మండలాల్లో కొనసాగింది. జిల్లాలో యాత్ర పూర్తి చేసుకుని ఏలూరు జిల్లాలోకి ప్రవేశించే ముందు విఆర్.పురం మండలం రేఖపల్లి సెంటర్, రాజీవ్ గాంధీ సెంటర్, ధర్మతాళ్లగూడెం ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో నాయకులు మాట్లాడారు. తన ఇల్లు పూర్తిగా మునిగిపోయిందని, నెల రోజులపాటు మండల కార్యాలయంలో కుటుంబంతో తలదాచుకున్నామని, ఇప్పటికీ ఇంటిని పునర్నిర్మించుకోలేకపోయానని ధర్మతాళ్లగూడేనికి చెందిన వ్యవసాయ కార్మికుడు జల్లి వీరయ్య పాదయాత్ర బృందానికి తన కష్టాన్ని చెప్పుకున్నారు. ప్రభుత్వం కేవలం రూ.10 వేలు పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తన పూరిపాక పునర్నిర్మాణానికి రూ.50 వేలు ఖర్చవుతుందని తెలిపారు. అడవిలో కలప తెచ్చుకునేందుకు వెళ్తే, ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. అనంతరం కూనవరం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభకు వందలాది మంది పోలవరం నిర్వాసితులు హాజరయ్యారు. పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య అధ్యక్షత వహించారు.

ఈ సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం కల్పించకుండా ప్రాజెక్టు నిర్మిస్తుండడంతో విలీన మండలాల్లోని సుమారు 193 గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే నాలుగు మండలాలు పూర్తిగా జల సమాధి కానున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని తెలిపారు. ఢిల్లీ, కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రులను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.

గతేడాది వరదల సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, వరద బాధితులకు సిపిఎం అండగా నిలిచిందని తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీమంతుల వెంకటరమణ తదితరులు సంఘీభావంగా మాట్లాడారు. పోరుకేక మహా పాదయాత్రలో పార్టీలకతీతంగా అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం విఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం కూనవరం వైస్ ఎంపిపి కొమరం పెంటయ్య, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్మారక స్తూపాల వద్ద నివాళులు

పుచ్చలపల్లి సుందరయ్య, బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావు, శ్యామల వెంకటరెడ్డి, పులి రామయ్య, బిఎస్.రామయ్య, మడివి ముకయ్య, మడకం పంతులు, మార్త శ్రీరామ్మూర్తి, బొప్పన భీమయ్య స్మారక స్తూపాలకు పాదయాత్ర బృందం నివాళ్లర్పించి ముందుకు సాగింది.

పాదయాత్ర రేఖపల్లిలో బయలుదేరిన కొద్దిసేపటికి టిడిపి నాయకులు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు తరలివచ్చి మద్దతు తెలిపారు.

రేఖపల్లి సెంటర్‌లో సంక్షేమ పరిషత్ నాయకులు వేటకాని మల్లయ్య, ఆదివాసీ సమితి నాయకులు పూనెం వీరభద్రం, పాయం రవివర్మ, మానే నాగేశ్వరరావు, శబరి వంతెన వద్ద జనసేన పార్టీ కూనవరం మండల అధ్యక్షులు సాంబశివ, విఆర్.పురం మండల అధ్యక్షులు సాయికృష్ణ, కూనవరం సర్పంచ్ హేమంత్, యుటిఎఫ్ జిల్లా నాయకులు పి.కన్నారావు, నాగేశ్వరరావు, సుబ్బారావు, కూనవరం బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీమంతుల వెంకటరమణ సంఘీభావం తెలిపి పాదయాత్ర వెంట నడిచారు. మహా పాదయాత్రకు ఎక్కడికక్కడ జనం ఎదురేగి ఘన స్వాగతం పలికారు.

ప్రధాని మౌనం

- హోంమంత్రి అసమర్థత..పని చేయని సీఎం
- మణిపూర్ హింసపై జైరాం రమేశ్ విసుర్లు

న్యూఢిల్లీ : మణిపూర్ అల్లర్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై కాంగ్రెస్ అగ్రనాయకులు, కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేశ్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రం ఒకపక్క మండిపోతుంటే ప్రధాని మోడీ మౌనంగా ఉన్నారనీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అసమర్థంగా పని చేశారనీ, రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేయటం లేదని అన్నారు. మణిపూర్‌లో శాంతి గురించి పలు రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన జాతీయ సమావేశంలో జైరాం రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రతి ఒక్కరిని వినటం ద్వారానే మణిపూర్‌లో నమ్మకాన్ని నెలకొల్పవచ్చని అన్నారు. దానికి వారాలు, నెలలు, సంవత్సరాలు పట్టవచ్చనీ, మనమైతే ప్రక్రియను మొదలు పెట్టాల్సి ఉంటుందని చెప్పారు. మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రిని తక్షణమే మార్చాలని ఆయన అన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా నిర్దయగా సాయుధ గ్రూపులను నిరాయుధీకరణ చేసి నమ్మకం, సామరస్యం, సయోధ్య వాతావరణాన్ని నెలకొల్పటానికి ప్రక్రియను మొదలు పెట్టాలని జైరాం రమేశ్ సూచించారు.

తెలంగాణకు మూలధన పెట్టుబడి నిధి రూ.2,102 కోట్లు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని 16 రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కింద రూ.56.415 కోట్లు కేంద్రం విడుదల చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రతిపాదించిన ప్రత్యేక సాయం పథకం కింద ఈ నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా తెలంగాణకు రూ.2,102 కోట్లు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్‌కి మాత్రం ఈ జాబితాలో చోటు దక్క లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్' పేరిట ప్రత్యేక పథకాన్ని కేంద్రం ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.3 లక్షల కోట్లు ఇవ్వాలని నిర్ణయించింది. 50 ఏండ్లకు గానూ వడ్డీలేని రుణంగా ఈ మొత్తం రాష్ట్రా లకు అందుతుంది. ఈ నేపథ్యంలో రూ.56,415 కోట్లు విడుదలకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తంను వైద్యం, నీటిపారుదుల, మంచినీటి సరఫరా, విద్యుత్, రహదారులు వంటి వాటి కోసం వినియోగించుకోవచ్చు. ఈ పథకం కింద నిధులు అందుకోనున్న రాష్ట్రాల్లో దక్షిణాది నుంచి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణా, రాష్ట్రాలు ఉండగా, కేరళ, ఏపి మాత్రం ఈ జాబితాలో లేవు. అత్యధికంగా బీహార్‌కు రూ.9,640 కోట్లు కేంద్రం రుణం మంజూరు చేసింది.

ప్రజా విశ్వాసం కోల్పోయిన బీజేపీ

- కిసాన్ సెల్ నేత కోదండరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.కోదండరెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో ఇందిరాగాంధీ పాలన సువర్ణాక్షరాలతో లిఖించబడిందని తెలిపారు. ఎమర్జెన్సీని సుప్రీంకోర్టు సమర్థించినా...ఉద్దేశపూర్వకంగానే బీజేపీ ఇందిరాగాంధీని అపఖ్యాతి పాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్స్ 2023 ఉపసంహరణ

న్యూఢిల్లీ : ఇటీవల జారీ చేసిన మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్స్ 2023ను నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) సోమవారం ఉపసంహరించుకుంది. ఎంబిబిఎస్ ప్రవేశాల కోసం ఈ నెల 12న మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్స్ 2923ను ఎన్ఎంసి విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాంపెటెన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీబీఎంఈ) పాఠ్యాంశాలతో సహా మెడికల్ కాలేజీల్లో పరిశోధన సౌకర్యాలు, మానవ వనరుల నియామకం, వికలాంగుల కేటగిరి కింద విద్యార్థుల ప్రవేశానికి సంబంధించిన కొత్త నియమాలు ఉన్నాయి. అయితే ఈ నిబంధలన్నీ చాలా గందరగోళంగా ఉన్నాయని అనేక విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే వీటిని ఎన్ఎంసి ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. అయితే కొత్త మార్గదర్శకాలు ఎప్పుడు జారీ చేయబడతాయో లేదా ఏ మార్గదర్శకాలను అనుసరించాలో ఎటువంటి సమాచారం లేకుండానే మార్గదర్శకాలను ఎన్ఎంసీ ఉపసంహరించుకోవడం విశేషం. అలాగే ఉపసంహరణకు ఎలాంటి కారణాలను కూడా ఎన్ఎంసీ పేర్కొనలేదు.

అందరికి అందుబాటులో విద్య

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులోకి వచ్చిందని టీఎస్ఎమ్ఎస్ఐడీసీ చైర్మెన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారంనాడిక్కడి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో పాఠశాల విద్యపై నిర్వహించిన మూడు రోజుల పునశ్చరణ తరగతుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని పాఠశాలలను అభివద్ధి చేసుకున్నామనీ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం భారీగా పెరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియజేసేలా అధ్యాపకులు కృషి చేయాలని కోరారు.

మహారాష్ట్రలో ఏం ఒరగబెడతారు?

- కత్తి వెంకటస్వామి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో ఏమి చేయని సీఎం కేసీఆర్ మహారాష్ట్ర ప్రజలకు ఏం ఒరగబెడతారని టీపీసీసీ అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామి విమర్శించారు. తెలంగాణ మోడల్ అంటే ఎవరికి అర్థం కావడం లేదని తెలిపారు. మోడల్ అంటే పేపర్ లీకేజీ, రైతు రుణమాఫీ చేయకపోవడం, ఫీజు రీఎంబర్స్ మెంట్ ఇవ్వకపోవడమా? అని ప్రశ్నించారు. తెలంగాణ మోడల్ పై చర్చకు సిద్ధమా అంటూ బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు.

కేసీఆర్ దేశానికి ఆదర్శమెలా అవుతారు?:గౌరీ సతీష్

కేజీ టు పీజీ ఉచిత విద్య, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి తదితర హామీలిచ్చి మాట తప్పిన సీఎం కేసీఆర్ దేశానికి ఆదర్శమెలా అవుతారని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా చిన్నాభిన్నం చేసిన కేసీఆర్ దేశానికి ఇదే గతి పట్టించాలనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని రాష్ట్ర ప్రజలకు సూచించారు.

ముఖం చెల్లకే....

రాష్ట్రంలో ముఖం చెల్లకే సీఎం కేసీఆర్ ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి విమర్శించారు. పీఆర్సీ గడువు ఈ నెలతో ముగిసినా కొత్త కమిటీ వేయడం లేదనీ, ఐఆర్ ప్రకటించలేదని తెలిపారు.

మహారాష్ట్రకు ఎందుకు?

రాష్ట్రంలో అనేక సమస్యలుండగా, వాటిని పరిష్కరించకుండా సీఎం కేసీఆర్ మహారాష్ట్రకు ఎందుకు వెళుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి వెదిరె యోగేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో నిజమైన రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కౌలు రైతులు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.

ఆరోపణలు నిజమే అయితే...

- వారి పేర్లు బయటపెట్టు
- బండి సంజయ్‌కు నిరంజన్ సవాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ నాయకులకు సీఎం కేసీఆర్ పాకెట్ మనీ ఇస్తున్నారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన విమర్శలు నిరాధారమైనవని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ కొట్టిపారేశారు. అదే నిజమైతే వారి పేర్లు బయటపెట్టాలని సవాల్ విసిరారు. కేసీఆర్ పేరోల్‌లో కాంగ్రెస్ నాయకులున్నారంటూ బండి అతిపెద్ద అబద్ధమాడారని విమర్శించారు. విశ్వసనీయత లేని నాయకుడు బండిపై ఆ పార్టీ నాయకులే అధిష్టానానికి ఫిర్యాదు చేశారని ఎద్దేవా చేశారు.